/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
14-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 194
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, సోమవారం, తిథి : త్రయోదశి ఉ.10.25 వరకు, నక్షత్రం: పునర్వసు, ఉ :11.07 వరకు, వర్జ్యం: సా.08.04-09.51 వరకు, దుర్ముహూర్తం: మ.12.46-01.36 వరకు, రాహుకాలం: ఉ.07.37-09.11 వరకు



## ఇకపై సైరన్లకు స్వస్తి..

### త్వరలో కొత్త పాలసీ

### సైరన్ స్థానంలో భారతీయ సంగీతం..

శబ్ద కాలుష్యాన్ని అదుపులో ఉంచడం ఎంతో ముఖ్యం

వీఐపీ వాహనాలపై ఉండే రెడ్ లైట్ సంస్కృతికి ముగింపు

శబ్ద కాలుష్యం నుంచి ప్రజలకు ఉపశమనం

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

వివరాలు.. 2లో

## మహారాష్ట్ర ఆసుపత్రిలో మరణ దారుణాలు



వివరాలు.. 10లో

24గంటల వ్యవధిలో 18మంది మృతి..

థానేలో ప్రభుత్వాసుపత్రి వద్ద భారీగా పోలీసులు

పరిస్థితిపై సీఎం ఆరా.. దర్యాప్తునకు కమిటీ!

# నాడు కూలి దొరకలే..

నేడు కూలీలు దొరుకుతలేరు

సిద్దిపేట పతారా పెంచిన కేసీఆర్ పాలనలో అన్నదాతకు భరోసా దొరికింది

అధిక లాభాలకై ఆయిల్‌పామ్ సాగు చేయాలి

ఢిల్లీ నగరంలోనే కరెంటు కోతలు..

నెలరోజుల్లో రూ.లక్ష రుణమాఫీ చేస్తాం

మంత్రి హరీష్‌రావు



**చిన్నకోడూరు, ఆగస్టు 13 (మనం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర రైతాంగంలో నాడు కూలీ దొరకని పరిస్థితి ఉంటే నేడు కూలీలు దొరకని స్థితికి వ్యవసాయం అభివృద్ధి జరిగిందని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. మండల పరిధి ఇబ్రహీంనగర్ గ్రామంలో రైతు వేదిక, బుడగ జంగాల కమ్యూనిటీ హాల్, గ్రామ పంచాయతీ భవనం, మహిళామండలి భవన్, మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్ల ఖిల్లా సిద్దిపేట జిల్లా అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు తిప్పలు లేవని, అన్నదాతకు భరోసా దొరికిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఇబ్రహీంనగర్ పెద్ద చెరువు నిండిందని, 30 ఏండ్ల నుండి నిండని చెరువు నేడు నిండుకుండలా మారిందన్నారు. నాడు నిండలేదని... ఇక మీదట ఎండిపోదన్నారు. మందపల్లి పెద్దవాగుపై ఆరు చెక్‌డ్యామ్‌లు నిర్మించుకున్నామని, ఎండా కాలంలో సైతం చెక్‌డ్యామ్‌లు మత్తళ్ల దూకుతున్నాయన్నారు. కేసీఆర్ వచ్చాక ప్రజలకు నమ్మకం కలిగిందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఢిల్లీ, ఇతర రాష్ట్రాలలో కరెంటు కోతలుంటే తెలంగాణలో మాత్రం 24 గంటల నాణ్యమైన కరెంటు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. కరువొస్తే నాడు గంజి కేంద్రాలు వెలిసేవని, నేడు దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ మారిందన్నారు. పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలంగాణలో పండిన బియ్యం తమకు

..మిగతా 2లో



## వేడుకలకు 1800మంది ప్రత్యేక అతిథులు

### సెల్ఫీలు పంపండి.. బహుమతులు అందుకోండి..!

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెల్ఫీ పాయింట్లు..

ప్రత్యేక అతిథుల్లో మహిళలు

దేశ రాజధానిలోని 12 ప్రదేశాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు

ఎర్రకోట వద్ద జరిగే వేడుకలను వీక్షించడానికి ప్రతి రాష్ట్రంనుంచి సంప్రదాయ దుస్తులు ధరించిన 75 జంటలను కూడా ఆహ్వానించినట్లు ప్రకటన..

10



## ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు

నేటి రాత్రి నుంచి ఆగస్టు 15 వరకు

భారీ వాహనాలను ఢిల్లీ సరిహద్దుల్లో నిలిపివేత

వివరాలు.. 2లో

## కాంగ్రెస్, బీజేపీ అవినీతికి చిహ్నాలు



దేశాన్ని దోచుకున్న దొంగ భాగస్వాములు

ఏఐసీసీ అంటే.. ఆలిండియా కరప్షన్ కమిటీ

బీజేపీ అంటే భ్రష్టాచార జనతా పార్టీకి పర్యాయపదం

మంత్రి కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీపై తీవ్ర విమర్శలు

వివరాలు.. 2లో

## పేదోళ్ల జీవితాలు సీఎంకి అర్థం కాదు



10వేల కోట్ల ఉన్న అప్పులను 50 వేల కోట్లు చేరింది

ఏజెన్సీల దోపిడీ వల్ల ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు నష్టం

ఏజెన్సీలు మారినప్పుడల్లా ఉద్యోగాలను తొలగిస్తున్నారు

రాష్ట్ర మహా సభలో ఈటల రాజేందర్

వివరాలు.. 2లో

## కాంగ్రెస్‌లోకి మాజీ మంత్రి

బిజెపికి రాజీనామా.. కాంగ్రెస్‌లో చేరిక

నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నా

మాజీ మంత్రి చంద్రశేఖర్

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఆహ్వానం

చంద్రశేఖర్‌కు పార్టీ కండువా కప్పి పార్టీ సభ్యత్వం అందించారు



**హైదరాబాద్, ఆగస్టు 13 (మనం న్యూస్):** తెలంగాణలో బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. కొంతకాలం అసంతృప్తితో ఉన్న సీనియర్ నేత, మాజీ మంత్రి చంద్రశేఖర్.. ఆదివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్‌లోకి చంద్రశేఖర్‌ను ఆహ్వానించారు. పార్టీ కండువా కప్పి పార్టీ సభ్యత్వం అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబ పాలనకు ముగింపు పలకాలి. తెలంగాణకు కేసీఆర్ చీడపీడ. సీనియర్ నేత చంద్రశేఖర్‌ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించాం. కేసీఆర్ లక్ష కోట్ల విలువైన పదివేల ఎకరాల భూమి కాజేశారు. కేసీఆర్ అవినీతిపై బీజేపీ చర్యలు తీసుకుంటుదని ఆశించారు.. కానీ, అలా జరగకపోవడంతో బీజేపీకి రాజీనామా చేశారు. కేసీఆర్ వ్యతిరేక శక్తుల పునరేకీకరణలో భాగంగా చంద్రశేఖర్ కాంగ్రెస్లో చేరడానికి అంగీకరించారు. ఈనెల 18న కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణలో పర్యటించనున్నారు. తెలంగాణలో దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుని రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తోంది. దళితులకు, గిరిజనులకు ఇచ్చిన అసైన్డ్ భూముల యాజమాన్య పట్టాలు ఇవ్వడానిఇక హక్కులు ఇవ్వాలని చంద్రశేఖర్ కోరారు. భవిష్యత్తులో దీనిపై డిక్లరేషన్ చేస్తాం. దళితుల మధ్య వర్గీకరణ చిచ్చు లేకుండా పంచాయితీ

..మిగతా 2లో



వివరాలు.. 2లో

## దేశాభివృద్ధి కోసం యువత అంకితమవ్వాలి

దేశ ప్రజలంతా తమ ఇళ్లపై జాతీయ జెండా ఎగరవేయాలి

భావి తరాలకు దేశం గొప్పతనాన్ని తెలపాలి

ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం : అమిత్ షా

### మంచిమాట

గడ్డిపామును తగలబెట్టడం వలన సముద్రం వేడెక్కలేదు. ఎవరో విమర్శించారనో, హేళన చేశారనో ఉన్నతుల మనస్సు కలత చెందదు.

శుభోదయం

## క్రీడా పాఠశాలలో లైంగిక ఆరోపణలు..



ముగిసిన కమిటీ ప్రాథమిక విచారణ

ఓఎస్డీ హరికృష్ణ విధుల నుంచి సస్పెండ్

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఎంతటి వారైనా వదలబోం

మంత్రి శ్రీనివాస్ గౌడ్

సెల్ఫ్ డిఫెన్స్ టైమ్‌లోనే నన్ను టార్గెట్ చేశారు

ఓఎస్డీ హరికృష్ణ

వివరాలు.. 2లో

## పాదచారులే బటన్ నొక్కవచ్చు



పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు వీలుగా..

ఇది 15 సెకన్ల పాటు ఉంటుంది.

పెలికాన్ సిగ్నల్స్‌ను ప్రారంభించిన సీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్, ఆగస్టు 13 (మనం న్యూస్):** పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు వీలుగా వాహనదారులు వేగం తగ్గించి, నగరం చుట్టూ ఉన్న పెలికాన్ సిగ్నల్స్ వద్ద ఆగాలని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ కోరారు. పాదచారుల కోసం పెలికాన్ సిగ్నల్స్ ఆపరేట్ చేసే ట్రాఫిక్ వార్డెన్లకు వాహన డ్రైవర్లు సహకరించాలని ఆయన కోరారు. 'దయచేసి పెలికాన్ సిగ్నల్స్ వద్ద నియమించబడిన మా ట్రాఫిక్ వార్డెన్లకు సహకరించవలసిందిగా నా స్నేహితులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పాదచారులు రోడ్లు దాటేలా వారు భరోసా ఇస్తున్నారు. మీ అందరికీ తెలిసినట్లుగా, హైదరాబాద్ పాదచారుల పట్ల అంత స్నేహపూర్వకంగా లేదు. సరైన ఫుట్‌పాత్‌లు లేవు. రోడ్లు దాటాలనుకునే వారికి కొంత సౌకర్యం, భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రయత్నం.' అని సీవీ ఆనంద్ అన్నారు. పెలికాన్ సిగ్నల్స్ వద్ద వాహనదారులు వేగాన్ని

..మిగతా 2లో

## కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు



దేశంలో ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

రిజర్వేషన్‌లు ఎత్తి వేసేందుకు ఆర్ఎస్ఎస్ పాల్పడుతుంది

ఇంఛార్జి మాణిక్ రావు థాక్రే

**హైదరాబాద్, ఆగస్టు 13 (మనం న్యూస్):** గాంధీ భవన్‌లో ఆదివాసీ సభ నిర్వహించారు. ఈ సభకు ఇంఛార్జి మాణిక్ రావు థాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాణిక్ రావు థాక్రే

..మిగతా 2లో

## ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి రానున్నాయి. నోయిడా, ఘజియాబాద్‌లో నుంచి ఢిల్లీ వైపు వచ్చే భారీ వాహనాల ప్రవేశంపై సోమవారం రాత్రి నుంచి ఆగస్టు 15 వరకు ఆంక్షలు ఉంటాయని, ఈ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లిస్తామని ఆదివారం ఢిల్లీ ట్రాఫిక్ పోలీసు అధికారులు తెలిపారు. మరోవైపు ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ జామ్ కాకుండా చూడటానికి సుమారు 3,000 మంది ట్రాఫిక్ పోలీసులను నియమించారు. దేశ రాజధానిలోని ప్రధాన జంక్షన్లు, ఎర్రకోటకు వెళ్లే రహదారులపై ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్లియర్ చేయనున్నారు. ఆగస్టు 14 రాత్రి 10 గంటల నుండి భారీ వాహనాలను ఢిల్లీ సరిహద్దులో నిలిపివేయనున్నారు. అనంతరం ఆగస్టు 15న కార్యక్రమం ముగిసిన తర్వాత లోపలికి పంపించనున్నట్లు స్పెషల్ కమిషనర్ పోలీసు (ట్రాఫిక్) ఎస్ఎస్ యాదవ్ తెలిపారు. అంతేకాకుండా.. జేఎల్ఎన్ మార్గ్, బహదూర్ షా జఫర్ మార్గ్, రింగ్ రోడ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎర్రకోట సమీపంలో వాహనాల రాకపోకలను నియంత్రిస్తామన్నారు. మరోవైపు ఆంక్షల దృష్ట్యా.. నిత్యావసర సేవలపై ఎలాంటి ప్రభావం పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎర్రకోట చుట్టూ భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి.. ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్లియర్ చేయనున్నట్లు స్పెషల్ కమిషనర్ పోలీసు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో నిర్వహించే వేడుకలకు హాజరయ్యేందుకు వివిధ దేశాల నుంచి వచ్చే సామాన్య ప్రజలు, దౌత్యవేత్తలు రానున్నారు. వారి కోసం పార్కింగ్ ఏర్పాట్లు కూడా చేసినట్లు అధికారులు తెలిపారు.

## ఇకపై సైరన్లకు స్వస్తి..

పుణె, ఆగస్టు 13 : మంత్రులు, వీఐపీల కార్లకు ప్రోటోకాల్లో భాగంగా సైరన్ ఉంటుంది. రోడ్లపై సైరన్ మోతతో వాహనాలు వెళుతుంటే.. అందులో ఎవరో వీఐపీ వెళుతున్నారని, పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేస్తారు. కానీ, ఈ సైరన్ను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. వీఐపీలు వాహనాల్లో లేకపోయినా.. ట్రాఫిక్ కష్టాల నుంచి తప్పించుకునేందుకు సైరన్ మోగిస్తున్నారు. మరికొందరు అనుమతి లేకుండా తమ వాహనాలకు వీటిని ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల సామాన్యులు ఇబ్బందులకు గురవడంతోపాటు శబ్దకాలుష్యం పెరుగుతోంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు, వాహనాల సైరన్ మోతను వినసొంపుగా మార్చేందుకు కొత్త విధివిధానాలను రూపొందిస్తున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్లతో కలిసి పుణెలోని చాందినీ చౌక్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శబ్ద కాలుష్యాన్ని అదుపులో ఉంచడం ఎంతో ముఖ్యం. వీఐపీ వాహనాలపై ఉండే రెడ్ లైట్ సంస్కృతికి ముగింపు పలికే అవకాశం నాకు లభించింది. ఇప్పుడు వీఐపీ వాహనాల్లో సైరన్ కూడా తొలగించాలనుకుంటున్నాం. ఇందు కోసం కొత్త విధివిధానాలను రూపొందిస్తున్నాం. సైరన్‌కు బదులుగా భారతీయ సంగీత వాయిద్యాలైన పిల్లనగ్రోవి, తబలా, వయోలిన్, శంఖం వంటి వాటి ద్వారా రూపొందించిన శబ్దం వినపడేలా మార్పులు చేసేందుకు నిబంధనలు సిద్ధం చేస్తున్నాం. శబ్ద కాలుష్యం నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించడమే దీని ముఖ్య ఉద్దేశం అని నితిన్ గడ్కరీ తెలిపారు.

## దేశాభివృద్ధి కోసం యువత అంకితమవ్వాలి

అహ్మదాబాద్, ఆగస్టు 13 : భారత్‌ను గొప్ప దేశంగా మార్చేందుకు రాబోయే 25 ఏళ్లలో యువత దేశాభివృద్ధి కోసం అంకితం కావాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో కలిసి అమిత్ షా అహ్మదాబాద్ మున్సిపల్ స్టేడియంలో తిరంగా యాత్రను ప్రారంభించారు. ప్రధాని మోడీ విజ్ఞప్తి మేరకు ఆగస్టు 15నాడు దేశ ప్రజలంతా తమ ఇళ్లపై జాతీయ జెండా ఎగరవేయాలని షా కోరారు. ఆగస్టు 15, 2022 నుంచి ఆగస్టు 15, 2047 వరకు (25 ఏళ్ల పాటు) దేశ ప్రజలంతా హర్ ఘర్ తిరంగాను నిర్వహించాలని సూచించారు. 'ఆజాదీ కా అమృత్ కాల్'ను దేశ ప్రజలు ఆగస్టు 15, 2047 వరకు నిర్వహించాలి. యువతకు అమృత్ కాల్ ఎంతో ముఖ్యమైన సమయం. బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం అప్పట్లో దేశ స్వాతంత్ర్యం కోసం 90 ఏళ్లపాటు దేశ యువత పోరాడినట్లే.. ఇప్పటి యువత 2047 నాటికి భారత్‌ను గొప్ప దేశంగా నిలిపేందుకు తమను తాము దేశానికి అంకితం చేసుకోవాలి. 1857 నుంచి 1947 వరకు 90 ఏళ్ల పాటు చేసిన పోరాట ఫలితంగానే నేడు ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా ముందుకు సాగుతోంది'' అని అమిత్ షా తెలిపారు. కేంద్రం చేపట్టబోయే మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమం.. భారత్ స్వయం సమృద్ధి కలిగిన దేశంగా మారేందుకు తోడ్పడుతుందని అమిత్ షా అన్నారు. అలాగే, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం.. భారత్ దేశం సాధించిన అభివృద్ధిని, భావి తరాలకు దేశం గొప్పతనాన్ని తెలిసేలా చేస్తుందని చెప్పారు. దేశంలోని ప్రతి కుటుంబం తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేస్తే.. దేశం మొత్తం తిరంగామయం అవుతుందని పేర్కొన్నారు.

## టీఎస్పీఎస్సీ గ్రూప్-2 పరీక్షల కొత్త తేదీలివే..

హైదరాబాద్, ఆగస్టు 13 (మనం న్యూస్): తెలంగాణలో గ్రూప్-2 పరీక్షల రీషెడ్యూల్ తేదీలను టీఎస్పీఎస్సీ ఆదివారం సాయంత్రం ప్రకటించింది. ఈ పరీక్షలను నవంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ నెలలోనే గ్రూప్ 2 పరీక్షలు జరగాల్సి ఉన్నప్పటికీ అభ్యర్థుల ఆందోళనలతో ప్రభుత్వం వీటిని నవంబరు మాసానికి వాయిదా వేస్తున్నట్టు 12న ప్రకటించిన విషయం తెలిసిందే. ఖీఖ్కిఖిఇ ఎటౌఞ 2 ఉ్బఝట ఉదయం 10గంటల నుంచి 12.30 గంటల వరకు; మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరగనున్నాయి. పరీక్షలకు వారం రోజుల ముందు నుంచి హాల్ టికెట్లను టీఎస్పీఎస్సీ అధికారిక వెబ్సైట్ www.tspsc.gov.inలో అందుబాటులో ఉంచనున్నట్టు అధికారులు తెలిపారు. తెలంగాణలో మొత్తం 783 గ్రూప్-2 ఉద్యోగాలకు 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. తొలుత నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 29, 30 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు జరగాల్సి ఉంది. ఆగస్టు నెలలో గురుకుల టీచర్ పరీక్షలు, స్టాఫ్నర్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, పాలిటెక్నిక్, జూనియర్ లెక్చరర్, ఎస్ఎస్సీ, ఐబీపీఎస్ వంటి పలు పోటీ పరీక్షలు ఉండటంతో గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాల అభ్యర్థులు, రాజకీయ పార్టీల నేతలు ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం టీఎస్పీఎస్సీ ఛైర్మన్, కార్యదర్శితో సమావేశమై అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి, పరిస్థితులను సీఎంకు నివేదించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పరీక్షలను నవంబరుకు వాయిదా వేసిన టీఎస్పీఎస్సీ.. తాజాగా కొత్త షెడ్యూల్ను ఖరారు చేసింది.

# క్రీడా పాఠశాలలో లైంగిక ఆరోపణలు..




హైదరాబాద్, ఆగస్టు 13 (మనం న్యూస్): హకీంపేట క్రీడా పాఠశాల లైంగిక ఆరోపణల వ్యవహారంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ విచారణ ముగిసింది. ఓఎస్డీ హరికృష్ణ, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల కోచ్లు, సిబ్బందిని కమిటీ ఏడు గంటలపాటు సుదీర్ఘంగా విచారించింది. వారి స్టేట్మెంట్ను రికార్డు చేసింది. విద్యార్థుల నుంచి రాత పూర్వకంగా స్టేట్మెంట్ తీసుకుంది. ప్రాథమికంగా విచారణ ముగిసినట్లు బాలల పరిరక్షణ కమిషన్ మెంబర్ రాగ జ్యోతి తెలిపారు. సున్నితమైన అంశం కాబట్టి మీడియా సహకరించాలని ఆమె కోరారు. విచారణ పూర్తి చేసేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు. హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో బాలికలపై లైంగిక వేధింపుల ఘటనను తెలంగాణ సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. బాలికలపై వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదురుకుంటున్న అధికారి హరికృష్ణపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ ఘటనపై దర్యాప్తునకు ఉన్నతాధికారులతో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, నిందితులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మూడు రోజుల్లో విచారణ పూర్తి చేసి జైలుకు పంపిస్తామన్నారు. మహిళలను వేధిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. అంతకుముందు స్పోర్ట్స్ స్కూల్ లో అరాచకాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వంలో ఇలాంటి వాటికి తావు ఉండకూడదన్నారు. బాలిక పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై తక్షణం చర్యలు చేపట్టాలని, పూర్తి స్థాయి విచారణ జరిపించి, బాధితురాళ్లకు న్యాయం చేయాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను కోరారు. కవిత ట్వీట్‌పై మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెంటనే స్పందించారు.

**సెలక్షన్స్ టైమ్‌లోనే నన్ను టార్గెట్ చేశారు**

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌జూలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై సస్పెండ్ అయిన ఓఎస్డీ హరికృష్ణ స్పందించారు. విచారణలోనే అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. వేధింపులు నిజం కాదని, కావాలనే తనపై ఆరోపణలు చేస్తున్నారని హరికృష్ణ తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్ కు వస్తున్న పేరు చూసి ఓర్వలేక తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. సెలక్షన్స్ టైమ్ లోనే తనని టార్గెట్ చేశారని హరికృష్ణ ఆరోపిస్తున్నారు. విచారణలో భాగంగా విద్యార్థినుల్ని అడిగితే అసలు నిజాలు తెలుస్తాయన్నారు హరికృష్ణ. తనపై ఇలాంటి ఆరోపణలు రావడం దురదృష్టకరమన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమన్నారు. మరోవైపు ఓఎస్డీ హరికృష్ణకు కొందరు కోచ్ లు కూడా మద్దతుగా నిలిచారు. వేధింపుల అంశం తమ దృష్టికి రాలేదంటున్నారు కోచ్‌లు.

# కాంగ్రెస్, బీజేపీ అవినీతికి చిహ్నాలు

హైదరాబాద్, ఆగస్టు 13 (మనం న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌లో ఏడు దశాబ్దాల స్వతంత్ర భారత చరిత్రలో దేశాన్ని దోచుకున్న దొంగ భాగస్వాములు అని అభివర్ణించారు. రెండు పార్టీలు తమ అసమర్థ పాలన, అవినీతి పాలనతో చెడ్డపేరు తెచ్చుకున్నాయన్నారు. ట్విట్టర్ వేదికగా.. ఏఐసీసీ అంటే.. ఆలిండియా కరప్షన్ కమిటీ అని, బీజేపీ అంటే భ్రష్టాచార జనతా పార్టీకి పర్యాయపదంగా మారిందని మంత్రి కేటీఆర్ ట్వీట్టస్త్రాలు సంధించారు. రెండు పార్టీల పాలనా వైఫల్యాలు దేశంతో పాటు తెలంగాణను శాపంగా వెంటాడుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను ఏఐఎంఐఎం మిత్రపక్షంగా పేర్కొంటూ బీజేపీ పరోక్ష వ్యూహాలను అవలంబిస్తున్నదని మంత్రి అన్నారు. అదేవిధంగా, బీఆర్ఎస్‌ను బీజేపీ మిత్రపక్షంగా పేర్కొంటూ కాంగ్రెస్‌ను అణగదొక్కాలని చూస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ తన భవిష్యత్తును వెన్నుపోటు పొడిచి, అటువంటి నిర్ణయానికి కాంగ్రెస్‌ను వెన్నెముకలేని పార్టీగా అభివర్ణించారు. బీఆర్ఎస్ అంటే భారత రైతు సమితి అని పేర్కొన్న కేటీఆర్.. తెలంగాణ రైతులకు, ప్రజలకు పార్టీ నమ్మకమైన మిత్రపక్షమని పేర్కొన్నారు. మా ప్రతి కార్యక్రమం సదుద్దేశంతో (దిల్దార్), నిర్ణయాలు దృఢ నిశ్చయం (దమ్దార్), ముఖ్యమంత్రి నిజాయితీ (ఇమాన్దార్), ప్రభుత్వం పూర్తి జవాబుదారీతనం (జిమ్మెదార్)' అని ఆయన అన్నారు. బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పరిపాలన ప్రశంసనీయం (జోర్దార్), తెలంగాణ అభివృద్ధి నమూనా జాతీయ స్థాయిలో (అసర్దార్) ప్రభావం చూపినందున రాబోయే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ధూంధాం (ధమకేదార్)గా ఉంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# పేదోళ్ల జీవితాలు సీఎంకి అర్థం కాదు

హనుమకొండ, ఆగస్టు 13 (మనం న్యూస్): ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ ఉద్యోగాలు తెలంగాణలో ఉండకూడదని చెప్పాడు కేసీఆర్ అని అన్నారు బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్. ఆదివారం హనుమకొండలోని ఏబీవీపీ హాల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ (బి.ఎం.ఎస్ అనుభందం) మొదటి రాష్ట్ర మహా సభలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఔట్సోర్సింగ్ ఏజెన్సీల దోపిడీ వల్ల ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు నష్టం జరుగుతుందన్నారు. పేదోళ్ల జీవితాల గురించి కేసీఆర్‌కి ఎప్పటికీ అర్థం కాదు, దృష్టి పెట్టడని ఆయన విమర్శించారు. ఔట్సోర్సింగ్ వ్యవస్థను ప్రభుత్వమే చేపట్టి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నానని, ఏజెన్సీలు మారినప్పుడల్లా ఉద్యోగాలను తొలగిస్తున్నారు.. వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. హాస్పిటల్స్, మెడికల్ కాలేజెస్ కొత్తవి కట్టినప్పుడు వందల ఉద్యోగాలు ఖాళీలు ఉంటాయని, వాటిని భర్తీ చేసే దమ్ము లేక ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను వాడుకుంటున్నారన్నారు. అంతేకాకుండా.. 'తెలంగాణలో ఉన్న ఎస్పిడిసిఎల్, ఎన్పిడిసిఎల్, ట్రాన్స్‌కో, జన్‌కో ఉన్న కార్మికులను భారతీయ మజ్దూర్ సంగ్ ద్వారా ఐక్యం చేసి ప్రథమ వార్షికోత్సవం జరుపుకుంటుంది. డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో, డిస్కంలో ఎక్కడ కూడా లైన్మెన్ లేక రైతులు, ప్రజలు యాక్సిడెంట్‌లో ప్రాణాలు కోల్పోయారు. కనీస సౌకర్యాలు అందించే సత్తా పర్మిట్ ఉద్యోగులకి, కంపెనీలకి లేకపోవటం వల్ల కింద ఆన్మెముడ్ లేబర్ కింద వారిని తీసుకోవడం జరిగింది. ఎస్పిడిసిఎల్ కింద ఉన్న కార్మికులకు 16వేల రూపాయల ఇస్తుంటే, ఎన్పిడిసిఎల్ కింద ఉన్న ఉద్యోగులకు మాత్రం 8వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. సీఎండి ప్రభాకర్ రావు నార్త్ తెలంగాణ కార్మికుల మీద ఎందుకు కక్ష కట్టారో తెలియడం లేదు. ఎస్పిడిసిఎల్‌లో కార్మికులకు ఇస్తున్న జీతాలు ఎన్పిడిసిఎల్ కార్మికులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. కరెంట్ షాక్ వల్ల చనిపోయిన, వికలాంగులైన కార్మికులకు ఆర్టిజన్ పద్ధతిలో వాళ్లకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. చదువు, అనుభవాన్ని బట్టి ఖాళీగా ఉన్న స్థానాల్లో ఈ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతున్నాను. కార్మికులకు హెల్త్ కార్డు, ఈపీఎఫ్‌లు ఇవ్వాలి. కార్మికులు చనిపోతే ఇన్సూరెన్స్ స్కీం ద్వారా 20 లక్షలు ఆర్థిక సాయం చేయాలి. 10వేల కోట్ల ఉన్న అప్పులను 50 వేల కోట్లు చేరింది. విద్యుత్ డిపార్ట్మెంట్ ని అప్పుల ఊబిలోకి లాగాడు కేసీఆర్.' అని ఈటల రాజేందర్ మండిపడ్డారు.



# 90 సీట్లను గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాం..

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 సీట్లు గెలుస్తాం
- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 13 (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 90 స్థానాలను గెలుచుకుని బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ జోస్యం చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మొత్తం 13 స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలకు ఏ సబ్జెక్టు లేక గృహలక్ష్మి పథకం, బిసి బంధుపై రాజకీయం చేస్తున్నాయన్నారు. రాజకీయ అనుభవం లేని కొంతమంది అజ్ఞానులు చేసే విమర్శలకు తాను స్పందించనని పేర్కొన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో తనపై వక్ఫ్‌బోర్డు భూముల విషయంలో ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు, ఎన్నికల అనంతరం కనుమరుగవుతున్నారని తెలిపారు. తనపై లేని పోని ఆరోపణలు మోపుతూ పాపులారిటీ పొందాలన్న ఆశతో కొంత మంది పిచ్చి వ్యాఖ్యలకు పాల్పడుతున్నారని గంగుల వ్యాఖ్యానించారు. తాను ఎమ్మెల్యే కాకముందే న్యాయబద్ధంగా భూములు కొనుగోలు చేశానని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లోకి మాజీ మంత్రి

(మొదటిపేజీ తరువాయి)

తెంచుతాం అని తెలిపారు. ఇదిలా ఉండగా.. గతంలో టీడీపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్‌లో పనిచేసిన చంద్రశేఖర్.. మూడేళ్ల క్రితం బీజేపీలో చేరారు. తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. గత కొంత కాలంగా బీజేపీకి దూరంగా ఉంటున్న చంద్రశేఖర్.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్లో ఇండిపెండెంట్గా పోటీ చేసి ఓడిపోయారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిన ఆయన.. 1985 నుంచి 2008 వరకు వరుసగా 5 సార్లు వికారాబాద్ ఎమ్మెల్యేగా గెలిచారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నా: చంద్రశేఖర్**

బిజెపికి రాజీనామా చేసిన మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్ కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్‌కు కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామ్నాయమని అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్‌ను బిజెపి కాపాడుతోందని అన్నారు. బిజెపి విధానాలు నచ్చకనే ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. బండి సంజయ్‌ను రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి నుంచి తొలగించటం తప్పు అని వ్యాఖ్యానించారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని గ్రామస్థాయిలో కూడా చర్చ జరుగుతోందన్నారు. తెలంగాణలో బిజెపిది మూడో స్థానమేనన్నారు. తెలంగాణ బిజెపికి ప్రణాళికలు లేవని, కష్టపడే నాయకులకు ఆ పార్టీలో చోటు లేదని చంద్రశేఖర్ అన్నారు. బిజెపిలో చేరిన అనేక మంది తెలంగాణ ఉద్యమ నేతలు భంగపాటుకు గురవుతున్నారని చంద్రశేఖర్ అన్నారు.

## పాదచారులే బటన్ నొక్కవచ్చు

(మొదటిపేజీ తరువాయి)

తగ్గించడం, ఆపడం లేదని ఆన్‌లైన్‌లో అనేక ఫిర్యాదులు రావడంతో ఇది రద్దీగా ఉండే రోడ్లను దాటుతున్నప్పుడు నడిచేవారికి ఇబ్బందిని కలిగిస్తుంది. అయితే.. పాదచారులు రద్దీగా ఉండే రోడ్లను సురక్షితంగా దాటాలనే ఉద్దేశ్యంతో మే 2023లో సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌తో కలిసి నగర పోలీసులు 30 పెలికాన్ ట్రాఫిక్ సిగ్నల్లను ప్రారంభించారు. అయితే.. పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు వీలుగా ఈ సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీతో పెలికాన్ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటిని మాన్యువల్‌గా కంట్రోల్ చేస్తారు. పెలికాన్ సిస్టం ఏర్పాటుతో ట్రాఫిక్ సిబ్బందితో అవసరం లేకుండా పాదచారులే కాలిబాటలో స్తంభానికి ఏర్పాటు చేసిన సిస్టంపై బటన్ నొక్కవచ్చు. బటన్ నొక్కగానే అప్పటి వరకు గ్రీన్‌గా ఉన్న సిగ్నల్ రెడ్‌కు మారుతుంది. పాదచారులు రోడ్డు దాటేందుకు వీలుగా ఇది 15 సెకన్ల పాటు ఉంటుంది.

## కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ.. దేశంలో ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వెల్లడించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సమయంలో ఆదివాసీ సమస్యలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసారన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ రాజనీతి కొనసాగుతుందని ఆయన మండిపడ్డారు. ఆదివాసీ, గిరిజనుల రిజర్వేషన్‌లు ఎత్తి వేసేందుకు ఆర్ఎస్ఎస్ పాల్పడుతుందని ఆయన ధ్వజమెత్తారు. హిందూ, ముస్లిం, ఆదివాసీ, గిరిజన అన్ని కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆయన విమర్శించారు. దేశంలో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అనేందుకు లిక్కర్ స్కాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కవితను తప్పించడమే ప్రధాన నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ఎస్టీలకు కాంగ్రెస్ చేసిన సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఆదీవాసీలతో మాట్లాడారన్నారు. ఆదీవాసీల సమస్యలపై రాహుల్ అధ్యయనం చేశారని ఆయన గుర్తు చేశారు.

## నాడు కూలి దొరకలే...

(మొదటిపేజీ తరువాయి)

కావాలని కోరుతున్నట్లు తెలిపారు. సిద్దిపేట పతార పెంచిన, ఎక్కడికెళ్లినా సిద్దిపేటోళ్లంటే గౌరవం ఇస్తున్నారన్నారు. ఇదంతా మీరిచ్చిందేనని దీన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా మీదేనన్నారు. ఐదేండ్లకోసారి ఎన్నికలప్పుడొచ్చి మూడు నెలలు ఉండిపోయే వాళ్ల మాటలు నమ్మవద్దని, మీ కష్టాల్లో మీ వెంట ఉన్న తనను ఆశీర్వదించాలని, మీ అందరినీ నేను కాపాడుకుంటానన్నారు. ఆయిలఫామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని, పంట సాగుకు రైతులకు పూర్తి సబ్సిడీ అందిస్తామన్నారు. పామాయిల్ సాగుకు ఎకరాకు రూ.1.50 లక్షల ఆదాయం వస్తుందని, రూ. 350 కోట్లతో ఆయిల్ ఫామ్ కంపెనీని కట్టుకుంటున్నామన్నారు. గ్రామంలో గత వానాకాలంలో 1682 ఎకరాలు వరిసాగు చేస్తే ఈ యాసంగిలో 1890 ఎకరాలకు సాగు పెరిగిందన్నారు. 15 మంది అన్నదాత కుటుంబాలకు రైతుబీమా అందించినట్లు తెలిపారు. అంతకుముందు సొసైటీ ఛైర్మన్ ముల్కల కనకరాజు వ్యవసాయ భూమిలో నాలుగు ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుకై మొక్కలు నాటారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు స్త్రీనిధి చెక్కులను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డి, సర్పంచ్ నెమలి సుభాష్, అల్లీపూర్ సొసైటీ ఛైర్మన్ సదానందం, పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వైద్యంలో తెలంగాణ నంబర్ వన్

- కేసీఆర్ హయాంలో ఎంతో ప్రగతి
- ప్రభుత్వ వైద్యులకు పీజీలో రిజర్వేషన్లు కల్పిస్తాం
- మంత్రి హరీశ్‌రావు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 13 (మనం న్యూస్): వైద్యం, వైద్య విద్యలో తెలంగాణ దేశంలోనే నంబర్వన్గా ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైద్యవిద్యలో రాష్ట్రం ఎంతో వెనుకబడి ఉండేదని, నిజామ్, బ్రిటిషర్లు ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలు, ఆస్పత్రులే ఉండేవని గుర్తుచేశారు. కానీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో వైద్యరంగంలో ఎంతో ప్రగతి సాధించామని చెప్పారు. సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో ఆదివారం జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి జిల్లాకు ఓ వైద్య కళాశాల ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని హరీశ్ అన్నారు. లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లతో దేశంలోనే ప్రథమస్థానంలో ఉన్నామని, అలాగే పీజీలో 8 సీట్లతో రెండవ స్థానంలో ఉన్నామని తెలిపారు. ధాన్యం ఉత్పత్తితో పాటు వైద్యులను తయారు చేయడంలో తెలంగాణ నంబర్ వన్గా ఉందన్నారు. ఎంబీబీఎస్ ఫీజులు రాష్ట్రంలోనే తక్కువని, వైద్య విద్యార్థులకు అందించే స్టైఫండ్ అన్ని రాష్ట్రాలకంటే ఇక్కడే ఎక్కువ అని చెప్పారు. ప్రభుత్వ వైద్యులకు పీజీలో రిజర్వేషన్ సదుపాయం కల్పి స్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. నగరం నలుదిక్కుల నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్ హబ్గా మారిందని, ఇతర దేశాలకు చెందినవారంతా వైద్యసేవలు, చికిత్సల కోసం హైదరాబాద్‌కు క్యూ కడుతున్నారని తెలిపారు. త్వరలోనే గాంధీ ఆస్పత్రిలో అవయవ మార్పిడి, ఫెర్టిలిటీ, ఎంసీహెచ్ భవనాలు, అధునాతన అపరేషన్ థియేటర్లు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు, సదుపాయాలు కల్పించామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్ అందజేశారు. డీఎంఈ రమేశ్‌రెడ్డి, గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, పలువురు హెచ్‌ఓడీలు, ఆర్ఎంఓలు, వైద్యులు, వైద్యవిద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాటి లేనిది మహిళా శక్తి

- కాంగ్రెస్ పార్టీలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యం
- టిపిసిసి అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్

దుబ్బాక, ఆగస్టు 13, మనం న్యూస్: పురుషులతో పాటు సమానంగా నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలు తలుచుకుంటే రాణించలేని రంగం ఏదీ లేదని టిపిసిసి అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్ అన్నారు. ఆదివారం రోజున దుబ్బాకలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా శక్తి సూపర్ షీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా మహిళల ఎదుగుదల కోసం శక్తి సూపర్ షి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళచే తిరంగా జెండాను ఎగురవేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. పార్టీతో దేశవ్యాప్తంగా శక్తి సూపర్ షీతో ప్రతి మహిళను చైతన్యపరిచి మహిళా సాధికారత సాధించే దిశగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ మహిళా సమానత్వం, దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కోసం భారతీయ యువజన కాంగ్రెస్ మహిళల ఎదుగుదలకు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం ఒక వేదిక, సంఘం సంభాషణను నిర్మిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళల కోసం వితంతువులకు, ఒంటరి మహిళలకు,



బీడి కార్మికులకు రూ.4 వేల చొప్పున పింఛన్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు సౌకర్యం వంటివి కల్పించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 మంగళవారం రోజున దుబ్బాక పార్టీ కార్యాలయం వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి కార్యాలయం నుండి మహిళలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులతో పట్టణవ్యాప్తంగా ర్యాలీ



నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కెఒత్త దేవిరెడ్డి, టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల్ శ్రీనివాస్‌రావు, సాయగౌడ్, జలంధర్‌రెడ్డి, కిష్టారెడ్డి, గుడిసెల ఆమోస్, మల్లేశం, ఐరేని సాయితేజ గౌడ్, లక్ష్మి, మంతూరి బాబు, మంతూరి ప్రసాద్, ఆది ముకుందం, మల్లిఖార్జున్, ఫర్జానా పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి ఏజెడ్ ఫౌండేషన్ ఛైర్మన్ విరాళం



ములుగు, ఆగస్టు 13, మనం న్యూస్: ములుగు మండలం వాగునూతి గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి ఏజెడ్ ఫౌండేషన్ వయవస్థాపక ఛైర్మన్ మహమ్మద్ జుబేర్ పాషా రూ. 31 వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులతో అంతా సంతోషంగా ఉండాలని, ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి చేసి భగవంతుడి కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీసేవ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

- మంత్రి హరీష్‌రావును కలిసిన రాష్ట్ర మీసేవ ఆపరేటర్లు



సిద్దిపేట, ఆగస్టు 13, మనం న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర మీసేవ ఆపరేటర్లు మంత్రి హరీష్‌రావును ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐటి మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎంఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షులు గందె నాగరాజు, టిఎంఎఫ్ఏ రాష్ట్ర అధ్యక్షులు శంకర్, కర్రోల్ల బాల్‌రాజు, ఫిరోజ్, శ్రీకాంత్, నవీన్, చందు, నగేష్, మహేష్, మహేందర్, శ్రీకాంత్, వెంకట్, మహేశ్వర్‌రెడ్డి, తోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాంకాల నవీన్‌కుమార్‌కు డా. ఏపిజే లైఫ్‌టైమ్ అవార్డు



సిద్దిపేట రూరల్, ఆగస్టు 13, మనం న్యూస్: రితిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలో పలు రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి ప్రతి సంవత్సరం పురస్కారాలు అందజేస్తుంది. అందులో భాగంగా సిద్దిపేటకు చెందిన శ్రీ సంతోషిమాత దేవాలయ ఆలయ ఛైర్మన్ మాంకాల నవీన్‌కుమార్‌కు డా. ఎ.పి.జే. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఎఫ్‌టిసిసిఐ భవనం హైదరాబాద్‌లో ఆదివారం అందించారు. కొన్ని సంవత్సరాల నుండి వాసవి క్లబ్‌తోపాటుగా ఇతర సేవా సంస్థల ద్వారా నిర్వహిస్తున్న సేవలకు గాను మాంకాల నవీన్‌కు ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా మాంకాల నవీన్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, అవార్డు అందజేసిన రితిక ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిద్దిపేట వాసికి డాక్టరేట్ పురస్కారం



సిద్దిపేట రూరల్, ఆగస్టు 13, మనం న్యూస్: సిద్దిపేటకు చెందిన డా. ఆకుల అరవింద్‌కు ప్యారిస్‌లోని ది థేమ్స్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను అందించి. 31 సంవత్సరాల నుండి రైతులకు సేవలందిస్తున్న ఆకుల అరవింద్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ప్రస్తుతం గంగా కావేరి సీడ్ ప్రైవేటు కంపెనీలో వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తూ రైతులకు సేవలందిస్తున్నాడు.




## లింగాపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి

తొగుట, ఆగస్టు 13, మనం న్యూస్: తొగుట మండలం లింగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీల ఎన్నిక సందర్భంగా ఆదివారం లింగాపూర్ గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని లింగాపూర్ గ్రామ అధ్యక్షులుగా బిక్కనూరి కనకయ్య, ఉపాధ్యక్షులుగా ఆకారం కిషన్, ప్రధఋాన కార్యదర్శిగా మోతె స్వామి, కార్యదర్శిగా తగరం కుమార్, యమూత్ అధ్యక్షులుగా దామరమైన నాగరాజు, ఉపాధ్యక్షులుగా ముత్యమైన అనిల్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్‌గా గంగి నరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జీడిపల్లి బిక్షపతి, ఉపాధ్యక్షులుగా ఆకారం భాను, కిసాన్ సెల్ అధ్యక్షులుగా కొంగరి మహేష్, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రసాద్, స్వామి, బూత్ కమిటీ అధ్యక్షులుగా గాంధారి సురేందర్‌రెడ్డి, అక్కరాజు బాలస్వామిలను నియమించినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే



కాకుండా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలపై ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ చేపట్టబోయే విధానాలను తెలియజేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా లింగాల కృష్ణ, జీడిపల్లి స్వామి, కొత్తపల్లి వైకుంఠం, అశోక్‌లు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన సిద్దిపేట పోలీసులు

- అత్యవసర సమయంలో రక్తదానం చేసిన కానిస్టేబుళ్లు




సిద్దిపేట అర్బన్, ఆగస్టు 13, మనం న్యూస్: సిద్దిపేట పోలీసులు మరోసారి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి శభాష్ అనిపించుకున్నారు. ఆదివారం సిద్దిపేటలోని ప్రైవేటు ఆసుపత్రిలో, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అత్యవసరంగా బ్లడ్ అవసరమైంది. విషయం తెలుసుకున్న సిద్దిపేట వన్ టౌన్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌లు ఆదివారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో వారికి రక్తదానం చేసిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి

చేర్యాల, ఆగస్టు 13, మనం న్యూస్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికై చేర్యాల మండల మధ్యాహ్న భోజన కార్మికులు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి అన్నారు. ఆదివారం చేర్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి గతంలో చెప్పన మాట ప్రకారం పెండింగ్ బిల్లులు లేకుండా ఇస్తామని చెప్పారని, సీఎం ఇచ్చిన హామీ రూ.2 వేలు గతంలో ఇచ్చిన వేయి రూపాయలు మొత్తం రూ.3 వేలు కార్మికులకు ఏడవ నెల నుండి ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. వాటిని వెంటనే కార్మికులకు చెల్లించాలని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాటన్ చీరలు ఇచ్చి వారికి చీరలతోపాటు వండడానికి సరైన సామాగ్రిని అందించాలన్నారు. వర్షాకాలంలో వండడానికి షెడ్డు లేకపోవడంతో కురుస్తున్న వర్షాలకు అన్నం వండడానికి



కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున మధ్యాహ్న కార్మికులంతా సమస్యల పరిష్కారానికి పోరాటానికి సిద్ధం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, వజ్రవమ్మ, లక్ష్మి, లతా వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



దౌల్తాబాద్, ఆగస్టు 13, మనం న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామపెద్దలు, గ్రామస్తులు పోచమ్మ బోనాల సంబరాల్లో శివసత్తులతో పాటపాటలతో ఘనంగా నిర్వహించారు. బోనాల్లో భాగంగా శివసత్తులతో, ఆటపాటలతో డప్పు చప్పుళ్ల మధ్య వైభవంగా ఊరేగించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో గ్రామస్తులంతా పాడిపం టలతో, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మండల కమిటీల ఏర్పాటు



దౌల్తాబాద్, ఆగస్టు 13, మనం న్యూస్: దౌల్తాబాద్ మండలం ముబారస్‌పూర్ గ్రామంలో బిఆర్ఎస్‌వి మండల నాయకులు సంబారపు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థి యువత కమిటీలను నియమించారు. యూత్ అధ్యక్షులుగా దార స్వామి, ఉపాధ్యక్షులుగా ఎండి. అఫ్సర్, బిఆర్ఎస్‌వి అధ్యక్షులుగా తుప్పతి నరేష్, ఉపాధ్యక్షులుగా మద్దెని రాజు, సోషల్ మీడియా కోటి రాజు, కోరె పర్శరాములును ఎన్నుకున్నారు. స్వరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సంక్షేమ పథకాలు, ఆసరా పింఛన్‌లు, సిఎంఆర్ఎఫ్, రుణమాఫీ వంటి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అందించి యువతను చైతన్యపరిచే కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈదుగాని యాదగిరి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చిలుక వైకుంఠం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ న్యాలపల్లి లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు పర్శరాములు, అబ్బగౌని స్వామి, తుప్పతి శ్రీనివాస్, మద్దెని కర్ణాకర్, ఈదుగాని రామచంద్రం , నత్తి సిద్దులు, కొంగరి స్వామి, కోరె రాజు, తుప్పతి మహేందర్, జనగామ గణేష్, బొటుక రాములు, షాదుల్లా, దౌల్తాబాద్ బిఆర్ఎస్‌వి మండల నాయకులు గొల్ల నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి రూ.21 వేల విరాళం అందజేత


- డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి



ములుగు, ఆగస్టు 13, మనం న్యూస్: ములుగు మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ మామిడ్యాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి రూ. 21 వేల విరాళం అందించారు డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి. ఈ కార్యక్రమంలో గణేష్, శ్రీకాంత్, బాలకృష్ణ, నగేష్, మధు, పాండు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల అభివృద్ధి

- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



ములుగు, ఆగస్టు 13, మనం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే పేద ప్రజల అభివృద్ధి జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ములుగు మండలం బండ మైలారం గ్రామంలో ఆత్మగౌరవ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ఆత్మ గౌరవ యాత్రలో భాగంగా గ్రామంలోని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. తెరాస పాలనలో అవినీతి పెరిగింది తప్ప పేదల బతుకులు మారలేదన్నారు. పాలన అంతా కొంతమంది చేతుల్లోనే ఉందన్నారు. వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని, తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలను తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు అంక్షరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, కర్ణాకర్ గౌడ్, సత్తయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, గణేష్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

- జిల్లా కో ఆప్షన్ మెంబర్ రహీమొద్దీన్



దౌల్తాబాద్, ఆగస్టు 13, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేస్తుందని జిల్లా కో ఆప్షన్ మెంబర్ రహీమొద్దీన్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో దుబ్బాక నియోజకవర్గంలోని మండల కో ఆప్షన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసార్ మైనార్టీలకు పెద్దపీట వేస్తూ మైనార్టీ బంధును కూడా ఇస్తున్నందున వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు తెలుపుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు అహ్మద్, కలీలుద్దీన్, మహమ్మద్ అలీ, అహ్మద్, ఆసిఫ్, ఫర్వేజ్, ఇలియాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ భావం పెంపొందేలా

# జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

వరంగల్, ఆగస్టు 13, మనం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ భావం పెంపొందేలా జిల్లాలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. ఈ నెల 15 న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని14 నుండి 24 వ తేదీ వరకు జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర ప్రదర్శన పైన ఆదివారం క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే తో కలిసి ఆర్‌టిఓ, డిపిఆర్ఓ, డిఈఓ లతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో నిరంతర పోరాటం చేసిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే చిత్రాన్ని విద్యార్థులు ఉచితంగా వీక్షించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, 14 వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని, 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం, 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని, 16 నుండి 24వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన





ఉంటుందని ఇందుకు సంబందించి థియేటర్ ల సీటింగ్ బట్టి పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలని, ప్రతీ థియేటర్‌కి ఒక ఇంచార్జిని పెట్టాలని కలెక్టర్ డిఈఓను ఆదేశించారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించి థియేటర్‌ల వద్దకు తీసుకెళ్లి గాంధీ సినిమా వీక్షించాక క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయా లని డిఈఓ, ఆర్‌టిఓ లకు కలెక్టర్ తెలిపారు. ప్రతి థియేటర్ వద్ద సానిటేషన్ నిర్వహణ సరిగ్గా ఉండాలన్నారు. అలాగే మెడికల్ టీం ను కూడా అందు బాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు ఈ చిత్రాన్ని తిలకించి జాతీయతా భావాన్ని చాటాలని కలెక్టర్ తెలిపారు. అలాగే భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా ప్రతి ఇంటి మీద జెండా ఎగుర వేసేందుకు జిల్లా కి కేటాయించిన 90000 జెండాల పంపిణీ పూర్తి చేసి ప్రతి ఇంటి మీద జెండా ఎగిరేలా చూడాలని డిపిఓ ని కలెక్టర్ ఆదేశించారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



టేకుమట్ల, ఆగస్టు 13, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి, రాఘవరెడ్డి పేట గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి చందుపట్ల కీర్తి రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా పంగిడిపల్లి గ్రామానికి చెందిన గూడెపు లక్ష్మి ఇటీవల మరణించగా ఆమె కుమారుడు గూడెపు వెంకటరెడ్డిని కలిసి మతురాలు మతికి గల కారణాలు అడిగి తెలుసుకుని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఊర కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన గొల్లపల్లి కొమురయ్య ఇటీవల చలి వాగులో మునిగి చనిపోయారు. వారి కుమారుడు ప్రజా జ్యోతి రిపోర్టర్ గొల్లపల్లి సంతోష్‌ను కలిసి మతుడి మతికి గల కారణాలు అడిగి తెలుసుకుని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కాసర్ల అరవింద్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రాజ్ కుమార్, భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గురువు నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు తక్కల్లపల్లి రామారావు, బిజెపి నాయకులు ఎడ్ల రాజు, సురేష్, కొమురయ్య, రాజేందర్, సుధాటి వేణు రావు, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి



టేకుమట్ల, ఆగస్టు 13, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన ఊర కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో మరణించగా పోస్టుమార్టం నిమిత్తం చిట్యాల సామాజిక ఆసుపత్రికి తరలించారు. టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన బొమ్మ శివాజీ ఆదివారం ఉదయం తమ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకోగా ఆయన భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిట్యాల సామాజిక ఆసుపత్రికి తరలిం చారు. విషయం టేకుమట్ల ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి ఆసుపత్రికి వెళ్లి పోస్టుమార్టం గదిలో ఉన్న ఇరువురి పార్థివ దేహాలను సందర్శించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ఊర కుమారస్వామికి, వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న బొమ్మ శివాజీకి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో టేకుమట్ల ఎంపిటిసీ ఆది సునీత రఘు, వెంకట్రావుపల్లి (బి) ఎంపీటీసీ పెరుమాళ్ళ చంద్రకళ మొగిలి, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ థియేటర్‌లో నేటి నుండి గాంధీ సినిమా ప్రదర్శన

మహబూబాబాద్, ఆగస్టు 13, (మనం ప్రతినిధి): 14 వ తేదీ నుండి 24వ తేదీ వరకు సినిమా థియేటర్ లో జాతిపిత మహాత్మాగాంధీ చలన చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శిస్తున్నందున విద్యా ర్థులు తప్పనిసరిగా తిలకించాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. భారత స్వతంత్ర దినోత్సవాల సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు సాధారణ ప్రజలు కూడా వీక్షించే విధంగా సినిమా థియేటర్ లో ప్రదర్శిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 14 వ తేదీన ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. 15 వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా 20 వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదన్నారు.16 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



తొర్రూర్, ఆగస్టు 13 (మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆదివారం తొర్రూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక పాలకేంద్రం నుండి దుబ్బతండా వరకు, అక్కడ నుంచి అన్నారం రోడ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, లేగా రాం మోహన్ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్యం అని తెలిపారు. వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సం'లు పూర్తయిన సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవాల పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో, విద్యార్థుల్లో, యువతలో దేశభక్తిని మరోసారి తట్టిలేపుతున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈ రోజు దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జాతీయ జెండాలు చేతబట్టి తిరంగా ర్యాలీలు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని తెలిపారు. జాతీయతా, జాతి సమగ్రత కోసం మోడీ రాజీలేని పోరాటం అహర్నిశలు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుండే విధంగా కృషి చేస్తున్నారు అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, తొర్రూరు అర్బన్, రూరల్ రాయపర్తి మండలాల అధ్యక్షులు పల్లె కుమార్, బొచ్చు సురేష్, వడ్ల కొండ రవి, జిల్లా కార్యదర్శులు పరుపాటి రాం మోహన్ రెడ్డి,రచ్చ కుమార్, మోడపల్లి సోమన్న,15వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, బొమ్మన బోయిన కుమార్, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, కాగు నవీన్, జలగం రవి, విజయ్ కుమార్, వినయ్ శర్మ, సాయిని రవి, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, సురేష్, గణేష్, పాల్గొన్నారు.

# పాడే మోసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్



గూడూరు, ఆగస్టు 13, (మనం న్యూస్): మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన ధారవత్ సోమ్లా నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. పార్థివ దేహానికి మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసారు.. అనంతరం సీతనాగారం, కొమ్ముల వంచ గ్రామలలో అనారోగ్యంతో చెన్న వెంకట లక్ష్మి, బాకీ గోవర్ధన్, నెల్లూరు ముత్తమ్మ మృతి చెందగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ కృష్ణ రెడ్డి, నర్సింహ నాయక్, మన్మోహన్ రెడ్డి, శోభన్ రెడ్డి, మోహన్ రెడ్డి, యస్పాల్ , రమేష్, రవి, మంగిలాల్, భారాస నాయకులు తదితరులు ఉన్నారు.

# అక్రమంగా మట్టి తరలింపు

- మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడేనా..?
- గత కొద్ది రోజులుగా జోరుగా మట్టి రవాణా



సుల్తానాబాద్,ఆగస్టు 13 మనం న్యూస్ : ప్రభుత్వం మట్టి,ఇసుక రవాణాపై కఠిన నిబంధనలు విధించినా మట్టి మాఫియా మాత్రం విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. సెలవు రోజులలో అక్రమార్కులు రెచ్చిపోతూ పదుల సంఖ్యలో ట్రక్కులు మరియు ట్రాక్టర్లతో యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో జేసీబీలతో మట్టిని ఇష్టానుసారంగా తోడేస్తూ సొమ్ము చేసుకొంటున్నారు. ముఖ్యంగా సెలవు దినాలలో అధికారులు ఉండరనే ఉద్దేశ్యంతో విచ్చలవిడిగా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. మట్టి అక్రమ తరలింపుపై అధికారులకు ప్రజలు చెప్పినా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నీరుకుల్లా సమీపంలో గల నీలగిరి చెట్ల వనంలో గత నెల రోజుల నుండి పగలు రాత్రి తేడా లేకుండా జేసీబీ సాయంతో ట్రక్కులు మరియు ట్రాక్టర్లలో మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. కొందరు అధికారుల అండదండలతోనే ఇష్టానుసారంగా మట్టిని తోలుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ మధుసూధన్‌రెడ్డిని వివరణ కోరగా మట్టి తరలింపు విషయం తమ దృష్టికి రాలేదని మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అన్నారు. చెరువులు,ప్రభుత్వ భూములలో మట్టిని తరలించ రాదని ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేటి నుండి 24 వరకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌కాన్
- విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు,సాధారణ ప్రజలకు గాంధీ చిత్రం ఉచిత ప్రదర్శన



పెద్దపల్లి, ఆగస్టు 13, (మనం ప్రతినిధి): భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14వ తేదీ నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని సినిమా థియేటర్‌లలో జాతిపిత మహాత్మా గాంధీ చలనచిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022 లో వజ్రోత్సవాల ప్రారంభ సమయంలో కూడా విద్యార్థులలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే విధంగా గాంధీ చిత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉచితంగా ప్రదర్శించగా, జిల్లాలోని విద్యార్థులు వీక్షించారని, విద్యార్థులను థియేటర్‌ల వద్దకు తీసుకెళ్లి క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేర్చడం జరిగిందని తెలిపారు. ముగింపు ఉత్సవాల సందర్భంగా కూడా దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో పోరాడిన జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రను తెలియజేసే గాంధీ చిత్రాన్ని కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా ఉచితంగా వీక్షించే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని,14వ తేదీన ఉదయం 8 నుండి 11: 30 గంటల వరకు గాంధీ చిత్ర ప్రదర్శన ఉంటుందని, 15వ తేదీన ఇండిపెండెన్స్ డే సందర్భంగా 20వ తేదీన ఆదివారం కారణంగా చిత్ర ప్రదర్శన ఉండదని తెలిపారు. 16వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1:30 గంటలకు వరకు చిత్ర ప్రదర్శన ఉంటుందని, దియోటర్ నిర్వహకులు విద్యాశాఖ, రవాణాశాఖ, పోలీసుశాఖ సమన్వయంతో ఈ చిత్ర ప్రదర్శనలను నిర్వమించాలని తెలిపారు. పెద్దపల్లిలోని సంగీత, శ్రీనివాస (2) రెండు థియేటర్‌లలో, గోదావరిఖనిలో గల రాజేష్,న్యూ అశోక, శ్రీనివాస్, ఊర్వసి(4) థియేటర్‌లలో జాతిపిత మహాత్మాగాంధీ చలన ప్రదర్శన ఉంటుందని, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, సాధారణ ప్రజలు కూడా చిత్ర ప్రదర్శనను ఉచితంగా వీక్షించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బావిలో దూకి యువకుడి ఆత్మహత్య



టేకుమట్ల, ఆగస్టు 13, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన బొమ్మ శివాజీ (24) అనే యువకుడు వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు, పోలీసులు ఆదివారం తెలిపారు. మతుని బంధువులు స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం బొమ్మ శివాజీ (24) అనే యువకుడు గత కొంతకాలంగా ఓసిడి అనే మానసిక వ్యాధితో బాధపడుతూ ఉండేవాడని, తను విద్యార్థి దశ నుండే ఓసిడి అనే వ్యాధి తనను వేధిస్తూ ఉండేదని, అందువల్ల అతను ప్రతిరోజు మానసికంగా ఆవేదన కు గుర్తై బాధపడుతూ ఉండేవాడని, ఆదివారం ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో తమ వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి బావిలో దూకి చనిపోయినాడు అని మతుడి తండ్రి బొమ్మ రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

## వరద బాధితులకు నిత్యావసర కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అరూరి




వరంగల్ టౌన్, ఆగస్టు 13, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 56 వ డివిజన్ పరిధిలోని వరద బాధితులకు బాలవికాస, ఆమెజాన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసర కిట్లను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరెడ్డి, కార్పొరేటర్ సునీల్ కుమార్, డివిజన్ ప్రెసిడెంట్ మణింద్ర నాథ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి (సోమవారం) ప్రజావాణి రద్దు

- కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

జిడబ్ల్యూఎంసీ, ఆగస్టు 13, మనం న్యూస్ : నేడు (సోమవారం) జిడబ్ల్యూఎంసీ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జిడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రాకూడదని కోరారు.

## కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ




వరంగల్ టౌన్, ఆగస్టు 13, మనం న్యూస్: స్వాతంత్ర దినోత్సవం 15 ఆగస్టు సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ నుంచి వచ్చిన జాతీయ జెండాలను 28 వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో 28 వ డివిజన్ లో ప్రతి ఒక్క షాప్ కి, ప్రతి ఒక్క ఇంటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు మొక్కు చెల్లించుకున్న ఎంపీపీ



దంతాలపల్లి, ఆగస్టు 13, (మనం న్యూస్): మండలం వేములపల్లి గ్రామంలో,ఆదివారం పజలు గణంగా పండండగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లికి ఎంపీపీ ఓలాద్రి ఉమా మల్లారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లోని ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ప్రజాప్రతినిధులు భారత రాష్ట్ర సమితి నాయకులు గణేష్,ఉప్పలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల కోసం, ప్రగతి కోసమే బీఆర్ఎస్

- అన్నీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం చేయూత
- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు
- తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13, (మనం న్యూస్): ప్రజల కోసం, వారి ప్రగతి కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాసం సముదాయంలో పెద్దమందడి మండలం వెల్టూరు మల్లికార్జున కురుమ సంఘం వాసులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లేష్, చిన్న ఊశన్న, యాదయ్య, రాము, సాయన్నతోపాటు 55 మంది ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏదులలో రైతన్నల సంబరాలు విజయవంతం చేసి ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్నీ వర్గాల అభ్యున్నతికి చేయూతనిస్తుందని, సబ్బండ వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే సిఎం కేసిఆర్ ఆశయమన్నారు. ప్రజల కోసం, వారి ప్రగతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామ గ్రామాన అభివృద్ధి, గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కేసిఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్టు, ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ-ముబారక్, సంక్షేమ గురుకుల పాఠశాలలు, పేదలకు ఇళ్లు(డబుల్ బెడ్ రూం), వెనుకబడిన తరగతుల(బిసి) సమాజానికి ఆర్థిక సహాయం, ఆరోగ్యలక్ష్మి, దళిత బంధు పథకాలు తెలంగాణలో తప్ప మరెక్కడా అమలు కావడం లేదన్నారు. తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుందని చెప్పారు. దేశానికి ఆదర్శంగా మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంటు, రైతు బీమా, రైతు బంధు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉంటాయన్నారు.

### వనపర్తిపై వరాల జల్లు...

వనపర్తికి వివిధ రకాల పనులకు భారీగా నిధులు మంజూరు చేసి ప్రభుత్వం వరాల జల్లు కురిపిస్తుందని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ రకాల పనుల కోసం మొత్తం రూ. 147.30 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అవసరమైన ప్రతి పని పూర్తి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వనపర్తిని అభివృద్ధిలో ముందంజలో నిలపడమే నా లక్ష్యమని మంత్రి చెప్పారు. నియోజకవర్గంలోని 9 వంతెనల నిర్మాణానికి రూ. 40.50కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. సిఎం నిధుల నుండి వనపర్తి-పెబ్బేరు రహదారికి రూ. 48.50కోట్లు, కేడిఆర్ పాల్‌టెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, బాలుర, బాలికల నూతన భవనాల నిర్మాణం కోసం రూ. 22కోట్లు, వనపర్తి మున్సిపాలీ పరిధిలోని సీసీ రహదారులు, డ్రెయినేజీల నిర్మాణానికి రూ. 15కోట్లు, పంచాయతీరాజ్ శాఖ నుండి నూతనంగా 13 గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ. 21.30కోట్లు మంజూరైనట్లు తెలిపారు. వనపర్తి-నారాయణపూర్ రహదారిలో-2, పెబ్బేరు-యాపర్ల రహదారిలో-2, గోపాలపేట-నాగర్ కర్నూల్ రహదారిలో-1, పెద్దమందడి-జాతీయ రహదారి-7 మీదుగా 4వంతెనల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పెద్దమందడి మండలం మణిగిల్ల-బుగ్గపల్లి తండాల మధ్యన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 6.50కోట్లు, పెద్దమందడి మండలం దొడగుంటపల్లి-అంకూరు నూతన రహదారికి రూ. 90లక్షలు, గోపాల్‌పేట మండలం గొల్లపల్లి-రేవల్లి రహదారికి రూ. 1.80కోట్లు, శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామంలో సెంటర్ 2 నుండి సెంటర్ 3 వరకు రహదారికి రూ. 1.25కోట్లు, శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి-శ్రీరంగాపూర్ రహదారికి రూ. 1.30కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పెబ్బేరు మండలం తిప్పాయపల్లి-గుమ్మడం క్రాస్ రోడ్ వరకు రహదారి నిర్మాణానికి రూ. 1.85కోట్లు, పెబ్బేరు మండలం రాంపూర్-రామన్నపేట రహదారికి రూ. 1.52కోట్లు, పెబ్బేరు మండలం బున్యాదిపూర్-పెబ్బేరు రహదారికి రూ. 60లక్షలు, ఘణపూర్ మండలం అప్పారెడ్డిపల్లి రహదారికి రూ. 50లక్షలు, సోలీపూర్-కోతులకుంట తండా రహదారికి రూ. 50లక్షలు, కొత్తపల్లి రహదారికి రూ. 45కోట్లు మంజూరు అయ్యాయని మంత్రి వివరించారు. వనపర్తి పెబ్బేరు రహదారి పై గడ్డ నుండి పెద్దగూడెం తండా మీదుగా రహదారికి రూ. 1.30కోట్లు మంజూరు అయ్యాయని మంత్రి తెలిపారు.

## రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రాంతి హిల్స్ కమ్యూనిటీ హాల్ నందు వివిధ కాలనీ సంక్షేమ సంఘ సభ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఇంకొంత అభివృద్ధి చేయాల్సి ఉందని గుర్తు చేశారు. దాదాపు అన్ని కాలనీల రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు కూడా చేపట్టడం జరిగింది అని తెలిపారు. నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు.దానిలో బాగంగా మీ యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరమని తెలిపారు. అలాగే ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో నిర్మాణం కూడా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఇ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,కుంట్లూరు వెంకటేష్ చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, ఖైసర్, మధు గౌడ్, జైపాల్ రెడ్డి, ఆనంద్ రాజ్, పీ.వీ.రావు పాల్గొన్నారు.

## 10 కే ఇండిపెండెన్స్ రన్ ర్యాలీను ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త



ఎల్బీనగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డులోని ట్యాంక్ బండ్ దగ్గర లైఫ్స్ ఏ పిచ్ ఆధ్వర్యంలో జరిగిన ఇండిపెండెన్స్ రన్, టైమ్డ్ రన్ ఫర్ ఫన్ టూకే,త్రీ కె,ఫైవ్ కే,టెన్ కె రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త,తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై, వారి చేతుల మీదుగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నీలేష్ యాదవ్, రఘు గంగిశెట్టి , ముప్పిడి శివ , రిచర్డ్ , వేణు,తదితరులు పాల్గొన్నారు.

## చింతలకుంటలో ఏఐఎన్యూ వైద్యుల అవగాహన శిబిరం



ఎల్బీనగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): ఇటీవలి కాలంలో తరచు ప్రోస్టేట్ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వీటి విషయంలో ముందునుంచి అప్రమత్తంగా ఉంటూ తగిన వైద్య పరీక్షలు చేయించుకోవడమే మార్గమని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఏఐఎన్యూ వైద్యులు సూచించారు. చింతలకుంటలోని వాసవీ శ్రీనిలయం గేటెడ్ కమ్యూనిటీలో అవగాˇవాన శిబిరం నిర్వహించారు. దాదాపు వంద మంది వరకు హాజర వ్వగా, అందరికీ ముందుగా పీఎస్ఏ,ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటిజెన్ పరీక్షలు, సీరం క్రియాటినైన్ పరీక్షలు చేశారు. అనంతరం కన్సల్టెంట్ యూరాలజిస్టు డాక్టర్ సుభాష్ చంద్రబోస్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ శ్రీకాంత్ పలు అంశాలపై మాట్లాడి, అవగాహన కల్పించారు. డాక్టర్స్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి పది మందిలో ఒకరికి క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ) ఉంటోందన్నారు.ప్రతియేటా 2 లక్షల మం ది డయాలసిస్ స్థాయికి వెళ్తున్నానన్నారు. దీనివల్ల వ్యాధిని ముం దుగానే గుర్తించి, మందులు తీసుకుంటే డయాలసిస్ వరకు పోకుండా కాపాడుకోవచ్చు అని తెలిపారు.

## గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలి



ఎల్బీనగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా పని చేసిన విద్యార్థులు, నిరుద్యోగులు, అధ్యాపకులను బీఅర్ఎస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నిలిమ అన్నారు. గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. చంచల్గూడా జైల్లో అక్రమంగా అరెస్టు చేసిన అధ్యాపకుడు అశోక్ ను డాక్టర్ కోట నీలిమ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడానికి కొంత సమయం అడిగితే ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. పరీక్షలు వాయిదా వేయమని డిమాండ్ చేసిన అభ్యర్థులను అధ్యాపకులను అరెస్ట్ చేయడం దారుణమని అన్నారు.

# అవయవదానం మరొకరికి ప్రాణదానం

- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13, (మనం న్యూస్) : అన్న దానం చేస్తే ఆకలి తీరుతుంది, అవయవ దానం చేస్తే మరొకరికి ప్రాణ దానం చేసినట్లుగా ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్ తెలిపారు. ఆదివారం అవయవ దానం దినోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలోని నదులు, చెట్లు, సూర్యచంద్రులు, గాలి ఎన్నో ఎన్నెన్నో మానవాళి నుండి ఏమీ ఆశించకుండానే ఉపయోగపడుతూ మనకు స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. అలాగే మనుషులు సైతం మానవ మనుగడను కాపాడాలని ఆలోచిస్తే ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్నారు. మనమంతా ప్రకృతి అందాలను ఆస్వాధించి వెళ్లిపోయే వాళ్లమేనని, కొందరు నూరేళ్లు జీవిస్తే మరి కొందరు అనారోగ్యాల వల్ల, ప్రమాదం వల్ల అర్ధాంతరంగా మృత్యువుకు చేరుతారని అన్నారు. మనం కలకాలం చిరంజీవిగా జీవించాలంటే వయస్సులో నిమిత్తం లేకుండా స్త్రీ, పురుషులు ఎవరైనా బి.పి, షుగర్, కంటి అద్దాలు ఉన్నా, ఆపరేషన్ అయినా మరణించిన 6 నుండి 8 గంటల్లోపు అవయవ దానం చేయవచ్చని సూచించారు. చనిపోయిన వెంటనే సంబంధిత సంస్థలకు సమాచారమివ్వాలని, ఆ డాక్టర్లు వచ్చే వరకు తలకింద దిండు ఎత్తుగా పెట్టాలని, కనురెప్పలు మూసి కళ్లపై ఐసు ముక్కలు గానీ, తడి గుడ్డను గానీ ఉంచి ఫ్యాన్లు ఆర్పివేయాలన్నారు. డాక్టర్లు మన ఇంటి వద్దకే వచ్చి 15 నుండి 20 నిమిషాల వ్యవధిలో నేత్రాలు సేకరించడం జరుగుతుందన్నారు. లక్షల్లో కార్నియల్ అంధులు ఉన్నారని తెలిపారు. మనసుండేలా గానీ ఆరోగ్యవంతులైన అన్ని వయస్సుల వారు ప్రమాదం వల్ల గానీ, నివారణ కాని వ్యాధి వల్ల గాని అకస్మాత్తుగా 'బ్రెయిన్ డెడ్' స్థితిలో మరణించిన వారు అవయవాలు దానం చేవచ్చన్నారు. గుండె, కాలేయం, మూత్రపిండాలు, క్లోమం (పాంకియాస్) పెద్ద, చిన్న ప్రేగులు, ఎముకలు, మూలుగ(బోన్ మ్యారో) గుండె కవాటాలు, చర్మం(పరిశోధనలో ఉన్నవి), కళ్లు సేకరించి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మరణానికి చేరువయిన వారికి అమర్చడం వల్ల వారికి పునర్జన్మను ప్రసాదించి మనం చిరంజీవులుగా నిలిచే అవకాశం ఉందన్నారు. మరణించిన వెంటనే నన్ను సమీప మెడికల్ కాలేజీ వారి అప్లికేషన్‌ను కుటుంబ సభ్యుల సంతకాలతో మరణం ముందగానీ, చనిపోయిన 24గంటల్లో శరీరం మెడికల్ కాలేజీకి అప్పగించాలన్నారు. చనిపోయిన వెంటనే మెడికల్ కాలేజీ వారికి సమాచారమిస్తే దానికి సంబంధించిన ప్రక్రియ తయారు చేసుకొని మన కోసం వేచి ఉంటారన్నారు. దేహదానం వల్ల వైద్య పరిశోధనకు ఉపయోగపడి ఎంతో మంది డాక్టర్లు అయ్యేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ధాత ఈ దానాల పట్ల పూర్తిగా అవగాహన కలిగి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఏమైనా అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రతిజ్ఞా పత్రంపై సంతకం చేస్తే ఒక డోనర్ కార్డు(దాత అనుమతి కార్డు)ను ఇవ్వడం జరుగుతుందన్నారు. దానిని నింపి తన దగ్గర గాని ఇంట్లో వాళ్లకు గాని చెప్పి పెట్టాలన్నారు. ఈ కార్డు లేకున్నా కుటుంబ సభ్యుల అంగీకారంతో దాత మరణానంతరం ఏ దానమైనా చేయవచ్చన్నారు. అవయవ దానం చేసే వారికి ప్రభుత్వాలు ప్రోత్సాహాన్ని అందజేస్తాయని వాకిటి శ్రీధర్ తెలిపారు.

# బాధిత కుటుంబాలకు మంత్రి ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13 (మనం న్యూస్) : పట్టణంలోని 18వ. వార్డు గాంధీ నగర్‌కు చెందిన దళిత ద్యారపోగు రమేష్, 21వ. వార్డు హరిజన వాడకు చెందిన దళిత ద్యారపోగు సపాయి బాలరాజు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ గంధం సత్యమ్మ శరవంద, గంధం విజయ్ కుమార్, గంధం పరంజ్యోతి, ద్యారపోగు తిరుపతయ్య, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ద్యారపోగు సపాయి శంకర్‌ల ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలుసుకున్నారు. మంత్రి స్పందించి టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి ద్వారా ఆ కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ తన వంతుగా ఒక్కో బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బాధిత కుటుంబల సభ్యులను పరామర్శించి సానూభూతి తెలిపారు. మీ కుటుంబాలకు మంత్రి నిరంజన్ రెడ్డి ఎప్పుడూ తోడుగా ఉంటారని ధైర్యం ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, 18వ. వార్డు కౌన్సిలర్ గంధం సత్యమ్మ, జిల్లా నాయకులు గంధం వరవంద, 19వ.వార్డు కౌన్సిలర్ చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, యూత్ నాయకులు బంకల రవి, 21వ. వార్డు టిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జీ గంధం విజయ్ కుమార్, 21వ. వార్డు పార్టీ అధ్యక్షులు డి తిరుపతయ్య, టిఆర్ఎస్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బి శంకర్ తదితరులు పాల్గొని నివాళ్లు అర్పించారు.

# కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ నంబర్ వన్

- మంత్రి ప్రశాంత్ రెడ్డి



భీంగల్, ఆగస్టు 13, (మనం న్యూస్): కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్‌గా కొనసాగుతోందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం కోనాపుర్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతికి గంగిరెద్దుల వేషం వేసుకుని వచ్చినట్లు ఎలక్షన్లు రాగానే కొంత మంది వచ్చి ఊర్ల మీద పడుతున్నారని ఎద్దేవా చేశారు. రైతును అరిగోస పెట్టిన కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేస్తుండడం, ధరలు పెంచి పేదల కడుపుకొడుతున్న బిజెపి నాయకులు, పేదల కోసం ధర్నా చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ రెండు పార్టీలు రైతులు, పేదల బాగు కోరుతారంటే ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు నమ్మిమోసపోతే మళ్ళీ గోస పడతాం పాత రోజులే పునరావృతం అవుతాయన్నారు. పసుపు బోర్డు పేరుతో బాండ్ పేపర్ రాసిచ్చి రైతులకు అర్వింద్ గుండు చూపెట్టారని ఎద్దేవా చేశారు. గెలిపిస్తే 5 రోజుల్లో తెస్తనన్న పసుపుబోర్డు 5 ఏండ్లు అయినా జాడ లేదని మంత్రి వ్యాఖ్యానించారు. అర్వింద్ మోసపు మాటలు నమ్మి బంగారం లాంటి కవితమ్మను ఓడగొట్టుకున్నామని వ్యాఖ్యానించారు.

## బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13, (మనం న్యూస్) : పట్టణంలోని 21వ.వార్డుకు చెందిన ద్యారపోగు రమేష్ తాపీ మేస్త్రీ కొన్నిరోజులుగా అనారోగ్యం బాగోలేక శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న 21వ. వార్డు కౌన్సిలర్ వెంకటేశ్వర్లు ద్యారపోగు రమేష్ మృతదేహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి దహన సంస్కారాల కోసం బాధితుని కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సాహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గంధం కొండలయ్య, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, ఇంద్ర, నాగన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే 23వ. వార్డుకు చెందిన గుడిమోని బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సీనియర్ నాయకులు నాగరాజు ద్వారా సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి బాలమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయం అందేశారు. కార్యక్రమంలో ఓబిసి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, అబ్దుల్లా, విజయ్, నాగరాజు(గాంధీ), వెంకటేష్, సేవాదళ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తూడి మేఘారెడ్డి ఆర్థిక సాయం



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 13, (మనం న్యూస్): పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన హరిన నారాయణ ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న మణిగిల్ల గ్రామ టిఎంఆర్ బృందం సభ్యులు, గ్రామ సర్పంచు సరిత తిరుపతిరెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నేత తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేఘారెడ్డి తన వంతు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు తన అనుచర గణంతో కలిసి సుంచరమోని వెంకటయ్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బాలపీరు, తిరుపతి, శేఖర్, సురేష్, బుచ్చన్న, మండ్ల రాములు, రాఘవేందర్, సి. రాములు, బాల్‌రెడ్డి, భగవంతు, బాలయ్య, మన్నెంకొండ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 16న నియోజకవర్గ బూత్ స్థాయి సమావేశం

- ఎమ్మెల్యే షకీల్



బోధన్, ఆగస్టు 13 (మనం న్యూస్): బోధన్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే షకీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న ఎడపల్లి మండల కేంద్రంలోని సరయు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరు కానున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని బూత్ స్థాయి కమిటీ సభ్యులందరూ ఈ సమావేశానికి తప్పకుండ హాజరు కావాలని ఎమ్మెల్యే సూచించారు.

# నాడు తెలంగాణ కోసం.. నేడు తెలంగాణ అభివృద్ధి కోసం

- బొమ్మరబోయిన కేశవులు కృషి
- నీళ్లు, నిధులు, నియమకాల్లో ప్రజలను చైతన్యవంతం చేసిన ఘనుడు
- రాష్ట్ర ప్రభుత్వ అమలు చేసిన పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఢిల్లీలో ధర్నా చేసిన వీరుడు
- జిల్లాలో ఫ్లోరైడ్ నిర్మూలనకు కృషి చేసిన కేశవులు
- సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైనం
- సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు బొమ్మరబోయిన కేశవులు



నల్గొండ, ఆగస్టు 13, (మనం ప్రతినిధి) : నాడు తెలంగాణ కోసం ఉద్యమం చేసి. నేడు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామి అవు తూ ప్రజలకు సేవ చేస్తున్నారు డా. బొమ్మర బోయిన కేశవులు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ గా కొనసాగుతూ సమాచార హక్కు చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన డా. బొమ్మర బోయిన కేశవులు కఖీఉఇఏ ౖజిౖ పూర్తి చేశారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నివాసం ఉంటు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తన కార్యకలాపాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన స్వగ్రామం చండుర్ మండలం కస్తాల గ్రామం. 2006 నుంచి 2009 సంవత్సరం వరకు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేశారు. నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం జరుగుతున్న సమయంలో విద్యార్థుల కోరికతో తన వృత్తికి రాజీనామా చేసి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2009లో తెలంగాణ జెఏసి కో-ఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేశారు. విద్యార్థుల తో మమేకమై ఉద్యమాన్ని ఉద్ధృతం చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాటి ఉద్యమ నేతల కార్యాచరణను అమలు చేస్తూ తెలంగాణ రైల్ రోకో, సకలజనుల సమ్మె, తెలంగాణ ఐక్యవేదిక, మిలియన్ మార్చ్, సడక్ బంద్,తెలంగాణ విద్యావంతుల వేదికలో వివిధ ప్రముఖులతో మమేకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. అటు జనం ను, విద్యార్థులను ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొనేలా చైతన్యం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ప్రజలను చైతన్యం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఉద్యమం తీవ్ర రూపం దాల్చడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఉద్యమంలో పాల్గొంటునే 2009లో సమాచార హక్కు పరిరక్షణ సమితి సంస్థను ప్రారంభించారు. ఆ సంస్థ రిజిస్ట్రేషన్ నెంబర్ 100/ 2016 సంస్థను ప్రారంభించి సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. క్షేత్ర స్థాయిలో గ్రామాల లో నివసెంచే ప్రజలకు, నిరక్షరాస్యులకు సమాచార హక్కు చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు ని



ర్వహించారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో చైతన్యం వచ్చేలా చేశారు. ఈ విధంగా పెద్ద ఎత్తున పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల 2016వ సంవత్సరంలో ఁజిఇట కమిటీ సభ్యులు డ్రా. కేశవులు ను ఆర్టిఐ ఆక్ట్ స్టేట్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆ సమయం నుంచి సంస్థను వివిధ జిల్లాల్లో కార్యాలయాలు మరియు కమిటీ లు ఏర్పాటు చేశారు. 2016 లో తెలంగాణ వికాస సమితిలో సభ్యునిగా కొనసాగుతూ తద్వారా ప్రజలందరికీ ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ రకాల సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలకు వివరించారు. 2019 జనవరి 26న రోజున సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ డా. బొమ్మ ర బోయిన కేశవులు ను నేషనల్ చైర్మెన్ గా బాధ్యతలు అప్పగిస్తూ తీర్మానం చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కెసిఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని నేను ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరియు హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద కూడా నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు మరియు ప్రముఖులు విద్యావేత్తలు వివిధ ప్రజాసంఘాల నాయకులు మరియు రాష్ట్ర ప్రభుత్వ నాయకులు పలువురు మంత్రులు హాజరై సంఘీభావం తెలిపారు.

## సేవ కార్యక్రమాలు

ఆర్టిఐ ఆక్ట్ఏర్పాటు ద్వారా వివిధ ఐఏఎస్ ఐపీఎస్ అండ్ జ్యుడీషియల్ ఆఫీసర్స్ మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆర్టిఐ ఆక్ట్‌తో కలిగే ప్రయోజనాలు వివరిస్తూ వారి సహాయ సహకారాలతో వారం లో ఒక రోజు వెసులు బాటును చూసుకుని ఒకరోజు వివిధ విశ్వవిద్యాలయాలకు మరియు కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సమకాలీన అంశాలను వివరించారు. ఈరోజుల్లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల జరుగుతున్న లాభనష్టాలను గురించి మరియు నిరక్షరాస్యత వల్ల కలిగే ఇబ్బందుల గురించి వ్యసనాలకు బానిస కావడం వల్ల జరిగే ప్రమాదాలు గురొంచి ఈరోజు దేశంలో పెరుగుతున్న వృద్ధాశ్రమ లకు గల కారణాలు గురించి తెలియజేస్తూ చైతన్యం చేస్తున్నారు. మన పూర్వికులు మరియు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, మరియు మహనీయుల గొప్పతనం గురించి. వారి వర్ధంతి మరియూ జయంతుల సందర్భంగా విద్యార్థుల చేత ర్యాలీలు నిర్వహించి వారి గొప్ప తనం. జీవిత చరిత్ర ను తెలియ జేస్తున్నరు. వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నతంగా జీవించాలని చాటుతున్నారు. తల్లిదండ్రులకు పేరు ప్రతష్ఠలు తెచ్చే విధంగా ఉండేలా వివిధ ప్రముఖులతో సమావేశాలు ఏర్పరుస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థి తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కోసం వైదిక్ యోగ పీట్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా క్లాసులు నిర్వహిస్తూ యోగా ద్వారా జరిగే సత్ ప్రయోజనాలు తెలుసుకునేలా వివరిస్తున్నారు.జలసాధన సమితి ఆధ్వర్యంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించే విధంగా ఉద్యమిస్తూ మా యొక్క జిల్లాలోని ఫ్లోరైడ్ మహమ్మారిని నిర్మూలించడానికి జలసాధన సమితిలో దుచర్ల సత్య నారాయణ తో పాటు. ముఖ్య కార్యానిర్వహణ వ్య



క్తిగా ఉండి ఫ్లోరైడ్ సమస్యను నిర్మూలించే విధంగా ప్రభుత్వ పెద్దలకు తెలియజేసీ అట్టి సమస్యను ప్రభుత్వ సహాయ సహకారంతో నిర్మూలించడంలో ప్రముఖ పాత్ర పోషించి ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మార్చడంలో తన వంతు కృషి చేశారు.ఎలక్షన్ వాచ్ కమిటీ కన్వీనర్ గా ఉండి ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా అవగాహన సదస్సులు ఎర్పాటు చేస్తు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియస్తు అదేవిధంగా ఎన్నికల సమయంలో ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమించి ప్రజలను ప్రలోభలకు గురిచేస్తు మద్యం డబ్బు మరియు ఇతర వాటినీ ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామాల్లో మహిళా సాదికత ద్వారా మహిళలపై జరిగే అఘాయిత్యాలు, వరకట్న వేధింపులు లైంగిక దాడులు బాల్యవివాహాలు ఏ విధంగా తిప్పి కొట్టాలో అనే విషయాలను తెలియజేస్తూ వారికి నేటి ప్రభుత్వం ఇచ్చే పలు పథకాల గురించి మరియు రాయితీల గురించి అవగాహన కల్పిస్తూ చైతన్యం చేస్తున్నారు. చట్టసభల్లో కలిగియున్న రిజర్వేషన్ల గురించి క్లుప్తంగా వివరిస్తూ రిజర్వేషన్ ఫలాలు అందుకునేలా అవగాహన కల్పిస్తున్నారు. లయన్స్ క్లబ్ మరియు ఫ్రెండ్స్ క్లబ్ అనే స్థానిక ఎన్జీ కళాశాల విద్యార్థుల ఆర్గెజేషన్ కు సలహాదారుడుగా ఉంటూ కరోనా సమయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారికి నిత్యవసర వస్తువులను మరియు మందులను అందజేశారు. అమ్మ నాన్న వృద్ధ ఆశ్రమంకు అడ్వైసర్‌గా ఉంటు అందులో ఉండే వృద్ధులకు చేయూతనిస్తూ వారికి నిత్యం అందుబాటులో ఉంటూ వారికి కావాల్సిన నిత్య అవసర వస్తువులను సమకూరుస్తు . అన్నపూర్ణ సేవా సమితి ద్వారా వారికి అందే విధంగా తోడ్పడ్డాను యువ సంఘర్షణ సమితి అనే స్వచ్ఛంద సేవ సంస్థకి అడ్వైజర్‌గా ఉంటూ వారి ఆధ్వ ర్యం లో విద్యార్థుల జీవితాలతో చెలగాడమాడుతున్న మద్యపానం మాద కద్రవ్యాలను చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండేలా విద్యార్థి దశలో జీవితంలో వచ్చే సమస్యలను తెలియజేస్తూ జీవితం పై వారికి అవగాహన కల్పిస్తూ ప్రతి విద్యార్థికి ఉన్నతమైన స్థితిలో ఉండేలా సహాయ సహకారాలు అందించాము. సమాజం కోసం నా వంతు కృషిగా నేను నిర్వహిస్తున్న బాధ్యతలను గుర్తించి ప్రభుత్వం నాకు వివిధ రకాల సేవ అవార్డులను అందించినందుకు సంతోషిస్తున్నాను.సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నందుకు డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రతిభ పురస్కారం అవార్డ్,

బెస్ట్ నేషనల్ ఇండియన్ (ఆర్‌టిఐ) యాక్టివిస్ట్ అవార్డులు, తెలంగాణ ఉద్యమ కారుల అవార్డ్‌తో సత్కరించారు. అదే విధంగా రాష్ట్రంలోనూ జిల్లా స్థాయిలో వివిధ సేవా సంఘాల ద్వారాపలు ప్రశంసా పత్రాలను పొందారు. ప్రతి నిత్యం ప్రజల మధ్య, ప్రజల కోసం కృషి చేస్తూ గల్లి నుంచి ఢిల్లీ వరకు అవగాహన కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్న డా .బొమ్మర బోయిన కేశవులు అందరికీ ఆదర్శ ప్రాయుడు.

## టిడిపి పూర్వ అభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి



చింతపల్లి, ఆగస్టు 13( మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ పూర్వ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు కసిరెడ్డి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) లో సాగర్ హైదరాబాద్ ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో తెదేపా జెండాను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు హైదరాబాదులో ఐటీ రంగాన్నీ స్థాపించి ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన ఘనత అతనికే దక్కిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేసీఆర్ కుటుంబ పరిపాలనకు చరమ గీతం పాడాల్సిన అవసర ముందన్నారు. ఈ కార్యక్రమంలో ₹దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి వస్కుల కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు యాచారం రవీందర్ గౌడ్, అమరేందర్ రెడ్డి,ఉప్పల రమేష్, సంతోష్,సీత సీతారాములు యాదవ్,కుకాడల శ్రీను,దొడ్డి శ్రీను, మల్లయ్య, యాదగిరి చారి, జీడియ్య ముదిరాజ్,పెద్దయ్య, నర్సింహ, లస్క ర్₹ జంగిర్,ముత్యాలు, యాదయ్య, ₹డా'విజయ్ కుమార్, లా లూ నాయక్, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజే ష్₹ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నత చదువులకు ఆసరాగా...

- ఆదివాసి జాతీయ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్



పెద్ద అడిశర్లపల్లి, ఆగస్టు 14, (మ నం న్యూస్): నల్లగొండ జిల్లా దేవర కొండ నియోజకవర్గంలోని పి.ఏ పల్లి మండలం అక్కం పల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి మద్దిమడుగు చంటి వరంగల్‌లో చదువుకుంటున్నాడు. చంటి చదువుకు ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ జాతీయ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ తెలవడంతో వెంటనే స్పందించి రూ. 20,000 ఆర్థిక సహాయం అందించారు.

## సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్,ఆగస్టు 13, (మనం న్యూస్): బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓగోడు గ్రామ సర్పంచ్ అబ్బగోని విజయలక్ష్మి శ్రీనివాస్ మరియు గ్రామా శాఖ అధ్యక్షుడు చిట్టిపాక సైదులు ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం ఓగోడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి 50 కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావా



లని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు శాతరాజు రమణ, కోనేటి యల్లమ్మ రాములు, చింత శేఖర్, చింతపల్లి జానయ్య మరియు చిట్టిపాక రాజు, ఆవుల శివరాజు యాదవ్, దాసరి లక్ష్మణ్, అక్కినపల్లి అనిల్, కోనేటి రాములు, చింత సిరయ్య, అక్కినపల్లి పిచ్చయ్య, చిట్టిపాక అంజయ్య, శ్రీనాధ్ ,బట్టు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు లోడే రమేష్, మార్కెట్ డైరెక్టర్ పల్లెబోయిన స్కైలాప్, బాషాపాక సతీష్, చెట్టుపల్లి అంజయ్య, చిట్టిపాక శ్రీనివాస్, చిట్టిపాక్ విజయ్ కుమార్, బోడ జ్యోతి,గద్దపాటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ప్రియులు అరెస్టు

- సరిహద్దుల్లో పట్టుబడిన గంజాయి



నాగార్జునసాగర్, ఆగస్టు 13, (మనం న్యూస్) : గంజాయితో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న ఘటన నందికొండ మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విజయపురి టౌన్ సిఐ కె.బిసన్న తెలిపి న సమాచారం ప్రకారం శనివారం సాయంత్రంపైలాన్ కాలనీ లోని అంతర్రాష్ట్ర సరిహద్దు తనిఖీ కేంద్రంలో వాహనాల తనిఖీలలో భాగంగా విజయపురి టౌన్ ఎస్ఐ ఎస్ సంపత్ గౌడ్, తమ పోలీసు సిబ్బంది జావేద్, కిరణ్‌లతో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో మాచర్ల నుంచి నాగార్జునసాగర్ వైపు హోండా ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి విచారణ చేయగా వారు షేక్ మీర్జా వలి (21), వృత్తి వెల్డర్, మరో వ్యక్తి షేక్ యసఫ్ (35), వృత్తి పెయింటర్ అని వీరి స్వస్థలం మిర్యాలగూడ అని తెలియచేయడం జరిగిందని, వీరికి గత కొంతకాలంగా గంజాయి తాగే అలవాటు ఉండటంతో శనివారం మాచర్లకు వెళ్లి అక్కడ బస్టాండ్ ఏరియా లో ఒక గుర్తు తెలియని వ్యక్తి దగ్గర 160 గ్రాముల గంజాయిని మూడు వేల రూపాయలకు కొనుగోలు చేసి దానిని వారి ద్విచక్ర వాహనం సీటు కింద పెట్టి తీసుకువెళుతున్న సమయంలో పట్టుకోవటం జరిగిందని తెలిపారు.వెంటనే ఎస్ఐ సంపత్ గౌడ్ వారి వద్ద గల గంజాయిని, బైక్ ని,మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈకేసు కు సంబంధించిన పూర్వాపర వివరాలను దర్యాప్తు చేపట్టి అరెస్టు చేయబడిన నేరస్తులను రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ తెలిపారు. గంజాయి నేరస్థులను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సు సంపత్ గౌడ్ ను, పోలీసు సిబ్బందిని సిఐ అభినందించారు. అదేవిధంగా యువత గంజాయికి బానిసై భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని, ఎవరైనా గంజాయి సేవించినా, రవాణా చేసినా అట్టి వారి సమాచారం పోలీస్ వారికి తెలియజేయాలని సీఐ విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో కొందరు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై తిరుగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అలాంటి వాహనాలను సీజ్ చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు.

## జాతీయ పతకాలతో బిజేపి

తిరుమలగిరి, ఆగస్టు 13, మనం న్యూస్: మండల కేంద్రంలో బాజాపా ఆధ్వర్యంలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆదివారం జాతీయ పతాకాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కర్యావర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య మాట్లడుతూ. దేశ స్వాతంత్ర్యం కొసం ప్రాణాలను ఆర్పించిన మహనీయులను స్మరించుకోవడం సంతోషమన్నారు. ప్రజలందరు ఆ మహనీయుల స్ఫూర్తితో ముందడగులు వేయాలని ప్రతి ఒక్కరు తమ ఇండ్ల పై జాతీయ జెండాను ఎగురవేయాలని కొరారు. ఈ ర్యాలీలో ఆ పార్టీ నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## మేరీ మట్టి మేరా దేశ్



త్రిపురారం, ఆగస్టు 13, (మనం న్యూస్) : త్రిపురారం మండలం మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం త్రిపురారం మండలం కోణతాలపల్లి గ్రామానికి చెందిన కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన మిట్ట శ్రీనివాస్ రెడ్డీ తల్లిదండ్రులను భారతీయ జనతా పార్టీ నాగార్జున సాగర్ నియోజక వర్గ ఇంఛార్జి కంకణాల నివేదిత రెడ్డి శాలువా తో సన్మానం చేశారు. అలాగే కీర్తి శేషులు మిట్ట శ్రీనివాస్ రెడ్డి విగ్రహనికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జిలు జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి నాయణరెడ్డి, పెద్దవూర మండల మహిళ మోర్చ అధ్యక్షురాలు చెన్నం గంగా త్రిపురారం మండల అధ్యక్షుడు నర్సింగ్ యాదగిరి గౌడ్, ప్ర ధాన కార్యదర్శి మేదరి సైదులు, కొణతాలపల్లి బూత్ అధ్యక్షులు సర్నాల నగేష్, ఝ మండల అధ్యక్షుడు కనకంటి గోవర్ధన్, కంపసాగర్ బూత్ అధ్యక్షులు అవిరెండ్ల జానయ్య, మట్టపల్లి యాదగిరి, శ్రీను, నర్సింగ్ సైదులు, మరియు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సాగర్‌లో పర్యాటకుల జల సందడి



నాగార్జునసాగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): శని, ఆదివారాలు రెండు రోజులు సెలవులు కావడంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరెందుకు ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో ఆదివారం పర్యాటకుల జల సందడి నెలకొంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్ అందాలను తిలకించడానికి వచ్చా రు. తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో హిల్కాలనీ విజయవిహార్ అతిథి గృహం వెనక ఉన్న లాంచీ స్టేషన నుంచి జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు వెళ్లెందుకు పర్యాటకులు ఆసక్తి కనబర్చారు. రెండు రోజులు సెలవులు, అందులో ఆదివారం కావడంతో విద్యార్థులు,పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడి మ్యూజియంలోని విశేషాలు, బుద్ధుని అవశేషాలు, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడినుంచి సాయంత్రం వేళలో ఎత్తిపోతల, బుద్ధవనం తదితర ప్రాంతాలను సందర్శించారు.

## దళిత జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరశురాములు



వేములపల్లి ఆగస్టు 13, (మనం న్యూస్): వేములపల్లి మండలంలో విలేకరులుగా పని చేస్తున్న దళిత జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరంగా వారిని శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రెమడాల పరశురాములు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడి హేయమైన చర్యని ఆయన ఖండించారు. ఇళ్ల స్థలాల కోసం వేములపల్లి, బుగ్గబాయిగూడెం శివారులో అద్దంకి నార్కట్పల్లి రహదారికి పక్కన గంగమ్మ గుడికి ఎదురుగా రాళ్లగుట్ట సర్వే నెంబర్ 652లో ఒక ఎకరం 20 గుంటల భూమిని ఎమ్మార్వోకేటాయించారు. ఇట్టి భూమిలో విలేకరులందరూ కలిసి తమ స్వంత ఖర్చులతో బాగు చేయించుకుంటుండగా యాదవ సోదరులు వారిపై దాడి చేసి కులం పేరుతో దూషించటం అప్రజాస్వామిక చర్య అన్నారు. సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు స్పందించి దళిత జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికైనా సిద్ధమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఉప్పలమ్మ తల్లి లైట్ మోటర్ యూనియన్ అధ్యక్షులుగా గంజి యాదగిరి



నల్గొండ, ఆగస్టు 13, (మనం న్యూస్): ఉప్పలమ్మ తల్లి లైట్ మోటర్ యూనియన్ అధ్యక్షుడు గంజి యాదగిరి ఎన్నికైనారు. గంజి యాదిగిరి 96 ఓట్లు రాగా 46 ఓట్ల మెజార్టీ వచ్చింది. ఈ సంద ర్భంగా యాదగిరి మాట్లాడుతూ తాను మూడోసారి ఉప్పలమ్మ తల్లి లైట్ మోటార్ వెహికల్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారని అన్నారు. ప్రైవే ట్ వాహనాల, ప్రైవేటు డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తన వం తుగా కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, మంచాల రాము,జహంగీర్, నారబోయిన రాజా శేఖర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## 16న ఆర్జీ-3 జీఎం ఆఫీస్ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి



రామగిరి, ఆగస్టు 13, మనం న్యూస్: నర్సరీ కార్మికులకు ఇతర విభాగాల కార్మికులకు ఇస్తున్న కనీస వేతనం బోనస్ పిఎఫ్ వైద్యం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 16వ తేదీన ఆర్జీ-3 జిఎం ఆఫీస్ ముందు జరుగు ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు నర్సరీ కార్మికులకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఆదివారం ఆర్జీ-3 నర్సరీలో సమావేశంలో సంఘం రాష్ట్రం ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా సుమారు 250 నర్సరీ కార్మికులు పనిచేసున్నారు. వీరికి అతి తక్కువగా 300 రూపాయలు రోజుకు అతి ఎక్కువగా 400 రూపాయలు రోజుకు మాత్రమే ఇస్తున్నారు మరియు పనికి గ్యారెంటీ లేదు ఇతర డిపార్ట్మెంట్లో కార్మికులకు ఇస్తున్నట్లుగా కనీస వేతనం బోనస్ పిఎఫ్ వైద్యం అమలు చేయుట లేదు వీటి గూర్చి పలు దఫాలుగా సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లడం మరియు ధర్నాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఈ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం నేటికి అమలుకు నోచుకోలేదు కాబట్టి తిరిగి ఎప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఈ కార్మికుల యొక్క హక్కులు సౌకర్యాలు అమలయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో పి.లక్ష్మి, రాజమ్మ, రాణి, జే.పద్మ, శివమ్మ, జి.లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## స్థానికుల విజ్ఞప్తి మేరకు రోడ్డు గుంతలు పూడ్చిన రామగిరి ఎస్సై



రామగిరి, ఆగస్టు 13, మనం న్యూస్: రామగిరి మండలం సెంటినరీకాలనీ పరిధిలోని తెలంగాణ చౌరస్తా నుండి రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం జెండా చౌరస్తా వరకు రోడ్డు చెడిపోగా స్థానికులు, షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు,సింగరేణి కార్మికులు, విజ్ఞప్తి మేరకు రోడ్ మరమత్తులు చేయించిన రామగిరి ఎస్సై కె.రవి ప్రసాద్, ఆదివారం తెలంగాణ చౌరస్తా వద్ద మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి మరమత్తులు నిర్వహించారు. అందుకు ఎస్సై కె.రవి ప్రసాద్‌కు కార్మికులు,వారి కుటుంబ సభ్యులు,షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారులకు క్రీడ స్ఫూర్తితో .. ముందుకు సాగాలి

- జీఎం సుధాకర్‌రావు



రామగిరి, ఆగస్టు 13, మనం న్యూస్: చిన్నారులు క్రీడ స్ఫూర్తితో ముందుకు సాగాలనీ ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అన్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో అండర్-14 క్రికెట్ క్రీడల పోటీలను ఆయన ప్రారంభించారు. చిన్నప్పటి నుండే క్రీడలపై అవగాహన పెంచేందుకు తల్లిదండ్రులు,గురువులు ప్రోత్సహించాలని ఆయన కోరారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం,శారీరక వ్యాయామం లభిస్తుందన్నారు. సెంటినరీకాలనీ అండర్-14,మంచిర్యాల గురు క్రికెట్ అకాడమీ టీంల మధ్య టీ 20-20 క్రికెట్ మ్యాచ్ జరిగింది. సెంటినరీకాలనీ అండర్-14 టీమ్ కెప్టెన్ గా పల్లె.సాక్షిత్‌రావు, ఆవెజ్, అఖిరనంద్, అనిరుధ్, ధనుష్, జాగృత్, అభిషేక్, ఆశిష్, ప్రీతం, సంప్రీత్, శ్రీహర్ష, మంచిర్యాల గురు క్రికెట్ అకాడమీ క్రీడాకారులు సాత్విక్ (కెప్టెన్), అర్జున్, విశ్వ, లక్ష్మణ్, శ్రీరామ్, శేర్వనంద్, వికాస్, రిషికేష్, అక్షిత్, లక్ష్మీరాజ్,తేజ పోటీలలో పాల్గొన్నారు. మంచిర్యాల జట్టు 20 ఓవర్లో 136/5,సెంటినరీకాలనీ జట్టు 15.4 ఓవర్లో పరుగులు కొట్టి విజేతగా నిలిచారు. మంచిర్యాల కోచ్ దుర్గ ప్రసాద్, పీవీరావు, తన్నీరు ప్రదీప్, రవి, అగ్గి నాగరాజు, గండి శ్రీనివాస్, సందేవేన కుమార్, తడక శ్రీనివాస్, జగ్గు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్



మెట్ పల్లి, ఆగస్టు 13. (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక 19వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత సత్యనారాయణ ఆదివారం జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లోని ప్రజలు వారి ఇండ్లపై ఆగస్టు 15వ తేదీన జాతీయ జెండాలు ఎగురవేయాలన్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత జెండాలు తీసి మడతతో ఇళ్లలో దాచుకోవాలని, ఎక్కడపడితే అక్కడ పారవేయద్దని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ముజీబ్, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రంగుల కల చెదిరింది..



- దయనీయ స్థితిలో అద్దకం కార్మికులు
- పాలిస్టర్ ప్రవేశంతో కార్మికుల అవస్థలు

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 13, (మనం న్యూస్): చేనేత రంగానికి అనుబంధంగా ఉన్న రంగుల అద్దకం పరిశ్రమ రానురాను కనుమరుగయ్యే ప్రమాదానికి లోనవుతోంది. కాటన్ ధరల్లో నిరంతరం కొనసాగుతోన్న హెచ్చుతగ్గుల నేపథ్యంలో పరిశ్రమల యజమానులు పాలిస్టర్ వైపు మొగ్గు చూపుతుండడంతో రంగుల అద్దకం జీవనా. దారంగా బతుకులీడుస్తోన్న అద్దకం కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. సిరిసిల్ల ప్రాంతంలో గతంలో 300కు పైగా కొనసాగిన అద్దకం రంగంలో దాదాపు ఆరు వందల మందికి పైగా కార్మికులు పని చేస్తూ కుటుంబాలను పోషించుకునే వారు. ప్రస్తుతం పాలిస్టర్ రంగ ప్రవేశంతో కాటన్ ఉత్పత్తి తగ్గిపోయిన నేపథ్యంలో రంగుల అద్దకం యూనిట్లు ఇరవై కూడా కొనసాగడం లేదు. దీంతో ఈ రంగం పైనే ఆధార పడి జీవనం సాగిస్తోన్న అద్దకం కార్మికుల బతుకులు అగమ్యగోచరంగా మారాయి. చేనేత వస్త్ర ఉత్పత్తికి పేరుగాంచిన సిరిసిల్లలో ఉన్న వస్త్ర పరిశ్రమలలో కాటన్ ఉత్పత్తి క్రమంగా తగ్గి, పాలిస్టర్ ఉత్పత్తి వెలుగులోకి వచ్చింది. కాటన్ కు పోటీ ఇచ్చి క్రమంగా పాలిస్టర్ వస్త్రమే సింహ భాగంగా ఉత్పత్తి అవుతూవస్తుంది. కాటన్ బట్ట ఉత్పత్తుల ఆధారంగా అద్దకం పరిశ్రమ తీవ్ర ఇబ్బందుల మధ్య కొనసాగుతుంది. మరోవైపు పని భారం ఎక్కువగా, తక్కువ వేతనాల మధ్య రసాయ నాలతో కుస్తీ పడుతూ అద్దకం కార్మికులు దయనీయమైన పరిస్థితిలో జీవనం సాగిస్తున్నారు. సిరిసిల్ల కేంద్రంగా వస్త్రోత్పత్తి రంగంలో దాదాపు పదివేల మంది కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా, ఉపాధి పొందు తున్నారు. వీరిలో ప్రభుత్వ గుర్తింపు లేక, చాలీచాలని కూలీలతో కష్టప డుతున్న అద్దకం కార్మికులు ఉన్నారు. సిరిసిల్ల చుట్టుపక్కల గ్రామాల కార్మికులతో పాటు పొరుగున ఉండే మెదక్, నిజామాబాద్ జిల్లాలోని వ్యవసాయ కూలీలు కూడా పనులు లేక సిరిసిల్ల అద్దకం పరిశ్రమలో పని చేస్తున్నారు. సిరిసిల్లలో 40వేల మరమగ్గాలుండగా, ఇందులో నాలుగు సంవత్సరాల క్రితం వరకు 15 వేలకు పైగా మరమగ్గాలపైన కాటన్ ఉత్పత్తి జరిగేది. ఆ సమయంలో 300కు పైగా డయింగ్ యూనిట్లలో అద్దకం పని జరిగేది. తరచూ కాటన్ ధరలు హెచ్చుతగ్గులు కావడంతో పని కూడా కష్టతరంగా మారింది. దీంతో పవర్ లూమ్ యజమానులు కాటన్ నుంచి పాలిస్టర్ వస్త్రం ఉత్పత్తి వైపు మళ్లారు. ప్రస్తుతం 36వేల వరకు మరమగ్గాలపై పాలిస్టర్ ఉత్పత్తి జరిగితే, వెయ్యి మగ్గాలపై కూడా కాటన్ వస్త్రం ఉత్పత్తి చేయడం లేదు.

### కుదేలైన వస్త్ర పరిశ్రమ

కాటన్ ఉత్పత్తిపై ప్రభావంతో యూనిట్లు దెబ్బతీసేలా చేసింది. ప్రస్తుతం 20 నుంచి 25 యూనిట్లలో మాత్రమే అద్దకం జరుగుతుంది. గతంలో ప్రతిరోజు 3 లక్షల మీటర్ల వరకు అద్దకం జరిగే వస్త్రం ప్రస్తుతం లక్షలోపు పడిపోయింది. 20 నెంబర్ నుంచి 34 నెంబర్ వరకు గల ధారాలతో తయారైన కాటన్ వస్త్రాన్ని వివిధ రంగుల్లో అద్ది, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సాకు సరఫరా చేసేవారు. గతంలో సిరిసిల్ల అద్దకం వస్త్ర పరిశ్రమ కుటీర పరిశ్రమగా ప్రభుత్వం గుర్తించి, కొన్ని రాయితీలను కల్పించింది. అదే సమయంలో ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, గుజరాత్ రాష్ట్రంలోని అద్దకం పరిశ్రమలకు రాయితీలు లేక పోవడంతో, అక్కడి పరిశ్రమలు కాటన్ వస్త్రం తయారీపై ఆసక్తి చూపలేదు. సిరిసిల్ల పరిశ్రమపై దక్షిణాది రాష్ట్రాలు ఆధారపడ్డాయి. కార్మికులకు ఉపాధి కూడా లభించింది. రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం అద్దకం పరిశ్రమకు అన్ని రాష్ట్రాల్లో కుటీర పరిశ్రమ గాని గుర్తించింది. దీంతో తమిళనాడులోని సేలం ప్రాంతాలు రాజస్థా న్లోని చాలా హెక్టార్లలో ఆధునిక యూనిట్లు ఏర్పడ్డాయి. దీంతో సిరిసిల్ల అద్దకం పరిశ్రమకు పోటీ ఏర్పడింది. సిరిసిల్లలో ఇప్పటికీ పరిజ్ఞానాన్ని



వినియోగిస్తున్నారు. దీంతో రోజురోజుకు పరిశ్రమకు కష్టాలు తప్పడం లేదు. అధికం పరిశ్రమలో పనిచేసే కార్మికుడు ఉదయం 6 గంటల వరకే డయింగ్ యూనిటుకు చేరుకో వాల్సి ఉంటుంది. తమ శక్తి కొలది ఎన్ని మీటర్లు బట్టను అధికారులు అందాలు వేసుకుని, కార్మికులు గ్రూపుగా ఏర్పడి, పని మొదలుపెడతారు. రంగులు కలుపుకోవడం నుంచి, బట్టలు ఊరు చివరకు తీసుకెళ్లి, ఆరవేసి, తిరిగి యజమానికి అప్పగించే వరకు పని చేయాల్సిందే. ఉదయం 6 గంటలకు వచ్చిన కార్మికులు ఇంటికి వెళ్లేసరికి తొమ్మిది అవుతుంది. ఇంత కష్టపడితే ప్రతి కార్మికుడికి నెలకు ఎనిమిది నుంచి పది వేల రూపాయల వరకు కూలీ లభిస్తుంది. ఈ రంగంలో పనిచేసే కార్మికులకు ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువగానే ఉంటాయి. అద్దకం పరిశ్రమలో పనిచేసే కార్మికుడు నీళ్లలో ఉండడమే కాకుండా ప్రాణాంతకరమైన రసాయనాల మధ్య గడపాల్సి ఉంటుంది. ఇప్పుడు ఆ పని కూడా లేకపోవడంతో ఉపాధి దెబ్బతిని వేరే పనులకు వెళుతున్నారు.



### కాటన్ వస్త్ర ఉత్పత్తిని ప్రోత్సహించాలి : కాటిపాముల దామోదర్, సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు

కాటన్ వస్త్ర ఉత్పత్తిని ప్రోత్సహించాలని సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు కాటిపాముల దామోదర్ ప్రభుత్వాన్ని కోరారు. బతుకమ్మ చీరలతో సహా కాటన్ సంబంధిత వస్త్రాలను ఆర్డర్ ఇవ్వాలని, గతంలో ఉన్న పూర్వవైభవం వచ్చేలా మార్కెట్ కల్పించాలని, ప్రభుత్వమే ఆర్డర్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

# మానేరులో రాష్ట్రస్థాయి జూడో పోటీలు

- 380 మంది క్రీడాకారులు, 50 మంది రెఫరీలు రాక
- 19, 20 తేదీల్లో జరుగనున్న పోటీలు
- జూడో సంఘం ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి



కరీంనగర్, ఆగస్టు 13, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో 8వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్స్ జూడో పురుషుల, మహిళల చాంపియన్ షిప్ పోటీలను ఈ నెల 19, 20 తేదీల్లో రెండు రోజుల పాటు అట్టహాసంగా మానేరు విద్యాసంస్థల అధినేత, రాష్ట్ర జూడో సంఘం ఉపాధ్యక్షులు కడారి అనంతరెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ మంకమ్మతోటలోని సాయి మానేరు పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆత్మస్థైర్యానికి, ఆత్మవిశ్వాసానికి జూడో క్రీడ పెట్టింది పేర్కొన్నారు. జూడోలో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు పదికి పైగా రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించగా ఒక సారి 64వ జాతీయ స్థాయి పాఠశాలల అండర్ 17 జూడో పోటీలను అట్టహాసంగా నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏకైక జూడో అకాడమీ కేవలం మానేరులో ఉంది. 38 సంవత్సరాల విద్యారంగంలో మానేరులో పిల్లలకు విద్యతో పాటు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడలపై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయి పోటీలను పాఠశాలలోనే ఘనంగా నిర్వహిస్తు పిల్లలకు క్రీడలపై ఆసక్తిని పెంపొందిస్తున్నామన్నారు. రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరుగనున్న ఈ పోటీలకు తెలంగాణ వ్యాప్తంగా సుమారు 380 మంది క్రీడాకారులు 50 మంది కోచ్లు, మేనేజర్లు, రెఫరీలు హాజరుకానున్నట్లు తెలిపారు. పాల్గొనే క్రీడాకారులందరికి ఉచిత, భోజన వసతి సౌకర్యాన్ని మానేరు విద్యా సంస్థలు కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ జట్లకు ఎంపిక చేయనున్నట్లు, బంగారు పతకం సాధించిన క్రీడాకారులను ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు న్యూ ఢిల్లీలోని కేడీ జాదవ్ ఇండోర్ స్టేడియంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజవీరు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా క్రీడలకు పెట్టిందిపేరన్నారు. జూడో పోటీలంటేనే తెలంగాణ లో కేవలం కరీంనగర్ జిల్లా అని అందులో మానేరు విద్యాసంస్థలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లాకు చెందిన జూడో క్రీడాకారులు జాతీయ స్థాయి లో పతకాలు సాధించడం సంతోషకరమైన విషయ మన్నారు. జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జిల్లా క్రీడా శాఖ తరుపున సహాయ సహకారాలు అందిస్తామ న్నారు. ఈ సమావేశంలో జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, జూడో సంఘం బాధ్యులు ఎల్వీ రమణ, సిలివేరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

- డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి



తిమ్మాపూర్, ఆగస్టు 13, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం ఇస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా వివిధ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేడు నిరుద్యోగ యువత కు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుపతి హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగ నియామక పరీక్ష ఎప్పుడు నిర్వహించాలని కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఐఏఎస్ అధికారులు ఆయన ఒకేరోజు ఉద్యోగ నియామక పరీక్షలు నిర్వహించకుండా వేరువేరుగా నిర్వహించి యువతకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఉద్యోగ నియామక పరీక్షలు ఒకే సారి మూడు నాలుగు ఉద్యోగ నియామక పరీక్షలు నిర్వహించడం వల్ల గందరగోళానికి గురై యువత నిరాశకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్ప నియామక పరీక్ష ఎలా నిర్వహించాలో అర్థం కావడంలో ప్రభుత్వానికి యువత పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుం దని ఆయన అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ లక్ష 16 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తూ నేడు నిరుద్యోగ యువతకు ఓటు బ్యాంకింగ్ కు ఉప యోగిస్తున్నారు తప్ప ఉపాధి అవకాశాలు కల్పించ డంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉద్యోగాలు వస్తాయని పట్టణాలలో లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకొని తీరా సమయానికి ఉద్యోగ నియామక పరీక్ష వేరువేరుగా నిర్వహించకుండా ఉద్యోగాలు భర్తీ చేయ కుండా నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుం దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో ఇప్పటివరకు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో వివిధ శాఖలు ఖాళీగా ఉన్న ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తా మని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమా వేశానికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి శంకర్. డివైఎఫ్ఐ నాయ కులు నంగునూరు రాజు నంగులూరి రాకేష్ మాతంగి బాబు మాతంగి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సుల్తానాబాద్,ఆగస్టు 13 మనం న్యూస్ : పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గులాబి గూటిలో చేరారు. వీరిలో అసంపల్లి సంపత్, దామెర రాము, గుర్రం నరేష్,శీలం సతీష్, నిఖిల్, అనుదీప్, నవీన్, విగ్నేష్, హరీష్, సతీష్‌లకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజ మల్లయ్య, ఎంపిటిసి శీలం శంకర్, సర్పంచ్ అరుణజ్యోతి పెద్దన్న, ఉపసర్పంచ్ నిర్మల రాజారాం, కో ఆప్షన్ గౌసుద్దీన్, గ్రామశాఖ అధ్యక్షుడు రమణ, యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్, దేవేందర్, కృష్ణ, సంపత్, మానుపాటి సంపత్, అజీమ్, మల్లిఖార్జున్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు పోరాటం



పెద్దపల్లి, ఆగస్టు 13, (మనం ప్రతినిధి): మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు పోరాటం చేస్తామని రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తంరావు తెలిపారు.పెద్దపల్లి కమాన్ వద్ద తూముల మనోహర్ నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని సంఘం సభ్యులకు సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసెటివ్వ కుమార్ పటేల్, సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు అమిరిశెట్టి రామస్వామిపటేల్, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసీ సంఘం నాయకులు ఆకుల వివేక్ పటేల్,కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాస్‌పటేల్, నాయకులు వయిద శ్రీనివాస్‌పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకోవాలి

- ఖుత్‌బొద్దీన్ పాషా



మెట్‌పల్లి, ఆగస్టు 13, (మనం న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని మెట్‌పల్లి మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియా అధ్యక్షులు ఖుత్‌బొద్దీన్ పాషా పట్టణ ప్రజలతో పాటు డివిజన్ ప్రజలందరిని కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం రావడానికి ఎందరో ప్రాణత్యాగాలు చేసిన మహానుభావులను స్మరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆగస్టు 15న జాతీయ జెండాను ప్రతి ఇంటిపైన ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామియా కమిటీ ఉపాధ్యక్షులు షేక్ సాదక్ హుస్సేన్, ఫారుక్ అలీ, మీర్జా బేగ్, మహమ్మద్ షకీల్, మహమ్మద్ సమియోద్దీన్, జనరల్ సెక్రటరీలు మహమ్మద్ అజరుద్దీన్, మహమ్మద్ అఫ్రోజ్, సెక్రెటరీ అబ్దుల్ నయీమ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ వైద్యుల ఔదార్యం

- తోటి ఆర్ఎంపి కుటుంబానికి ఆర్థిక సాయం

హుజురాబాద్ రూరల్, ఆగస్టు 13 (మనం న్యూస్): అనారోగ్యంతో మృతి చెందిన తోటి ఆర్ఎంపి వైద్యుడి కుటుంబానికి ఆర్ఎంపి వైద్యులు ఆర్థిక సాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. హుజూరాబాద్ పట్టణానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు ముషం రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మండల ఆర్ఎంపి వైద్యుల సంఘం సభ్యులు ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు మాధవరెడ్డి, మండల అధ్యక్షులు పంజాల తిరుపతిగౌడ్, కార్యదర్శి సొల్లు మహేందర్. కోశాధికారి సదా నందం, గుగ్గిళ్ల మహేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి కరుణించి సమృద్ధిగా వర్షాలు పడేలా చూడాలి



- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి
  గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, ఆగస్టు 13, మనం ప్రతినిధి: ప్రకృతి కరుణించి సకాలంలో వర్షాలు సమృద్ధిగా పడాల ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గుంట కండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఊర ముత్యాలమ్మ బోనాల వేడుకలో మంత్రి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ప్రజలపై ఉండాలని, ఆమె దీవేనలతో సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.



రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని సంస్క ృతి సాంప్రదాయాలను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి కరుణతో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీని





వాస్‌గౌడ్, కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఊర ముత్యాలమ్మను దర్శించుకున్న నాయకులు పట్టణంలోని ఊర ముత్యాలమ్మ బోనాల ఆదివారం నిర్వహించిన వేడుకలో జిల్లాలోని పలు పార్టీల నాయకులు, ప్రముఖులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, బిజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్, అరుణ్‌రావులు, వివిధ పార్టీల నాయుకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## హుజూర్‌నగర్‌లో గృహలక్ష్మీ పథకానికి వచ్చిన దరఖాస్తులు 14612




హుజూర్‌నగర్, ఆగస్టు 13, మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం ద్వారా సొంతస్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే వారికి రూ. 3లక్షల రూపాయలు సహాయం అందించే కార్యక్రమం చేపట్టింది. ఈనెల 9-12 నుండి దరఖాస్తులు స్వీకరించగా హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలతో పాటు మండలాల నుండి లబ్ధిదారులు గృహలక్ష్మీ పథకానికి 14612మంది దరఖాస్తులు చేసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలో 1038, హుజూర్‌నగర్ మండలంలో1010, గరిడేపల్లి మండలంలో 2956, నేరేడుచర్ల మండలంలో 1460, నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలో 741, పాలకీడు మండలంలో 1602, మఠంపల్లి మండలంలో 2567, మేళ్ళచెర్వు మండలంలో 1741, చింతలపాలెం మండలంలో 1497 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్లు, మండల తహాశీల్దార్లు తెలిపారు. గృహలక్ష్మీ పథకం క్రింద ప్రతి నియోజకవర్గానికి 3000ఇండ్లు కేటాయించినట్లు ప్రభుత్వ ప్రకటించగా లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు. వచ్చే నెల లబ్ధిదారులను ప్రకటించి 3విడతలలో గృహలక్ష్మీ పథకం క్రింద ఎంపికైన లబ్ధిదారులకు లబ్ధిదారల ఎకౌంట్‌లలో డబ్బులు జమ చేయనున్నారు.

## కాంగ్రెస్ పార్టీ నా కుటుంబం.. కార్యకర్తలే నా బలం

- డీసీసీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



గోదావరిఖని, ఆగస్టు 13 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ తన కుటుంబం.. కార్యకర్తలే తన బలయని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వ్యాఖ్యానించారు. ఆదివారం పాలకుర్తి మండలంలోని బుగ్గ రామస్వామి ఆలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రామగుండం నియోజకవర్గంలోని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 25 సంవత్సరాల నుండి తనపై ప్రేమాభి మానాలు చూపిస్తున్న ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. రాబోయే ఎన్నికల్లో రామగుండం శాసన సభ్యునిగా గెలిపిస్తే అభివృద్ధిలో కుంటు పడిన రామగుండం నియోజకవర్గ ప్రాంతాన్ని, ప్రతి గ్రామాన్ని, ప్రతి మండలాన్ని, ప్రతి వార్డు, ప్రతి డివిజన్, ప్రతి ఊరును అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. మండల ఇంచార్జి ముక్కెర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాములలో బోనాలు



తిరుమలగిరి, ఆగస్టు 13, (మనం న్యూస్): మండలంలోని తాటిపాముల గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి ఆదివారం ప్రజలు ఘనంగా బోనాలు సమర్పించారు. ముందుగా డప్పు చప్పులతో పలహారం శ్రీఆంజనేయస్వామి ఆలయం, ముత్యాలమ్మ ఆలయం చుట్టూ తిప్పారు. హలోహర బండ్లను గ్రామ ప్రజలు గుంపులు, గుంపులుగా తిలకించారు.

# కోదాడకే తలమానికం ఎర్రవరం గ్రామం

- దూలగుట్టపై స్వయంభుగా వెలిసిన బాల ఉగ్ర నరసింహ స్వామి
- దాతల సహకారం ఎంతో అవసరం: డాక్టర్ అంజి యాదవ్



కోదాడ, ఆగస్టు 13, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా మారిన ఎర్రవరం గ్రామం ఎర్రవరం దూలగుట్టపై స్వయంభుగా వెలిసిన బాల ఉగ్ర నరసింహ స్వామి ఈ దేవాలయానికి దాతల సహకారం ఎంతో అవసరం అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. ఆదివారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా కోదాడ మండల పరిధిలోని కూచిపూడి తండ, కూచిపూడి గణపవరం ఎర్రవరం రామలక్ష్మి పురం బిక్య తండ గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్. అనంతరం ఎర్రవరంలో స్వయంభుగా వెలసిన బాల ఉగ్ర నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల నుంచి ఎర్రవరం గ్రామానికి పోటెత్తుతున్న భక్తులు ఈ దేవాలయ కమిటీ సభ్యులు సహకారంతో వారికి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు కానీ వారి వల్ల కావడం లేదు కావున ఆ దేవాలయానికి దాతలు సహకారం ఎంతో అవసరం ఉందని అన్నారు. ఇక్కడకు వస్తున్న భక్తులకు ఉండటానికి సరైన వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు కావున భక్తులకు తక్షణ అవసరాలు కు సంబంధించిన వాటిని ఏర్పాటు చేయాలి భక్తులకు ఉండటానికి షెడ్లు మహిళలకు వికలాంగులకు ప్రత్యేక దర్శనాన్ని కల్పించాలి గుట్ట పైకి ఎక్కటానికి సరైన రోడ్డు లేక భక్తులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి సౌకర్యాలు అన్ని మంచిగా ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా వెడల్పు రోడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని, వీరయ్య, వెంకటేశ్వర్లు, పుల్లారావు, నాగేశ్వరరావు మధుబాబు, తోట కమలాకర్, వెంకటేష్ బాబు, జానకి రాములు, శంకర్, నవీన్, కతిమాల వెంకన్న, చంద్రకళ, గౌతమి, కళావతి మాలోవత్ బాలు, అయ్యప్ప, అప్పారావు, ఎలుగూరి సైదులు గౌడ్ బాణావత్ రాజా, సాయి, సంతోష్ , గోపి, చిన్న బుజ్జి, స్రవంతి, బాలి లక్ష్మి, సునీత, రమణి, నవీన్, అభినవ్, పవన్, నందు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలన్నదే కేసీఆర్ లక్ష్యం



నడిగూడెం, ఆగస్టు 13, (మనం న్యూస్): తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడ్డాక ప్రజలకు వైద్యస ఏవలు అందుబాటులో తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద ఇటీవల మండలకు కేటాయించిన నూతనంగా 108 అంబులెన్స్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేయడమే నిదర్శనం అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రజల భాగస్వామ్యం పెరిగిందన్నారు. మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా వైద్య సిబ్బంది 24గంటల అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతిబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్,పీఏసీఎస్ ఛైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, దేవబత్తిని సురేష్, ప్రసాద్, పాలడుగు ప్రసాద్, సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, వీరస్వామి, నాయకులు వెంకన్న, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, పుల్లయ్య, జలీల్ అహ్మద్, బోనగిరి ఉపేందర్, గంగరాజు, వీరబాబు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ సేవలు మరింతగా విస్తరించాలి

- సిఐ నాగరాజు రెడ్డి




దమ్మపేట, ఆగస్టు 13, (మనం న్యూస్): రాష్ట్రంలోని తెలంగాణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో విస్తరించి ఉన్న రోటరీక్లబ్లలు తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిందిగా రెండు రాష్ట్రాల రోటరీ గవర్నర్ డా. బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రోటరీక్లబ్ ఆఫ్ రివర్సడ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో రోటరీక్లబ్లు చేసిన సేవలు, పథకాల ప్రచారం చేపట్టడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ సి. నాగరాజురెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజురెడ్డి మాట్లాడుతూ రోటరీ సేవలు అభినందనీ యమని, అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, మరింతగా విస్త రించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పాఠశాలల్లో బాలికలకు మరుగు దొడ్లు, త్రాగునీరు, చేతులు శుభ్రపరచుకునే బేషిన్ల ఏర్పాటు, బాలికలకు సైకిళ్ళ పంపిణీతో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల డయాలసిస్ సెంటర్లు, వైద్య శిబిరాల నిర్వహణ చేపడుతున్నారని కొనియాడారు. అలాగే రోటరీక్లబ్ల ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. నేరాలను అరికట్టేందుకు, ట్రాఫిక్ నిబంధనలను నియంత్ర ణకు, మత్తు పదార్థాల నిర్మూలనకు, న్యాయ సేవా సదస్సు తదితర అవ గాహనా కార్యక్రమాలను. రోటరీక్లబ్ ద్వారా విస్తృతంగా చేపట్టి సమాజం లోని ముఖ్యంగా యువకులను చైతన్య పరచాలని సిఐ నాగరాజు రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ ర్యాలీలో రోటరీ సభ్యులు: డా. రమేష్ బాబు, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూక్యా : శ్రీనివాస్, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ కామేశ్వరరావు, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కొప్పుల మురళి, కోమటిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రోటరీ సభ్యులు గంజి సంపత్, మంగళగిరి హనుమంతరావు,గుండె రామారావు, ధారా రాము, వైఎన్ రెడ్డి, దేవంగి రామచంద్రరావు, ఐతంరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్రస్తాన్ హద్దురాళ్లను ధ్వంసం చేసిన శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలి

- ఆందోళనకు దిగిన కాశవాడ ప్రజలు

చిగురుమామిడి, ఆగస్టు 13, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ పరిధిలోని కాశతుర్కా కాలనీ ముస్లింలకు సంబంధించిన కబ్రస్తాన్ స్థలాన్ని కబ్జా చేసి బెదిరింపులకు దిగుతున్న శ్రీనివాస్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని కాశతుర్క కాలనీవాసులు ఆదివారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గ్రామ శివారులోని 310/సి లోఉన్న కబ్రస్తాన్ 13 గుంటల స్థలంలో దాదాపు 70సంవత్సరాలుగా తమంతా కబ్రస్తానుకు వాడుకుంటున్నట్లు చెప్పారు. శ్రీనివాస్ అనే రైతు కబ్రస్తాన్ స్థలంలో ఉన్న హద్దురాల్లను తొలగించి, పెద్ద ఖనిలను ధ్వంసం చేసి, పురాతన కాలం నుండి ఉన్న గోరీలను ధ్వంసం చేసి తమకు తీవ్ర నష్టం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇలాగే చేస్తే శ్రీనివాస్‌పై పోలీస్‌లు విచారణ చేసి కేసులు నమోదు చేశారని, అయినా వినకుండా మరోసారి ఇలా చేయడం బాధాకరమన్నారు. చాలా పేదరికంలో ఉన్న తమకు గ్రామ సర్పంచ్, ఉన్నత అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి ఎస్‌కె.ఖాసీం, వార్డు సభ్యుడు ఎండి.ఖాసీం, ఎస్‌కె.హిమామ్, కరీం, నూర్ మహమ్మద్, కమాల్, అఫ్సర్, కమలోద్దీన్, సర్దర్, కమల్, నూర్ మహ్మద్, ఇమామే సాబ్, చాంద్ పాషా, హిమమ్ సాబ్, ఎండి.హుస్సేన్, రిజవాన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖని కూరగాయల మార్కెట్‌లో సోమారపు పర్యటన



గోదావరిఖని, ఆగస్టు 13, (మనం న్యూస్): మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు సోమారపు సత్యనారాయణ ఆదివారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పర్యటించారు. హోల్ సేల్, రిటైల్ షాపు యజమానులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్న కాలంలో కూరగాయల మార్కెట్ తో పాటు మటన్, చికెన్, ఫిష్, తదితర మార్కెట్ లను ఒకే దగ్గర ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రజలకు, వ్యాపారస్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా మార్కెట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పుడున్న మున్సిపల్ అధికారులు, ప్రభుత్వం ఏమి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూరగాయల మార్కెట్ అభివృద్ధికి బడ్జెట్ కేటాయించానని, అప్పుడున్న మేయర్ సహకరించక పోవడంతో మార్కెటు అభివృద్ధి జరగలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మోడల్ మార్కెట్‌గా అభివృద్ధి చేసి అందరికీ న్యాయం చేస్తానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిడుగు కృష్ణ, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, మార్కెట్ సంఘం అధ్యక్షులు దొండ మల్లేష్, చికెన్ మార్కెట్ అధ్యక్షులు రవికుమార్, దుబాసి లలిత మల్లేష్, కోదాటి ప్రవీణ్, రాచకొండ కోటేశ్వర్, దాసరి శ్రీనివాస్ గౌడ్, తోకల అనురాగ్, పత్తి సంజీవ్, మిట్టపల్లి సతీష్, కర్రావుల డేవిడ్ రాజు, జనగామ రాయలింగం, బద్రి దేవేందర్, సునీల్ పాల్గొన్నారు.

## కరాటేలో మరింత ప్రతిభ చాటాలి

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, ఆగస్టు 13, (మనం న్యూస్): విద్యార్థులు కరాటేలో మరింత ప్రతిభ చాటి ఉన్నతంగా ఎదగాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించిన కెజివిబి విద్యార్థులను ఆదివారం ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కరాటేలో మరింత పతకాలు సాధించి ఈ ప్రాంతానికి కీర్తి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాగంటి శంకర్, నాయకులు మేడి సదయ్య, కరాటే మాస్టర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతం

- ఎమ్మెల్యే ఈటల రాజేందర్



జమ్మికుంట, ఆగస్టు 13, (మనం న్యూస్): విదేశీ పాలన కింద నలిగిన భారతీయుల అలుపెరుగని ఉద్యమాలు, అమరుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్రం సిద్ధించిందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' ఉత్సవాల్లో భాగంగా ఆదివారం హుజూరాబాద్ అంబేడ్కర్ చౌరస్తా నుంచి జమ్మికుంట గాంధీ చౌరస్తా వరకు బైక్ ర్యాలీని బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజగురు లాంటి భరతమాత బిడ్డలు దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబం ఎక్కారన్నారు. 75 వసంతాల స్వేచ్ఛను అనుభవించిన ఈ దేశం, ఆనాటి అమరత్వాన్ని అమరవీరుల త్యాగాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఆస్తులు, అంతస్తులు ఉండొచ్చు పోవచ్చు కానీ దేశం యొక్క గౌరవం స్వేచ్ఛ కాపాడుకోవాల్సిన కర్తవ్యం మనందరి మీద ఉందన్నారు. భారత మాత ముద్దుబిడ్డలుగా అమరులైన వారం దరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, నాయకులు సంపెల్లి సంపత్, శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, ఆకుల రాజేందర్, పొనగంటి శంకరయ్య పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులు వైద్య వృత్తి గౌరవాన్ని కాపాడాలి

నడిగూడెం, ఆగస్టు13(మనం న్యూస్): గ్రామీణ వైద్యులు వైద్య వృత్తిని కొనసాగిస్తున్న గ్రామీణ వైద్యులు వైద్య వృత్తి గౌరవాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్‌హాల్ నందు గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు ఎ. శ్రీరాములు అధ్యక్షతన గ్రామీణ వైద్యుల సమావేశం నిర్వహించారు. సమావేశనందు ఇటీవల నూతనంగా ఎన్నుకున్న గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.ముఖ్య అతిథిగా ఖమ్మం కార్తికేయ హాస్పిట్ డాక్టర్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ తమ వైద్యశాల నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని గ్రామీణ వైద్యులు ఉపయోగించుకోవాలని కోరారు. ఇటీవల మృతి చెందిన ప్రముఖ కాళాకారుడు ప్రజా యుద్ధ నౌక గద్దరుకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన మండల కమిటీ ఉపాధ్యాక్షులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి సైదులు, కోశాధికారి వి. సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గురుస్వామి, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## ధన్యజీవి వనమా సత్యం

- పార్టీకి అతని సేవలు చిరస్మరణీయం



ఏన్కూరు, ఆగస్ట్ 13, (మనం న్యూస్): సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు వనమా సత్యం 15వ వర్ధంతిని మండల పరిధిలోని ఆరి కాయలపాడు గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆయన స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. సీనియర్ నాయకులు రేళ్ళ సుబ్బయ్య జెండాను ఎగుర వేశారు. అనంతరం జరిగిన సభలో సీపీఐ మండల కార్యదర్శి జాగర్ల మూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ వనమా సత్యం అమరజీవి అని, తను నమ్మిన సిద్ధాంతం కోసం పాటుపడ్డాడని, పార్టీని గ్రామం లో బలోపేతం చేయడానికి కృషి చేశాడని, అతను భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ అతని ఆశయాలను ముందుకు తీసుకెళ్దా మన్నారు. పార్టీని ఈ గ్రామంలో ముందుకు నడిపించడమే అతనికి చ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరనేని వీరభద్రం, గ్రామ కార్యదర్శి గారపాటి రాఘవులు, నాయకులు సత్యం రెడ్డి, మీరా, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బోదకాలు టాబ్లెట్లు పంపిణీని తనిఖీ చేసిన డబ్ల్యూహెచ్వో బృందం



మధిర, ఆగస్ట్ 13, (మనం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా మండలంలో ఇంటింటికి తిరిగి బోధ వ్యాధి మాత్రలు మ్రింగించే కార్యక్రమంను పిహెచ్సి వైద్యులు డా పృథ్వీ ద్వారా డబ్ల్యూహెచ్వో బృందం డా రాజేంద్ర కుమార్ సింగ్, మడుపల్లి ఎస్సి కాలనీలో జరుగుతున్న టాబ్లెట్ పంపిణీ కార్యక్రమాన్ని సందర్శించి ఫీల్ పారా మెడికల్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ పదిరోజులు ఇంటి కి ఇంటికి తిరుగుతూ ఎవరు మిగిలి పోకుండా అందరూ టాబ్లెట్‌లు మ్రింగె విధంగా పూర్తి చేయాలి అని వివరించారు.ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది లంకా కొండ య్య ఎఎన్ఎమ్ లు లీలా, సునీలా, హెచ్ఎ నాగేశ్వరావు ,ఆశ వర్క్ లు అంజమ్మ ,నిర్మల సునీత,అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సింగరేణియన్ కార్మికులకు పంద్రాగస్టు వేడుకలలో సన్మానం



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 13, (మనం ప్రతినిధి) : 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఉత్తమ సింగరేణియన్ గా భూక్యా సక్రు, ఈ.పి. ఆపరేటర్, జేవిఆర్ ఓసి మరియు ఉత్తమ కార్మికులుగా బడిస శివరాం, ఫోర్మేన్, పద్మావతిఖని, గుండా వెంకట రావు, కన్వేయర్ ఆపరేటర్, పద్మావతిఖని, దాట్ల నెహ్రూ రాజు, ఈపి ఆపరేటర్, గౌతంఖని ఓసి, గడ్డం నర్సింగ రావు, ఈపి ఎలక్ట్రీషియన్, గౌతంఖని ఓసి, తీగల క్రాంతి కుమార్, ఈపి ఆపరేటర్, జేవిఆర్ ఓసి, బానాల వెంకటేశ్వర్లు, ఫోర్మేన్ ఇంచార్జ్ (ఎలక్ట్రికల్) జేవిఆర్ ఓసి, సంద్రి శ్రీనివాస్, హెడ్ ఓవర్ మన్, కిస్తారం ఓసి, ఐనవెల్లి శ్రీనివాస రావు, ఫిట్టర్, కిస్తారం ఓసి, ఎన్. నాగేందర్ రావు, ఎలక్ట్రీషియన్, జేవిఆర్ సిహెచ్పి ఎంపిక చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. వీరిలో ఉత్తమ సింగరేణియన్ గా ఎంపికైన భూక్యా సక్రు, ఈ.పి. ఆపరేటర్ కి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ చే సన్మానం జరుపబడునని ఏజీఎం పర్సనల్ శామ్యూల్ సుధాకర్ తెలిపారు. అలాగే ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేయబడిన వారికి స్వాతంత్ర దినోత్సవం నాడు రుద్రంపూర్ ప్రొ.జయశంకర్ గ్రౌండ్స్ నందు ఉదయం 09 గంటలకు జరుగు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేంరాజు చేతుల మీదుగా సన్మానం జరుగుతుందని ఏజిఎం తెలిపారు.

## కోటిరత్నమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తాళ్లూరి పంచాక్షరయ్య



బూర్గంపహాడ్, ఆగస్టు 13, (మనం న్యూస్) : బూర్గంపహాడ్ మండల కేంద్రంలో డా.సంద్ర కృష్ణ ప్రసాద్ అమ్మ కోటిరత్నమ్మ మరణించిన విషయంతెలిసి వారి నివాసానికి వెళ్లి తాళ్లూరి పంచాక్షరి లేటెస్ట్ ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరు పంచాక్షరయ్య అమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యుల పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ పిఏసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీ కృష్ణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, బిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు మంద ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తొకల సతీష్, గంగరాజు,బర్ల ప్రవీణ్ గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# చేతివృత్తుల వారికి చేయూతనిచ్చేదే బీసీ బంధు

- కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- ఈ పథకం ఆరంభం మాత్రమే దశలవారీగా అందరికీ వర్తిస్తుంది
- బీసీ ఎస్సీ ఎస్టీల ఆరాధ్య దైవం కేసీఆర్
- పేదల ఆత్మగౌరవ పథకాలు తెలంగాణలోనే సాధ్యం



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 13, (మనంప్రతినిధి) : చేతివృత్తుల వారికి చేయూతనిచ్చే పథకమే బీసీ బంధు అని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ బంధు పథకం చెక్కుల పంపిణీలో భాగంగా మొదటి విడతగా ఆదివారం కొత్తగూడెం క్లబ్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సమక్షంలో 300 మంది కుల వృత్తిదారులకు లక్ష రూపాయలు చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ, బీసీలకు ఆర్థిక సాయం అందించే దశలో ఇది ఆరంభం మాత్రమే అని ఈ ప్రక్రియ దశల వారీగా ఉంటుందని దీంతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని వనమా తెలిపారు. నానాటికి దిగజారుతున్న పరిస్థితుల్లో బీసీలకు ఆర్థిక తోడ్పాటు అందించే క్రమంలో చేతివృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే వనమా కొనియాడారు. ప్రతి ఒక్క లబ్ధిదారునికి లక్ష రూపాయలు పూర్తి సబ్సిడీగా అందజేస్తున్నామని, ఈ క్రమంలో బీసీ బంధు లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలని వనమా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో పలు సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చిందని, తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలు దేశంలో మరే ఇతర రాష్ట్రం కూడా అమలు చేయడం లేదని, పేదల పట్ల సీఎం కేసీఆర్ కున్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవాలని వనమా తెలిపారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వనమా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామని త్వరలోనే పేదలకు గృహలక్ష్మి పథకం కింద నియోజకవర్గంలో పక్కా గృహాలు కట్టిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని ప్రతిపక్షాలను నమ్ముకుంటే తెలంగాణ రాష్ట్రం అంధకారమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలజిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ, బిసి కులవృత్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన బీసీ బందు పథకం బిసిల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. తొలి విడతలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో 300 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నవారి అభివృద్ధికి ఇదొక మంచి పదకమని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులకు విడతలవారీగా పథకం అమలు జరుగుతుందని చెప్పారు. ఎంపిక కాబడిన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పథకంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కులవృత్తులు ప్రారంభించాలని చెప్పారు. అనంతరం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీలు బాదవత్ శాంతి, భుఖ్య విజయలక్ష్మి, భుఖ్య సోనా, బీసీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషనర్ రఘు, ఎంపిడిఓలు, ఎంపిఓ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, కౌన్సిలర్, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మండల పార్టీ అధ్యక్షులు కోట్టి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం ఎ రజాక్, కొత్వాల సత్యం, బీమా శ్రీధర, యూసుఫ్, కంభంపాటి దుర్గా ప్రసాద్, సుందర్ రాజ్, కెకె శ్రీను, బ్యాండ్ దుర్గ, కాసుల సాయి, దిశా కమిటీ సభ్యుడు పరంజ్యోతి రావు, పూర్ణ, నిమ్మల రాజు, లక్ష్మణ్ నాయక్, రాశేపల్లి ప్రసాద్, బోడ గణేష్, అచ్చ నాగరాజు, పీల్లి కుమార్, మున్నా, పోస్ట్ ఆఫీస్ కిరణ్, దాము, 22వ వార్డు యాకూబ్, కరుణాకర్, శివ, విజయ్, మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బీసీ బందు లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

# జంతు ప్రేమికులు.. ఆ దంపతులు

- ప్రతి నిమిషం..జంతువుల సేవకే అంకితం
- పట్టణ ప్రజల ప్రశంసలు



భద్రాచలం ,ఆగస్టు 13, ( మనం న్యూస్): జగమంత కుటుంబం నాది ఏకాకి జీవితం నాది అనే పాట చాలామందికి గుర్తు ఉండే ఉంటుంది. భద్రాచలం పట్టణానికి చెందిన ఎల్వి ఉదయ్ కుమార్, రామలక్ష్మి దంపతులు తమ జీవిత పరమార్థాన్ని మూగ జంతువుల సేవలో గడుపుతూ తరిస్తున్నారు. వివరాల్లోకెళ్తే .. భద్రాచలం పట్టణానికి చెందిన ఎల్వి ఉదయ్ కుమార్ గుర్తించ టీవీ మెకానిక్. ఉదయ్ కుమార్, రామలక్ష్మిలకు మొదటి నుంచి జంతువులు, పక్షులపై అభిమానం కలిగింది .ఆ అభిమానంతో వాటికి ఏమైనా ప్రమాదం జరిగితే క్షణాల్లో ప్రత్యక్షమై ప్రథమ చికిత్స చేసి వెంటనే వెటర్నరీ వైద్యశాలకు తరలించి అవి నయం అయ్యేంతవరకు కంటి రెప్పల కాపాడుతూ ఉంటారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉదయ్ కుమార్ తన వృత్తిని కొనసాగిస్తూనే జంతువులకు, పక్షులకు ఎటువంటి ప్రమాదం జరిగిన వాటిని సకాలంలో వైద్యం అందించి అవసరం అయితే తన ఇంట్లోనే ఆశ్రయం కల్పిస్తున్నారు. రహదారి, ఇతర ప్రాంతాలలో మూగ జీవాలు కనపడిన వాటిని ఇంటికి తీసుకువచ్చి ఏలోటు లేకుండా ఆహారం సమయానికి వైద్యం అందిస్తూ కన్నా బిడ్డల్లాగా చూసుకుంటున్నారు. ఇప్పటివరకు ఉదయ్ కుమార్ ఇంట్లో గ్రామ శునకాలు 50 వరకు ఉన్నాయంటే, మూగజీవాల పట్ల ఉదయ్ కుమార్, రామలక్ష్మి దంపతులకు ఉన్న వాత్సల్యం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.



ఉదయ్ కుమార్ బయట తిరిగి ఆపదలో ఉన్న శునకాలను తీసుకువస్తే తన తన అర్ధాంగి రామలక్ష్మి వాటికి ప్రతిరోజు స్నానం చేపించి, మూడు పూటలా భోజనం వండి పెట్టటం మల మూత్రాలను శుభ్రం చేయటం నిత్యం జరిగే ప్రక్రియ. ఇంటిలో ఒక కుక్క ఉంటే వాటి మల మూత్రాలను శుభ్రం చేయాలంటేనే ఇబ్బంది పడే ఈ రోజుల్లో, 50 కుక్కలను పెంచి వాటికి ఆహారం, మల మూత్రాలను శుభ్రం చేయటమంటే మామూలు విషయం కాదు. ప్రతిరోజు20 కేజీల అన్నం వండాలి. తిన్నాక వాటి మ లాన్ని శుభ్రం చేయాలి. ఉదయ్ కుమార్ సేవ కార్యక్రమాల్లో తన అర్ధాంగి కూడా సహకరిం చటం నిజంగా ఆ గ్రామ సింహాలకు దేవుడిచ్చిన వరం. మూగ జీవాల కోసం ఒక వాహనాన్ని ఏర్పాటు చేసుకొని తన వృత్తి ద్వారా వచ్చిన డబ్బులతో వాటిని పోషిస్తు న్నారు. కొన్నిసందర్భాలు స్థానికంగా సరైన వైద్యం అందకపో వడంతో, జంతు ప్రేమికుల ఆర్థిక సహకారంతో హైదరాబాద్, విజయవాడ నగరాలకు పంపి ప్రైవేట్ వైద్యం చేయిం చేవారు. దాతల సహకారంతో వెటర్నరీ ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్, అంబు బ్యాగ్, పల్స్ మీటర్ అందించడం జరిగింది .కరోన సమయంలో పశు వులకు, కుక్కలకు ప్రతిరోజు రెండు పూటల ఆహారం అందించేవారు. వేసవికాలంలో జంతువులకు, కోతులకు తాగేందుకు మంచి నీరు ఏర్పాటు చేసేవారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా కుమార్ అంటే తెలి యని వ్యక్తి లేరంటే ఆశ్చర్యం కలగక మానదు. 24/7లో 18 గంటలు మూగ జీవాలు, పక్షులపైనే సమయం కేటాయిస్తారు. ఈ సేవను గత కొన్ని కొన సాగిస్తూనే తన కుటుంబ పోషణకు తన వృత్తిని కొనసాగిస్తున్నారు. మూ గజీవాల పట్ల ఇంతటి సేవను కనబరుస్తున్న ప్రభుత్వం, అతని సేవలను గుర్తించడం లేదని జంతు ప్రేమికులు పట్టణ ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వం తరపున సన్మానించాలని, జంతు ప్రేమి కులు ప్రజలు కోరుతున్నారు.



# గృహలక్ష్మి దరఖాస్తులకు మూడు రోజులా మద్యం దుకాణాలకు ఇరవై రోజుల గడువా..?

- ఇందిరమ్మ రాజ్యం రాగానే ప్రతి పేదవాడికి రూ.5లక్షలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు
- మాయల పకీరు మాటలకు కాలం చెల్లే రోజులు వచ్చాయ్
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి





ఖమ్మం, ఆగస్టు 13, (మనం బ్యూరో): గృహలక్ష్మి పథక దరఖాస్తుకు కేవలం మూడు రోజులు మాత్రమే గడువిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలకు ఇరవై రోజులు గడువు ఇచ్చిందని ఇదేం పద్ధతంటూ తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ పై తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మండిపడ్డారు. గృహలక్ష్మి పథకానికి ఎలా దరఖాస్తు చేయాలి నియమ నిబంధనలు ఏంటి అని వివరించే నాథుడే లేడని విమర్శించారు. ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంలో ఆ ప్రాంత ముఖ్య నాయకుడు హరినాథబాబు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత వెంకటగిరి రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామవాసులు పొంగులేటికి భారీ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. కోలాట నృత్యాల నడుమ క్రేన్ తో భారీ గజమాలను వేసి పొంగులేటిని సత్కరించారు. ఆయన రాక తమకెంతో సంతోషమని ఆ ప్రాంత వాసులు పేర్కొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరిన ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని వచ్చిన వెంటనే రూ.5లక్షలతో ఇళ్లు లేని ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. వంటగ్యాస్ రూ.500కే ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థులకు ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. రైతన్నలకు రుణమాఫీ బీఆర్ఎస్ చేసినా చేయకపోయినా రాబోయే తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖచ్చితంగా రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. వృద్ధులకు కూడా ఆసరా కింద నాలుగు వేల రూపాయాలను అందిస్తామని పేర్కొన్నారు. మాయల పకీరు మాటలకు కాలం చెల్లే రోజులు వచ్చాయన్నారు. భద్రాచల రామున్నే మోసం చేసిన ఘనుడు కేసీఆర్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి, రామసహాయం మాధవి రెడ్డి, రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, రాం రెడ్డి చరణ్ రెడ్డి, ఐ ఎన్ టీ యూ సీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, బెల్లం శ్రీను, కళ్లెం వెంకట రెడ్డి, వెంకట నారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రగతి మైదానంలో పంద్రాగస్టు వేడుకలు

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 13, (మనం ప్రతినిధి): ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి మైదానంలో జరుగుతున్న 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లును కలెక్టర్ డాక్టర్ ప్రియాంక పరిశీలించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాంతారావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. 15వ తేదీ ఉదయం 11 గంటలకు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. తదుపరి ముఖ్య అతిథి జిల్లా ప్రజను ఉద్దేశించి ప్రసం గిస్తారని చెప్పారు. పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి, అధికారులకు ప్రసంశా పత్రాలు జారీ, అసెట్స్ పంపిణీ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన స్టాళ్ల పరిశీలన ఉంటుందని చెప్పారు. అధితులు, ఆహూతులు కూర్చొనేందుకు వీలుగా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మంచినీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పోలీస్, పరేడ్, గౌరవ వందనం వివరాలను రిజర్వ్ ఇన్స్పెక్టర్ సుధాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ ఏఈ రాము, టిపిఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ తరగతులలో దరఖాస్తుల ఆహ్వానం



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 13 (మనం ప్రతినిధి): కొత్తగూడెంఏరియా మరియు, సింగరేణి ప్రభావిత పరిసర గ్రామాలలో నివాసం ఉంటున్న మహిళలకు కొత్త గూడెం ఏరియా ఏజీఎం (పర్సనల్) పి. సామ్యూల్ సుధాకర్ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ తరగతులు (టైలరింగ్, బ్యూటిషన్, మగ్గంవర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్స్) శిక్షణ పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సుధాకర్ తెలిపారు. కొత్త గూడెం ఏరియాలోని సింగరేణి సేవా సమితి రుద్రంపూర్, గౌతమ్‌పూర్, రామవరం మరియు పెనగడప సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగల మహిళలు ఈ యొక్క అవకాశ మును సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారు వారి యొక్క దరఖాస్తులను సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియాకో ఆర్డినేటర్ సిహెచ్.సాగర్‌కు అందించాలని తెలియజేశారు.

## సిఎస్‌సి హెల్త్ కేర్ ఆరోగ్య పరీక్ష కేంద్రం ప్రారంభం

- ఖబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంఎల్ఏ మెచ్చా

దమ్మపేట, ఆగష్టు 13, (మనం న్యూస్): దమ్మ పేట మండల కేంద్రంలోనీ హైస్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం సిఎస్‌సి హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంపూర్ణ ఆరోగ్య పరీక్షల కేంద్రాన్ని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం వివరాల అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే హెల్త్ పరీక్ష చేయించుకున్నారు. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకా రం దమ్మపేట మండలంలో సుమారు 3542 మంది గుర్తింపుకలిగిన కార్మికులు ఉన్నారని.. దమ్మపేట టౌన్ పరిధిలో సుమా రు 600.మంది ఉన్నారని వారందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఏమైనా జబ్బు ఉన్నట్లైతే వెంటనే వైద్యం చేయిస్తానని సిబ్బంది తెలిపారు. అలాగే కొత్తగా ఇచే కార్డునీ అందజేసారు. తదనంతరం దమ్మపేట మండల కేంద్రంలో ఉన్న ఖబరస్తాన్‌కి ప్రహరీగోడ నిర్మించాలని ముస్లింలు గతంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా ఏర్పాటు చేస్తాననీ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం 5లక్షలతో ఖబరస్తాన్‌వద్ద ప్రహరీగోడ మంజూరుచేసి ఆదివారం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇచ్చినమాట ప్రకారం ప్రహరీ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేగారికి ముస్లింలు కృతజ్ఞతలు తెలుపుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు,ఎంపీపీ సోయం ప్రసాద్,కో ఆప్షన్ సభ్యులు బుడే,సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ దారా యుగంధర్,టౌన్ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, పగడాల రాంబాబు, జిన్నా, ఆళ్ళజంగం, ప్రసాద్, కొర్స వెంకటేష్, ముత్తేశ్వరరావు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## ఆ సీఎంకు చదువు రాదు..

- ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఘాటు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కు ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌కు మధ్య విబేధాలు ఉన్నాయన్న సంగతి తెలిసిందే . చాలా సందర్భాల్లో ప్రశాంత్ కిషోర్ బీహార్ సీఎంపై విమర్శలు చేశారు. తాజాగా మరోసారి నితీశ్ కుమార్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు ప్రశాంత్ కిశోర్. నితీశ్ కుమార్ కేవలం 9వ తరగతి మాత్రమే చదివారన్నారు పీకే. ఇక ముందూ కూడా ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు బాధ్యత గల సీఎం పదవిలో ఉండి కూడా బీహార్లో నిరక్షరాస్యత మరింత పెరగాలని కోరుకుంటున్నారని ఆరోపించారు. నిరక్షరాస్యులైతే చదువురాని తనకే ఓట్లేస్తారనేది నితీశ్ ఆలోచన అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్ఠం చేయడానికి నితిశ్ ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, బీహార్ కూలీల రాష్ట్రంగా మారిపోవడానికి నితిశ్ కుమారే కారణమని మండిపడ్డారు. ఆయనకు అనేక విషయాలపై అవగాహన తక్కువని కావాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి ప్రశ్నించండని మీడియా ప్రతినిధులకు సూచించారు. ఆయన తప్పకుండా దానికి సమాధానాన్ని దాటవేస్తారని ధీమా వ్యక్తం చేశారు ప్రశాంత్ కిషోర్.

## పాక్‌లో చైనీయులపై కాల్పులు..

- జిన్‌పింగ్ ఆదేశాలు ఇవే..



ఇస్లామాబాద్, ఆగస్టు 13 : దాయాది దేశం పాకిస్తాన్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. పాక్‌లో ఉన్న చైనా ఇంజినీర్ల వాహనాలపై ఉగ్రవాదులు దాడి చేశారు. కాగా, ఈ ఘటనలో చైనా ఇంజినీర్లు చనిపోయినట్టు.. భద్రతా సిబ్బంది ఒకరు గాయపడినట్లు సమాచారం. ఇక, దాడికి పాల్పడిన ఇద్దరు ఉగ్రవాదులను వారు మట్టుబెట్టారు. వివరాల ప్రకారం.. బలూచిస్తాన్లోని గ్వాదర్ వద్ద చైనాకు చెందిన ఇంజినీర్ల వాహనాలపై ఉగ్రదాడి జరిగింది. స్థానికంగా ఉన్న ఫకీర్ కాలనీ వంతెనపైకి చైనా ఇంజినీర్లకు చెందిన ఏడు వాహనాలు చేరుకోగానే రెబల్స్ కాల్పులు జరిపారు. దాదాపు రెండు గంటల పాటు కాల్పులు జరిగాయి. ఈ దాడికి తాము బాధ్యత వహిస్తున్నట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీకి చెందిన మజీద్ బ్రిగేడ్ పేరిట ఓ ప్రకటన విడుదల చేసింది. ఇక, ఉగ్రవాదుల కాల్పుల్లో ఒక చైనా ఇంజినీర్లు చనిపోయినట్టు తెలుస్తోంది. భద్రతా సిబ్బంది ఒకరు గాయపడినట్లు అక్కడి మీడియా పేర్కొంది.

### చైనా అలర్ట్..

మరోవైపు.. చైనా భద్రతా సిబ్బంది ఎదురు దాడిలో ఇద్దరు ఉగ్రవాదులు మృతిచెందారు. ఇదిలా ఉండగా.. పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం ముందురోజు(ఆగస్టు 14)న ఉగ్రవాదుల దాడులు జరగడం చర్చనీయాంశంగా మారింది. ఈ దాడితో పాక్లో ఉన్న చైనా దౌత్యకార్యాలయం అప్రమత్తమైపోయింది. పాక్లోని బలూచిస్తాన్, సింధ్ ప్రావిన్స్‌లోని చైనీయులు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇళ్లలోనే ఉండిపోవాలని సూచించింది. కాగా, ఇటీవలి కాలంలో పాకిస్తాన్లో చైనీయులపై దాడులు ఎక్కువయ్యాయి. గ్వాదర్ పోర్టుపై చైనా పెత్తనం చేయడంతో స్థానికులు కూడా ఆగ్రహంగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే దాడులు జరగడం గమనార్హం.

## హైదరాబాద్‌లో ఎకరం రూ.100 కోట్లకు కులం పెంచిందా?

- రాజధాని రైతులతో లోకేశ్ ముఖాముఖి

తాడికొండ, ఆగస్టు 13 (మనం న్యూస్): దక్షిణాఫ్రికాను ఆదర్శంగా తీసుకుని సీఎం జగన్ మూడు ముక్కలాట ఆడుతున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ దుయ్యబట్టారు. రావెలలో 'అమరావతి ఆక్రందన' పేరుతో రాజధాని రైతులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ బహిష్కృత ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రాజధాని రైతులు మాట్లాడుతూ.. 'నాలుగేళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కడుపునిండా తిని, కంటినిండా నిద్రపోయి.. నాలుగేళ్లు అయ్యింది. దుర్గగుడికి వెళ్తే పోలీసులు అడ్డుకుని కొట్టారు. బూటుకాళ్లతో తన్నారు. పొలాల్లో పనిచేసే కూలీలను పలు చోట్లకు తీసుకెళ్లి ఇబ్బంది పెట్టారు. మేం ఏమైనా దొంగలమా? నక్సలైట్లమా? రాజధాని కోసం భూములు ఇవ్వడమే మేం చేసిన తప్పా?'' అంటూ లోకేశ్ ఎదుట కన్నీటిపర్యంతమయ్యారు. రాజధాని రైతుల ప్రశ్నలకు లోకేశ్ సమాధానం ఇచ్చారు. అధైర్యపడొద్దు.. ధైర్యంగా ఉండండి.. వచ్చేది మన ప్రభుత్వమే అంటూ వారికి భరోసా ఇచ్చారు. ''అభివృద్ధి వికేంద్రీకరణను చేసి చూపించిన వ్యక్తి చంద్రబాబు. చిత్తూరు, నెల్లూరు. ప్రకాశం జిల్లాలకు అనేక పరిశ్రమలు తెచ్చాం. గోదావరి జిల్లాలకు ఆక్వా పరిశ్రమలు తెచ్చాం. విశాఖ జిల్లాకు అదానీ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ పరిశ్రమలు తెచ్చాం. 5 కోట్ల ఆంధ్రుల కోసం ఏటా 3 పంటలు పండే భూములను అమరావతి రైతులు త్యాగం చేశారు. ఎన్నికల ముందు అమరావతికి జై కొట్టిన జగన్.. ఎన్నికల తర్వాత మాట తప్పారు.. మడమ తిప్పారు. అమరావతి రైతులను అన్ని రకాలుగా అవమానించారు. 3 రాజధానులు అంటున్నారు. ఎక్కడైనా ఒక్క ఇటుక వేశారా? హైకోర్టును కర్నూలుకు తరలిస్తామని సీజేను ఎప్పుడూ అడగలేదు. విశాఖ ప్రజలను కూడా జగన్ మోసం చేస్తున్నారు.



# గిరిజనులే అడవుల నిజమైన యజమానులు

అడవుల్లో వారి జీవనాధారాలు మీకు కావాలా?
వారి ఉనికి అయిన భూములను మీరు లాక్కుంటారా?
వారిని దిక్కులేకుండా వనవాసీలుగా అడవుల్లో ఉండమంటారా?
ఇదేం పద్మవ్యూహం మోడీ జీ అని రాహుల్ ప్రశ్న

వాయ్నాడ్, ఆగస్టు 13 : ఆదివాసీలను అన్ని విధాలుగా అడవులకే పరిమితం చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యత్నిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వాయ్నాడ్ లోక్‌సభ సభ్యత్వ పునరుద్ధరణ తరువాత తొలిసారిగా రాహుల్ ఎంపిగా ఈ ప్రాంతంలో మూడు రోజుల పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంపై విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం చాలా తెలివిగా ఆదివాసీలను అణచివేసేందుకు యత్నిస్తోందని, గిరిజనులు, ఆదివాసీలు వనవాసీలు అంటూ వారి స్థావరాలను అడవులకు పరిమితం చేస్తోందన్నారు. వారిని ఆదివాసీలని పిలవాల్సి ఉంది. కానీ ఉద్దేశపూరితంగానే వారిని వనవాలని సంబోధిస్తున్నారని ఇదేం న్యాయం అని ప్రశ్నించారు. రాజస్థాన్‌కు చెందిన గిరిజనుల అటవీ భూములను కేంద్ర ప్రభుత్వం లాక్కుని, బడా పారిశ్రామికవేత్తలకు తక్కువ ధరలకు కట్టబెడుతోందని, వనవాసీలకు అటవీభూములు ఎందుకు అని నిలదీస్తోందని, దీనిని తాను అక్కడ ఎండగట్టినట్లు తెలిపిన రాహుల్ దేశంలో ఎక్కడా గిరిజనులకు అన్యాయం జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. గిరిజనులను అటవీ భూముల నిజమైన పట్టాదార్లుగా ప్రకటించాల్సి ఉంది. తరాలుగా ఈ భూములు వారివే. అయితే కేంద్రం వారి భూములు వారి హక్కులు, వారి జీవనాధారాలు, చివరికి వారి ఆచార వ్యవహారాలు, వేషభాషలపై కూడా దాడికి దిగుతూ వారిని కేవలం జంగిల్స్‌కు పరిమితం చేస్తున్నారని మండిపడ్డారు. తన సొంత నియోజకవర్గంలో పర్యటన దశలో రాహుల్ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్థానికంగా డాక్టర్ అంబేద్కర్ జిల్లా స్మారక క్యాన్సర్ చికిత్సా కేంద్రంలో హెచ్టి కనెక్షన్ ఆరంభం తరువాత రాహుల్ మాట్లాడారు. కేంద్రం కేంద్రంలోని పెద్దలు తరచూ గిరిజనులను వనవాసిలని పిలవడం వెనుక చాలా విషపూరిత విషయం ఉందని విమర్శించారు. అటవీభూముల సొంతదార్లనుంచి భూములు లాక్కోవడం పైగా వారిని అడవులకు పరిమితం చేసేలా మాట్లాడటం వంటి పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని తెలిపారు. విస్తారిత అడవుల భూములను కావాలనే పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టే యత్నాలు జరుగుతున్నాయని, ఇదో పెద్ద కుట్ర అని విమర్శించారు. చివరికి గిరిజనులు అడవులకు పరిమితం, అడవిమనుష్యులు అడవులకే పరిమితం కావాలనే కట్టడి చేయడం దారుణం అన్నారు. అడవుల్లో వారి జీవనాధారాలు మీకు కావాలా? వారి ఉనికి అయిన భూములను మీరు లాక్కుంటారా? కానీ వారిని దిక్కులేకుండా వనవాసీలుగా అడవుల్లో ఉండమంటారా? ఇదేం పద్మవ్యూహం అని రాహుల్ మోడీని ప్రశ్నించారు.

బిజెపి పాటిస్తోన్న వనవాసీ పద్ధతిని కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని, దీనికి వ్యతిరేకంగా పోరాడుతుందని స్పష్టం చేశారు. వనవాసీ అని వ్యవహరించడం చరిత్రను వక్రీకరించడమే, గిరిజనుల సంప్రదాయాలను కాలరాయడమే, దేశంతో వారి సంబంధాలను తుంపివేయడమే అవుతుందన్నారు. కాంగ్రెస్‌కు సంబంధించి గిరిజనులు ఆదివాసీలు, వీరికే అటవీ భూమి దక్కుతుంది. అంతేకాకుండా వీరు కేవలం ఒక్క ప్రాంతానికే నిర్ధేశితులు అయి ఉండాల్సిన అవసరం లేదని, మొత్తం భూగోళం వీరి ప్రయోజనాలకు ఉపయోగపడాల్సి ఉందన్నారు. ఇప్పటికే దండిగా అడవులను దహించి వేసి, వనసంపదలను నాశనం చేసి, తీరిగ్గా ఇప్పుడు కాలుష్యం ఏర్పడిందని చెప్పి తరచూ పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ అంటూ పడికట్టు పదాలకు దిగడం కొందరి తంతు అయిందన్నారు. ఆదివాసీలు వేల సంవత్సరాలుగా తాముండే అడవులను పరిరక్షిస్తూ , పర్యావరణకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారని, వారే నిజమైన పర్యావరణ పరిరక్షకులు అని తెలిపారు.

## మహారాష్ట్ర ఆసుపత్రిలో మరణ దారుణాలు

థానే, ఆగస్టు 13 : మహారాష్ట్రలోని థానేలో ప్రభుత్వాసుపత్రిలో ఒక్కరోజే భారీ సంఖ్యలో రోగులు మృతిచెందిన ఘటన ఒక్కసారిగా కలకలం రేపింది. థానేలోని కల్వాలో ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆస్పత్రిలో 24గంటల వ్యవధిలో 18మంది మృతిచెందినట్టు పురపాలక శాఖ కమిషనర్ అభిజిత్ బంగార్ ఆదివారం సాయంత్రం వెల్లడించారు. వీరిలో 10 మంది మహిళలు ఉండగా.. ఎనిమిది మంది పురుషులు ఉన్నట్టు తెలిపారు. మృతుల్లో థానే నగరానికి చెందినవారు ఆరుగురు ఉండగా.. కల్యాణ్‌కు చెందినవారు నలుగురు, షాపూర్ నుంచి ముగ్గురు, భీవాండి, ఉల్హాస్నగర్, గోవండి (ముంబయి) నుంచి ఒక్కొక్కరు; మరో ఇద్దరిని గుర్తించాల్సి ఉందని తెలిపారు. వీరిలో 12మంది 50 ఏళ్ల పైబడినవారు ఉన్నట్టు వెల్లడించారు.

**పరిస్థితిపై సీఎం ఆరా.. దర్యాప్తునకు కమిటీ!**

ఈ ఘటనతో థానే ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నెలకొన్న పరిస్థితులపై సీఎం ఏక్నాథ్ శిందే ఆరా తీశారని అభిజిత్ బంగార్ తెలిపారు. అలాగే, దీనిపై దర్యాప్తునకు స్వతంత్ర కమిటీ ఏర్పాటుకు ఆదేశించినట్టు చెప్పారు. మృతి చెందిన రోగులు కిడ్నీలో రాళ్లు, దీర్ఘకాలిక పక్షవాతం, న్యుమోనియా తదితర సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారన్నారు. ఆస్పత్రిలో వీరికి అందిన చికిత్సపై దర్యాప్తు జరుపుతామని, మృతుల కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను రికార్డు చేస్తామన్నారు. ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యానికి పాల్పడినట్టు కొందరు ఆరోపించడం తీవ్రమైన విషయమని.. దీనిపైనా కమిటీ విచారిస్తుందన్నారు.

అంతకముందు, 24గంటల వ్యవధిలో 17మంది మృతిచెందినట్టు మహారాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తానాజీ సావంత్, పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, ఆరోగ్యం విషమించాక ఆస్పత్రిలో చేరడం, వయో భారం రీత్యా ఈ మరణాలు సంభవించినట్టు ఆస్పత్రి అధికారులు చెబుతున్నారని పోలీసులు తెలిపారు. 24గంటల వ్యవధిలో 17మంది రోగులు మరణించిన ఘటనపై రెండు



రోజుల్లో నివేదిక ఇవ్వాలని మహారాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సావంత్ ఆస్పత్రి డీన్‌ను ఆదేశించారు.

ఈ ఘటనపై థానే పురపాలక శాఖ అధికారులు సైతం స్పందించారు. ఈ మరణాలను విశ్లేషిస్తున్నామని, రికార్డులను తనిఖీ చేస్తున్నట్టు చెప్పారు. ఈ మరణాలపై థానే డీసీపీ గనేశ్ గావ్డే మాట్లాడుతూ.. సాధారణంగా అయితే రోజూ ఆరుగురు లేదా ఏడుగురు మృతి చెందినట్టు తమకు సమాచారం వస్తుంటుందని.. కానీ ఈసారి 24గంటల్లో 17మంది రోగులు మృతిచెందినట్టు ఆస్పత్రి అధికారులు చెప్పారన్నారు. ఆరోగ్యం విషమించిన స్థితిలో కొందరు ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతిచెందారని.. ఇంకొందరు వృద్ధాప్యంతో మృతి చెందినట్టు ఆస్పత్రి యాజమాన్యం తమకు చెప్పిందన్నారు. పెద్ద సంఖ్యలో మరణాల నేపథ్యంలో ఆస్పత్రి వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ఉండేందుకు పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించినట్టు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఆస్పత్రి డీన్ సమర్పించిన నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ ఆస్పత్రి రాష్ట్ర వైద్య విద్య, పరిశోధన శాఖ కిందకు వస్తుందని.. వైద్య విద్యాశాఖ మంత్రి హసన్ ముష్రిఫ్ ఆస్పత్రి వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారని సావంత్ తెలిపారు.

## పూర్తి స్థాయి నివేదిక సమర్పించండి

- చిన్నారి లక్షిత సంఘటనపై నివేదిక కోరిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్

తిరుమల, ఆగస్టు 13 (మనం న్యూస్): తిరుమల కొండపై శుక్రవారం రాత్రి ఆరేళ్ల చిన్నారి లక్షిత.. చిరుత బారిన పడి మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి పూర్తి స్థాయి నివేదికను సమర్పించవలసిందిగా టీటీడీ, అటవీ, పోలీస్ మరియు రెవెన్యూ అధికారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ.. బాలికపై చిరుత దారుణంగా దాడిచేయడంతో ఆరేళ్ల చిన్నారి మృతి చెందిదని తెలిపారు. అంతేకాకుండా.. జూన్ 22న కర్నూల్ జిల్లాకి చెందిన 4 ఏళ్ల కౌశిక్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయంలో కూడా.. బాలల కమిషన్ కలిచి వేసిందని, ఇటువంటి దురదృష్ట సంఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా తగు రక్షణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు మరియు వారి కుటుంబ సభ్యులు కాలినడకన తిరుమల దేవస్థానం చేరుకునే ప్రక్రియలో భాగంగా తక్షణమే పూర్తి స్థాయి నిఘా నీడలో సీసీ కెమెరాలు, ఇనుప స్తంభాలతో అమర్చబడిన ఇనుప కంచెలు, విద్యుత్ దీపాలు , రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయాల్సిందిగా కమిషన్ వారికి ఆదేశాలు ఇచ్చారు. కౌషిక్ సంఘటన జరిగిన తరువాత ఏమి చర్యలు తీసుకున్నారని.. వణ్య ప్రాణులకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలు సేకరించాలని, జరిగిన సంఘటన పై పూర్తి స్థాయి నివేదికను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు వారం రోజుల్లో సమర్పించాలని నాలుగు శాఖల అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు చిన్నారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వేడుకలకు 1800 మంది ప్రత్యేక అతిథులు

న్యూఢిల్లీ, ఆగస్టు 13 : ఈ ఏడాది 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వం పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ చరిత్రాత్మక ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసి జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. కాగా ఈ సారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వీక్షించడానికి వివిధ రంగాలకు చెందిన దాదాపు 1800 మందిని ప్రత్యేక అతిథులుగా ఆహ్వానిస్తున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన తెలిపింది. ఈ అతిథుల్లో 400 మంది సర్పంచులు(వైబ్రెంట్ విలేజెస్), వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు చెందిన 250 మంది, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం లబ్ధిదారులతో పాటుగా ఉపాధ్యాయులు, నర్సులు, మత్స్యకారులు, శ్రామికులు తదితరులు ఉన్నట్లు ఆ ప్రకటన తెలిపింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఉత్తరాఖండ్‌లో ఓ మారుమూల గ్రామానికి చెందిన మహిళకు ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. ఆమె గత ఏడాదిలో మోడికి యాపిల్ పచ్చడి పంపిన మహిళ అని వార్తలు వస్తున్నాయి. అలాగే ఎర్రకోట వద్ద జరిగే వేడులను వీక్షించడానికి ప్రతి రాష్ట్రంనుంచి సంప్రదాయ దుస్తులు ధరించిన 75 జంటలను కూడా ఆహ్వానించినట్లు ఆ ప్రకటన తెలిపింది. వీరే కాకుండా దాదాపు 17,000 మంది అతిథులకు ఈ ఇన్విటేషన్లు జారీ చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి అతిథుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది.

**ప్రత్యేక సెల్ఫీ పాయింట్లు ..పోటీలు**

ఈ సారి స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా నగరంలోని వివి ధ ప్రాంతాల్లో ప్రత్యేక సెల్ఫీ పాయింట్లను కూడా ఏర్పాటు చేస్తున్నా రు. సెల్ఫీ పోటీలను కూడా నిర్వహించి బహుమతులను కూడా అందజేయనున్నారు.'వివిధ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి నగరం(ఢిల్లీ)లో 12 చోట్ల ప్రత్యేక సెల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేశాం. ఆ పాయింట్ల వద్ద ఫోటోలు తీసుకుని మై గవ్ పోర్టల్లో అప్లోడ్ చేయవచ్చు. ఈ పోటీలు ఆగస్టు 15 నుంచి 20 వరకు జరుగుతుంది. ఒకటి కంటే ఎక్కువ ఫోటోలను కూడా పంచుకోవచ్చు. సెల్ఫీలు పంపిన వారిలో 12 మందిని ఎంపిక చేసి రూ.10 వేల చొప్పున బహుమతులు అందజేస్తాం' అని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలతో 2021 మార్చి12న ప్రధాని మోడీ అహ్మదాబాద్లోని సబర్మతి ఆశ్రమం వద్ద ప్రారంభించిన 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' వేడుకలు ముగుస్తాయని ఆ ప్రకటన తెలిపింది. కాగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సన్నాహకంగా ఆదివారం నగరంలో సైనిక దళాల ఫుల్ డ్రెస్ రిహార్సల్ జరగనుంది. ఈ కార్యక్రమం నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు.

## టీటీడీ కీలక నిర్ణయం..

- 15 ఏళ్ల లోపు చిన్నారులకు మధ్యాహ్నం 2 వరకే అనుమతి

తిరుమల, ఆగస్టు 13 (మనం న్యూస్): తిరుమల నడకమార్గాలలో చిన్నారుల భద్రతపై టీటీడీ దృష్టి సారించింది. ఇవాళ కూడా అలిపిరి నడకమార్గంలో ఇద్దరు చిన్నారులు తప్పిపోయారు. దీంతో వారిని గుర్తించి తిరిగి కుటుంభసభ్యులుకు అప్పగించారు భద్రతాసిబ్బంది. మరోవైపు నడకమార్గంలో చిరుతల దాడుల నేపథ్యంలో టీడీడీక కీలక నిర్ణయం తీసుకుంది. చిన్నారుల భధ్రత దృష్టా రేపటి నుంచి ఉదయం 5 గంటల నుంచి మధ్యహ్నం 2 గంటల వరకే చిన్నారులను నడకమార్గంలో అనుమతించనుంది టీటీడీ. మధ్యాహ్నం 2 గంటల తరువాత 15 సంవత్సరాలు లోబడిన చిన్నారులకు నడకమార్గంలో అనుమతి నిరాకరించింది. వన్యమృగాల సంచారం తగ్గుముఖం పట్టి తిరిగి సాధరణ పరిస్థితులు నెలకొన్న తరువాతే చిన్నారులుకు పూర్తి స్థాయిలో నడకమార్గంలో అనుమతించనున్నారు టీటీడీ అధికారులు. నెల రోజుల వ్యవధిలోనే ఇద్దరు చిన్నారులపై తిరుమలకు వెళ్లే దారిలో చిరుత దాడికి పాల్పడింది. రెండు రోజుల క్రితం చిరుత దాడిలో అక్షిత అనే చిన్నారి మృతి చెందింది. ఈ ఘటనల నేపథ్యంలో భక్తుల భద్రత విషయంలో టీటీడీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మరోవైపు అలిపిరి మార్గంలో వెళ్లే పిల్లలకు ట్యాగ్ లను ఏర్పాటు చేస్తుంది టీటీడీ. తిరుమల నడక మార్గంలో ఏడో మైలు నుండి నరసింహ స్వామి ఆలయం వరకు భక్తుల బృందాలను అనుమతించనున్నారు. భక్తుల ముందు, వెనుక రోప్ పార్టీలను టీటీడీ నియమించింది. ప్రతి 40 అడుగులకు సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు నిన్నటి రోజు కూడా నడకమార్గం, ఘాట్ రోడ్డులో ఐదు ప్రాంతాలలో చిరుతల సంచారిస్తున్నట్లు అధికారులు తెలుసుకున్నారు. అలిపిరి నుంచి గాలిగోపురం వరకు మూడు ప్రాంతాలలో, గాలిగోపురం నుంచి 7వ మైలు వద్ద ప్రాంతంలో చిరుత సంచారిస్తుంది. రెండవ ఘాట్ రోడ్డు 38వ మలుపు వద్ద చిరుత తిరుగుతున్నట్లు గుర్తించారు. అయితే భవిష్యత్త్ లో ఎలాంటి ఘటనలు జరగకుండ ఉండేందుకు టీటీడీ అప్రమత్తమైంది.

## గెలిచే సత్తా లేక తప్పుడు కూతలు కూస్తున్నారు

రాజమండ్రి, ఆగస్టు 13 (మనం న్యూస్): తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సన్మాన సభలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాదవులకు చట్ట సభల్లో అత్యధిక స్థానాలు ఇచ్చింది వైసీపీనేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా ఓటర్లు యాదవులే ఉన్నారని ఆయన తెలిపారు. యాధవులను గౌరవించింది జగన్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. కష్టాల్లో తమ వెంట ఉంటా, అందరివాడిగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. గెలిచే సత్తా లేక చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తప్పుడు కూతలు కూస్తున్నారని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. గత ఎన్నికల్లో టీడీపీ 23, జనసేన ఒకటి గెలుచుకున్నారని.. ఈసారి ఒకటి కూడా గెలవలేరని మంత్రి తెలిపారు. పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానని.. చంద్రబాబు, పవన్ లకు ప్రజలే బుద్ధి చెప్పుతారని మంత్రి కారుమూరి అన్నారు. మరోవైపు వాలంటీర్లను దండుపాళ్యం బ్యాచ్ తో పోల్చడం పవన్ అవివేకం అని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు.

# వైసీపీకి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సవాల్

కుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : కుప్పం మండలం సంబం దించి కొత్తయిండ్లులో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబు ఓడిపోతే కుప్పం వదిలి వెళ్ళిపో తాం.. వైసిపి ఓడిపోతే కుప్పం వదిలి వెళ్ళిపోతారా..? అంటుసవాల్ విసిరారు చంద్రబాబు కాలి గోటికి కూడా సరిపోరని 20 సంవత్సరాలు చంద్ర బాబు మోచేతి నీళ్లు తాగిన నాయకులు వైసిపికి వెళ్లి మాట్లాడితే వెంటపడి తన్నే రోజులు దగ్గరలోనే ఉందిచంద్రబాబు గురించి మాట్లాడే టప్పుడు వైసీపీ వాళ్ల మనసు, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడ ఒడిసవాల్ ను స్వీకరించే దమ్ముంటే ఎన్టీఆర్ విగ్రహం వద్ద అగ్రిమెంట్ రాసుకుందాం నేనే సంతకం పెడతా.. వైసిపి ఎక్స్ పైరీ డేట్ వచ్చేసిం దిఆంధ్ర రాష్ట్రం రావణకాష్టంగా మారిందిఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలిలక్ష మెజార్టీతో చంద్రబాబును గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలి కార్యకర్తలకు టిడిపి అన్ని విధాలుగా అండగా ఉంటుందిపార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు, పదవులు వెతుక్కుని వస్తాయి టిడిపిలో కరుడు గట్టిన కార్యకర్తలు ఉన్నారు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేటప్పుడు ఇంటి గుట్టు రచ్చ చేయొద్దు.. ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా మాట్లాడు కుందాం పార్టీ పరువు తీస్తే మన పరువు తీసుకున్నట్లే.. ఎదుటి వాళ్ళకి లోకువ



కావద్దు కుప్పం నియోజకవర్గంలో యువ సైకిల్ యాత్ర మహిళా శక్తి కార్యక్రమాలను అనూహ్య స్పందననారా లోకేష్ చెబుతున్నట్లే కుప్పం నియోజవర్గంకు ఒక ఎర్రబుక్క పెట్టుకున్నామని టిడిపి కార్యకర్త లను ఇబ్బందులు పాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకు ఒటాంరాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కుప్పం నియోజకవర్గ కార్యకర్తల



సంక్షేమ కమిటీ కన్వీనర్గా త్రిలోక్ నియామకంత్రిలోక్ ను ఘనంగా సత్కరించిన టిడిపి శ్రేణులు సన్మాన కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు కుప్పం మండలం కొత్త ఇండ్లు గ్రామంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.

## ఘనంగా సురేష్ బాబు రెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ మంత్రి



ఐరాల, ఆగస్టు 13, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఎల్.సురేష్ బాబు రెడ్డి అలియాస్ బాబు రెడ్డి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రివర్యులు నివాసముకు వెళ్లి ఆశీ ర్వాదం తీసుకుని, మంత్రివర్యులు సురేష్ బాబు రెడ్డికి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు, అనంతరం జన్మదిన వేడుకలు ఘనం గా నిర్వహించారు పలువురు స్టేట్ నాయకులు, జిల్లా నాయకులు నియోజ కవర్గ నాయకులు మండల నాయకులు స్థానిక నాయకులు సురేష్ బాబు రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్ర మంలో ప్రకాష్ రెడ్డి నరోత్తమ రెడ్డి గణేష్ ప్రసాద్ రెడ్డి పూతలపట్టు శాంతి శేఖర్ రెడ్డి నియోజవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ మెకానిక్‌కు తీవ్ర గాయాలు



మదనపల్లి క్రైమ్, ఆగష్టు 13, మనం న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ మెకానిక్ తీవ్రంగా గాయపడిన సంఘ టన ఆదివారం బి. కొత్తకోట మండలంలో చోటుచేసు కుంది. ఘటనకు సంబంధించి బాధితుడి కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బి. కొత్తకోట మండలం కొత్తపల్లి కు చెందిన రామయ్య కుమారుడు నరేంద్ర (26) మదనపల్లిలో ట్రాక్టర్ మెకానిక్ గా పని చేస్తాడు. ఈ క్రమంలో ఓ ట్రాక్టర్ యజమాని తన ట్రాక్టర్ రిపేరుకు రావడంతో మదనపల్లికి వచ్చాడు. మెకానిక్ నరేంద్రకు ఫోన్ చేసి ట్రాక్టర్ రిపేరు చేసేందుకు రావాల్సిందిగా కోరాడు. దీంతో నరేంద్ర వెంటనే బైక్‌లో మదనపల్లికు వెళుతుండగా గట్టు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయప డ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న బాధితున్ని గమనించిన స్థానికులు 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు నరేంద్రకు ప్రధమ చికిత్స అందించి అనంతరం అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు

## గ్రామ మహోత్సవంలో అశ్వ వాహనంపై ఎల్లమ్మ



చంద్రగిరి, ఆగస్టు 13, మనం న్యూస్ : సత్య ప్రమా ణాలు కొలువైన చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆదివారం సాయం త్రం 7 గంట లకు అశ్వ వాహనంపై ఎల్లమ్మ ఊరేగా రు. చంద్రగిరిలోని పాతపేట చెందిన బి. యుగంధర్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ మూల స్థాన ఎల్లమ్మ గ్రామోత్సవంకు ఉభయ దాతలుగా వ్యవ హరించారు. పాలకమండలి చైర్మన్ యారాశి చంద్రశే ఖర్ రెడ్డి ఉభయ దాతలకు దర్శన ఏర్పాట్లు కల్పించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవ విగ్రహా మూర్తులను పడి కావలికి తీసుకొని వచ్చి,అమ్మవారిని అశ్వ వాహనం పై అధిష్టించి, వివిధ పరిమళ పుష్పాలు, బంగారు ఆభరణాలతో సింగారించి, ధూప దీప నైవేద్యాలు సమర్పించి, అమ్మవారు డప్పు, బ్యాండు, మంగళ వాయిద్యాలు నడుమ అశ్వ వాహనంపై శ్రీ మూల స్థాన ఎల్లమ్మ అంగరంగ వైభవంగా పట్టణ పురవీధుల్లో పూరేగుతూ భక్తులకు దర్శనమిచ్చింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పుట్టా రామకృష్ణారెడ్డి,పాలకమండలి సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు.

## వైభవంగా తిరుణాల



సోమల, ఆగస్టు 13, మనం న్యూస్: సోమల మండలం చిన్న సోమల వద్ద కణం లో వెలసిన బోయకొండ గంగమ్మ గుడిలో ఘనంగా తిరు ణాల నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారి ఉత్సవ మూర్తిని పోతుల రాజు సమేతంగా చిన్న సోమల, ముండ్రి వారి పల్లెలో శనివారం రాత్రి ఊరేగిం పు చేశా రు. ఆదివారం ఉదయం అమ్మవారి ని ఆలయానికి చేర్చారు. మూల విరా ట్టుకు అభిషే క పూజల అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. రాత్రి జాతర నిర్వహించడానికి నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి ఇంటింటా టెంకాయలు కొట్టి కర్పూర హాజరు సమర్పించారు.

# భగవద్గీతపై గ్రామాల్లో ప్రచారాలు



బంగారుపాలెం, ఆగస్టు 13, మనం న్యూస్: అద్దోడు మనం న్యూస్ బంగారుపాలెం మండలంలోనిశాంతి నగరంలో భగవద్గీత పై ప్రచార కార్యక్రమాన్ని భగవద్గీత భక్తులు గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాజీవుడికి నిజమైన స్వాతంత్ర్యం మోక్షమే :-తను చెప్పినట్టు నడుచుకుంటే అస్వతంత్ర జీవనం నుండి ముక్తిని ప్రసాదిస్తానని భగవద్గీతలో దేవుడి వాగ్దానం ఉంది : బంగారుపాళ్యం మండల కేంద్రంలోని శాంతి నాగర్ ఏరియా యందు త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను ప్రచారం చేయడం జరిగింది. మోక్ష సన్న్యాస యోగము:-

శ్లోక :- 66: సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ
ఎఅహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః (గీతా సారాంశము)

భావము : సర్వధర్మములను సంపూర్ణముగ వీడి నన్ను మాత్రమే నీవు శరణు కోరుము. నిన్ను పాపనియచంబులో నుండి ముక్తుని చేతును. దుఃఖింపకుము. (ఇక్కడ అర్జునుడి ద్వారా జీవరాశులకు అన్నింటికీ మోక్షం పొందడమే నిజమైన స్వాతంత్ర్యం అని దేవుడి ఉద్దేశం ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి బంగారు పాళ్యం2 కమిటీ అధ్యక్షులు ధనుంజయ, మునిరత్నం, ఈశ్వర్, ధర్మేష్, ఆనంద, నారాయణ, ఈశ్వర్ , కిరణ్, సాయి , పోషక్, మీనాక్షి , కుమారి, రోహిత, విమలమ్మ, నాగమ్మ, ఆర్. సరళదేవి, శాంతమ్మ, చిట్టెమ్మ, లోకనాథ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# వాసు నాయుడు మీ ఇంటి పేరు ఉన్నం కాదు సున్నం

- గాలి మురళీనాయుడు

శ్రీకాళహస్తి, ఆగస్టు 13, మనం న్యూస్: పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గాలి మురళి నాయుడు మీడియాతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసు నాయుడు మీ ఇంటి పేరు ఉన్నం కాదు సున్నం అని ఎద్దేవా చేశారు. తొట్టంబేడు మండలంలోని పెన్నలపాడు సర్పంచ్ పదవికి ఉప ఎన్నిక కోసం తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులు దాఖలు చేసిన నామినేషన్లను ఏ కారణం లేకుండా తిరస్కరిం చడం బాధాకరమన్నారు. తమ పార్టీ సానుభూతిపరులు ఆర్డీవో కోర్టుకు అపీల్ కు వెళ్లడానికి నామినేషన్ తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి రాఘవేంద్రరావు ధృవీకరణ పత్రం ఇవ్వలేదన్నారు. వైసీపీ మండల కన్వీనరు ఉన్నం.వాసుదేవనాయుడు ఎన్నికల అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇలా చేశారని గాలి మురళీనాయుడు ఆరోపించారు. ఎన్నికల్లో గెలిచే ధైర్యం లేక వాసుదేవ నాయుడు ఇలా అడ్డదారులు తొక్కారన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో గెలిచే సత్తా వాసుదేవ నాయుడు కు లేదన్నారు. బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి ఆశీస్సులతో గురవయ్య నాయుడు అండతో ప్రజల చేత ఏన్నుకోబడి యం.పి.పి రోశమ్మ,మాజీ వైస్ ఎంపిపి చంద్రారెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ భాస్కర్ నాయుడు, నేను వచ్చిన వాళ్ళం మరి నీవు బియ్యపు మధుసూదనరెడ్డి కాళ్లు పట్టుకుని స్థానిక ఎన్నికల్లో వాసుదేవ నాయుడు సతీమణి ఉన్నం. నిర్మలమ్మను ఎంపీపీ చేసుకు న్నారన్నారు. ఎన్నికల్లో ఏ పార్టీ గెలిస్తే అటువైపు వెళ్లడం వాసుదేవ నాయుడుకు అలవాటు అన్నారు. తాటిపర్తి చెంచురెడ్డి, సత్రవాడ ముని రామయ్య, ఎస్సీవీనాయుడు ఇలా నేతలు మార్చి ప్రస్తుతం ఆయన బియ్యపు మధుసూదనరెడ్డి వద్ద ఉన్నారన్నారు.తమ కుటుంబం ఆది నుంచి ఎన్ని కష్టాలు ఎదురైనా తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని ఉన్నామని



గాలి మురళీనాయుడు చెప్పారు.తరచూ పార్టీలు మార్చే వాసుదేవ నాయుడు తమపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో తాము ఎలాంటి పనులు చేయకుండా రూ.34 లక్షలు బిల్లులు చేసుకున్నామని వాసుదేవనాయుడు ఆరోపిం చడం బాధాకరమన్నారు.తాము ఇలా చేసి ఉంటే ఆధారాలతో నిరూపిం చాలని గాలి. మురళీనాయుడు సవాల్ విసిరారు.ఇతరులు దయా దాక్షిణ్యాలపై ఆధారపడి రాజకీయం చేసే వాసుదేవనాయుడు తమపై ఆరోపణలు చేయడం ఏమిటని గాలి మురళీనాయుడు ఎద్దేవా చేశారు. రాబోయే కాలంలో మండల ప్రజలే వాసుదేవనాయుడుకు తగిన గుణ పాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు మాజీ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ నాయుడు, చంద్రారెడ్డి, మంగారెడ్డి, బొల్లినేని జగన్నాథం నాయుడు, కాసరం రమేష్, వజ్రం కిషోర్, వేంక టేశ్వర చౌదరి, జాహిర్ బాషా, మునిరాజా యాదవ్, నెమళ్లూరు బుజ్జి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్ట్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్

తిరుమల,ఆగస్ట్ 13, మనం న్యూస్: తిరుమల శ్రీవారిని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఆదివారం కుటుం బ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌కు రంగనా యకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. తరువాత చైర్మన్ ఆయనకు తీర్థప్రసాదాలు, శ్రీవారి ఫొటో, నమామి గోవిందం కిట్, అగర్బత్తీలు, డ్రై ఫ్లవర్ టెక్నాలజీతో తయారు చేసిన స్వామివారి ఫొటోను అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఏపీ హైకోర్టు సీజే ఇద్దరూ కలిసి శ్రీ బేడీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో పూజలు చేశారు.తిరుచానూరు : సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ తిరుచా నూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. వీరికి టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఎపి హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కు



అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికా రు.అమ్మవారి దర్శనం తరువాత టీటీడీ ఈఓ, ఆలయ అధికారులు ఆశీర్వాద మండపంలో వీరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కరోనాలో మృతి చెందిన వాలంటరీ కుటుంబానికి ఆర్థిక సహాయం

రామకుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : రామకుప్పం మేజర్ పంచాయితీలో పనిచేసిన అనూషా మృతికి ప్రభుత్వం చే విడుదలైన 50 వెలు చెక్కుని ఆదివారం జిల్లా ఎమ్మెల్సీ భరత్ భాధిత కుటుంబానికి అందించారు ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కె. ఆర్. జె భరత్ మాట్లాడతూ సి. ఎం వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్ల వ్యవస్థకి అండగా ఉంటూ కరోనా సమయంలో రామకుప్పంలో వాలంటీర్గా పని చేసిన అనూషా మృతి చేందడంతో ఆకుటుంభానికి ప్రభుత్వంచే విడుదల చేయించిన 50 వేలు చెక్కుని అందించామన్నారు ఈ కార్యక్రమంలో మండల వై. సి. పి అధ్యక్షుడు బాబురెడ్డి ఎం. పి. పి సుబ్రహ్మణ్యం కో కన్వీనర్ చంద్రారెడ్డి మాజీ ఏ. ఎం. సి ఛైర్మెన్ లలితామురుగేష్ సర్పంచ్ మురళి బోరు చంగారెడ్డి యస్వంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్య వ్యవసాయం ఉపాధి సాగునీరుపై ప్రసంగం

బంగారుపాళ్యం, ఆగస్టు 13, మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లోని ఏటీఎం సెంటర్ నందు బంగారుపాళ్యం మండల పరిధిలోని గుంతూరు గ్రామానికి చెందిన ఎం వి విజయ భాస్కర్ లెక్చరర్ అధ్యాపకులు ద్రావిడ యూనివర్సిటీ కుప్పం వారిచే ఆగస్టు 15 న మంగళవారం విద్య, వ్యవసాయం,ఉపాధి, సాగునీరుపై డాక్టర్ అంబేద్కర్ ఆశ సాధన తో భాగంగా ప్రజల కు సమస్యలపై ప్రసంగిస్తారు ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ నేటి సమాజంలో ప్రజలచే ఎన్నుకోబడ్డ నాయకులు విద్యార్థులకు ఉద్యోగాలలో అవకాశాలు కల్పించాలని రైతులకు హంద్రీ నీవానది ద్వారా సాగునీరు అందించాలని జిల్లాలో ఏనుగుల ద్వారా పంటలు నష్టపోతున్న రైతులను ప్రజా నాయకులు ఆదుకుని పంటలు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జలయజ్ఞం ద్వారా రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలని పై సమస్యలపై ఆగస్టు 15 వ తేదీ మంగళవారం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ఏటీఎం సెంటర్ నందు తన ప్రసంగాన్ని వినిపిస్తారని ఈ ప్రసంగానికి మండలంలో గల నిరుద్యోగ యువత ప్రజా నాయకులు మండల ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఎక్స్ లెక్చరర్ విజయభాస్కర్ కోరారు

## ఘనంగా సన్మానసభ కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సంక్షేమ విభాగ కన్వీనర్ గా నియమితులైన డిఎస్ త్రిలోక్ ని కుప్పం రూరల్ మండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కొత్త ఇండ్లుగ్రామంలో భారీ సన్మాన సభ ను ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరి యు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు

## కొండపై ప్రమాద శాత్తు లోయలో పడ్డ కారు



కుప్పం, ఆగస్టు 13, మనం న్యూస్ : కుప్పం సమీపంలోని కొండపై ప్రమాదవశాత్తు లోయాలోపడ్డ కారుకర్ణాటక రాష్ట్రం నుండి 5 మంది భక్తులు ఆదివారం ఉదయం మళ్ళప్ప కొండపై వెలసిన మల్లేశ్వర స్వామి దర్శానానికి వచ్చారు. ఇదే సమ యంలో ప్రమాదవశాత్తు వారు ప్రయాణిస్తున్న కారు లోయ లోపడింది. అయితే ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. లోయా లోపడి ఒక పల్టీ కొట్టినా గాయాలు కాకపోవడంతో ఆ శివయ్యే మమ్మల్ని కాపాడాడంటూ భక్తులు ఆవేదన వ్యక్తంచేశారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో రాయలసీమ స్త్రీ శిశు

## సంక్షేమ శాఖ రీజినల్ చైర్మన్ శైలజ చరణ్ రెడ్డి



కాణిపాకం, ఆగస్టు 13, మనం న్యూస్:శ్రీ స్వామివారి దర్శిం చుకున్న రాయలసీమ స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ చైర్మన్ శైలజ చరణ్ రెడ్డి గారు, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించు కున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, ఉన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రోహిత్ శర్మ

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు. వెస్టిండీస్ టూర్లో తన బాధ్యతలు ముగించుకున్న రోహిత్ శర్మ.. ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు. కెరీర్ తొలినాళ్ల నుంచి తరచూ తిరుమలను దర్శించుకునే అలవాటు ఉన్న హిట్మ్యాన్ శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాడు. కరీబియన్లతో టీ20 సిరీస్ నుంచి రోహిత్ తో పాటు సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాకు విశ్రాంతినివ్వడంతో.. ప్రస్తుతం వీరంతా కుటుంబంతో సరదాగా గడుపుతున్నారు. త్వరలో ఆసియాకప్తో ఆటు వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రోహిత్ తిరుమలను సందర్శించుకోవడం విశేషం.

హిట్మ్యాన్ రాకతో తిరుమల వీధుల్లో అభిమానులు గుమిగూడారు. రోహిత్తో సెల్ఫీలు దిగేందుకు ఫ్యాన్స్ ఎగబడటంతో వారిని నియంత్రించేందుకు సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్గా మారగా.. అభిమానులు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. మెగాటోర్నీ ఆరంభానికి ముందు శ్రీవారిని దర్శించుకోవడంతో.. ఇక వరల్డ్కప్లో ప్రత్యర్థులకు మోతే అని అభిప్రాయపడుతున్నారు.

కాగా.. 2019 వన్డే ప్రపంచకప్ ప్రారంభానికి ముందు కూడా రోహిత్ శర్మ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నాడు. ఏడుకొండల వాడి ఆశిస్సులు పొందిన రోహిత్.. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఆ మెగాటోర్నీలో రికార్డు స్థాయిలో పరుగుల వరద పారించాడు. ఏకంగా ఐదు శతకాలు బాది అందరికంటే అగ్రస్థానంలో నిలిచాడు. ఈ సారి కూడా సేమ్ సీన్ రిపీట్ కావాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.





# వర్షంతో మ్యాచ్కు అంతరాయం.. భారత్ స్కోర్ ఎంతంటే..?

సిరీస్ డిసైడర్ అయిన ఐదో టీ20కి వరుణుడు అంతరాయం కలిగించాడు. 15.5 ఓవర్ల సమయంలో చినుకులు మొదలయ్యాయి. వర్షం పడే సమయానికి 4 వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(53 నాటౌట్), కెప్టెన్ హార్దిక్ పాండ్యా(8 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఈ ఫార్మాట్లో సూర్యకు ఇది 15వ హాఫ్ సెంచరీ కావడం విశేషం. టాస్ గెలిచిన భారత్కు శుభారంభం దక్కలేదు. కీలక మ్యాచ్లో ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(5), శుభ్మన్ గిల్(9) విఫలమయ్యారు. వీళ్లిద్దరిని అకీల్ హొసేన్ పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత వచ్చిన తిలక్ వర్మ(27) ధాటిగా ఆడాడు. కానీ, రోస్టన్ చేజ్ అద్భుత క్యాచ్తో వెనుదిరిగాడు. సంజూ శాంసన్ (13 ) మరోసారి తక్కువకే ఔటయ్యాడు.

# లంక ప్రీమియర్ లీగ్లో మరోసారి పాము కలకలం..

## కొద్దిలో బతికిపోయిన బౌలర్

లంక ప్రీమియర్ లీగ్లో ఓ ప్రత్యేక అతిథి పదే పదే దర్శనమిస్తూ ప్లేయర్లను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇటీవల ప్రారంభమైన ఈ లీగ్లో ఇప్పటి వరకు 17 మ్యాచ్లు జరగగా.. వాటిలో మూడు సార్లు ప్రత్యేక అతిథి దర్శనమిచ్చింది. అతిథితో ఇబ్బంది ఏంటీ అనుకుంటున్నారా? ఆ గెస్ట్ మరెవరో కాదు.. నాగుపాము! లీగ్ ఆరంభమైన రెండో మ్యాచ్లోనే స్టేడియంలో పాము దర్శనమివ్వగా మ్యాచ్కు కాసేపు అంతరాయం వాటిల్లింది. ఆ తర్వాత మరో మ్యాచ్లోనూ దాదాపు ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. అయితే బౌండ్రీ సమీపంలో కెమరామెన్ కూర్చునే చోట పాము దర్శనమిచ్చింది. ఇక ముచ్చటగా మూడో సారి మైదానంలోకి వచ్చేసిన పాము లంక పేసర్ ఇసూరు ఉడానా బౌలింగ్ చేస్తున్న సమయంలో అతడికి చాలా సమీపం నుంచి వెళ్లింది.



దీంతో ఉలిక్కిపడ్డ ఉడానా అక్కడి నుంచి పక్కకు తప్పుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో హల్చల్ చేస్తున్నాయి. దీంతో అభిమానులు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. 'ఇది బంగ్లాదేశ్ అనుకుంటున్నావా.. నాగిని డ్యాన్స్ చేసేందుకు పదే పదే వస్తున్నావు' అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా, సఅది కూడా క్రికెట్ లవర్ అయి ఉంటుందని మరొకరు వ్యాఖ్యానించారు.

# ప్రాణమైన ఆటను వదిలేసి..

## విధి పరీక్షలో నెగ్గిన అసలైన ఆల్రౌండర్



ఒక్కొక్కరిలో ఒక్కో ప్రతిభ దాగుంటుంది. కానీ కొంతమంది అపార ప్రతిభావంతులు ఉంటారు. రెండో కోవకు చెందినవాడే హర్వీందర్ సింగ్ సంధు. క్రికెటర్గా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టిన సంధు ఆ తర్వాత పరిస్థితుల కారణంగా క్యాబ్ డ్రైవర్గా, సింగర్గా, యాక్టర్గా వివిధ రంగాల్లో రాణించాడు. ఒకప్పుడు భారత అండర్-19 జట్టులో సభ్యుడైన హర్వీందర్.. శిఖర్ ధవన్, చతేశ్వర్ పుజారా, ఇషాంత్ శర్మ లాంటి టీమ్ఇండియా క్రికెటర్లతో కలిసి ఆడాడు. ఫాస్ట్బౌలర్ అయిన హర్వీందర్, ధవన్తో రూమ్మేట్గా కొనసాగాడు.

సాఫీగా సాగుతున్న హర్వీందర్సింగ్ కెరీర్లో అనుకోని అవాంతరం ఏర్పడింది. 2006లో రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడుతున్న సమయంలో సంధు మోచేతి గాయానికి గురయ్యాడు. సొంత రాష్ట్రం పంజాబ్ తరపున ప్రాతినిధ్యం వహించిన హర్వీందర్ గాయం కారణంగా జట్టుకు దూరం కావాల్సి వచ్చింది. దీంతో జాతీయ జట్టుకు ఆడాలన్న కల నెరవేరకుండానే హర్వీందర్ అర్ధాంతరంగా కెరీర్ ముగించాల్సి వచ్చింది.

మెరుగైన చికిత్స కోసం ఆస్ట్రేలియాకు వెళ్లినా సంధు ఆరోగ్యం చాన్నాళ్ల వరకు కుదుటపడలేదు. అక్కడ దవాఖాన బిల్లు చెల్లించడం కోసం సంధు క్యాబ్ డ్రైవర్గా మారాడు. క్యాబ్లో ఒంటరిగా వెళ్లేటప్పుడు పాటలు పాడడం అతడికి అలవాటుగా మారింది. ఇలా ఓవైపు క్యాబ్ నడుపుతూనే సంధు తన చదువు కొనసాగించాడు.

2007 నుంచి క్రికెట్కు పూర్తిగా దూరమైన హర్వీందర్ పూర్తిస్థాయి సింగర్గా మారిపోయాడు. ఇందుకోసం ఏడాదిన్నర పాటు కష్టపడ్డాడు. 2011లో 'దిస్ ఈజ్ హర్దీ సంధు' పేరిట ఆల్బమ్ను విడుదల చేశాడు. సోచ్(2013), జోకర్(2014)తో పాపులర్గా మారిపోయాడు. పటియాలకు చెందిన సంధు 2014లో 'యారాన్ ద క్యాచప్' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చాడు.

83 సినిమాలో మదన్ లాల్గా నటించిన సంధు

1983 క్రికెట్ ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు నేపథ్యంగా వచ్చిన '83' సినిమాలో హర్వీందర్ ఫాస్ట్ బౌలర్ మదన్ లాల్గా నటించి మెప్పించాడు. ఇలా క్రికెటర్గా కెరీర్ మొదలుపెట్టి సంధు సింగర్గా, డ్రైవర్గా, యాక్టర్గా మారిన వైనం ఎందరికో స్ఫూర్తిదాయకం.

# పెళ్లి పీటలెక్కనున్న విశ్వక్సేన్


To all my fans and well-wishers,
The love and support you've shown me over the years have been heartwarming and I'm forever grateful.

Now,I am delighted to share that m all set to enter a new phase in my life.

I'm starting a family!

Details soon...
Thank you for your love, always!

Your Lovingly,
Vishwak Sen



ఫలక్నుమా దాస్ సినిమాతో హీరోగా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు యువ నటుడు విశ్వక్సేన్. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ తన మార్కు మిస్సవకుండా చూసుకుంటున్నాడు. ఈ ఏడాది ధమ్ కీ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విశ్వక్సేన్ బ్యాచ్లర్ లైఫ్కు గుడ్ బై చెప్పబోతున్నాడన్న వార్త ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్గా మారింది. విశ్వక్సేన్ ఇన్స్టాగ్రామ్లో షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్గా మారింది.

సంవత్సరాల కాలంగా నాపై కురిపిస్తున్న ప్రేమ, మద్దతు అందిస్తున్న నా అభిమానులందరికి, శ్రేయోభిలాషులకు నేను ఎప్పటికీ కృతజ్ఞుడిని. నా జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నా. ఫ్యామిలీ ప్రయాణాన్ని మొదలుపెడుతున్నా. ఆగస్టు 15న వివరాలు తెలియజేస్తానని పోస్ట్లో రాసుకొచ్చాడు విశ్వక్సేన్. దీంతో విశ్వక్సేన్ పెండ్లి పీటలెక్కడం దాదాపు ఫైనల్ అయిపోయిందని క్లారిటీ ఇచ్చేసినట్టేనని తెలిసిపోతుంది. అయితే కొత్త ఫ్యామిలీ అంటే సినిమా గురించే అయి ఉంటుందని ఓ నెటిజన్ కామెంట్ పెట్టగా.. కొంపదీసి నివేదా పేతురాజ్ ను మా వదిన చేయట్లేదు కదా.. అన్నా అంటూ మరో యూజర్ కామెంట్ పెట్టాడు.మరి ఆగస్టు 15న వివరాలు తెలియజేస్తానని చెప్పిన విశ్వక్ సేన్.. నెటిజన్లు అనుకుంటున్నట్టుగా కొత్త సినిమా కోసమే ఇలా క్యూరియాసిటీ పెంచేందుకు ప్రయత్నిస్తున్నాడా..? లేదంటే నిజంగానే పెళ్లి చేసుకోబోతున్నాడా..? అనేది మరో రెండు రోజులు ఆగితే క్లారిటీ రానుంది.బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు మాస్ కా దాస్ విశ్వక్సేన్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి విశ్వక్ సేన్ 10 . విశ్వక్సేన్ మరోవైపు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11 వ సినిమా కూడా చేస్తున్నాడు. దీంతోపాటు అడ్వెంచరస్ ఫాంటసీ ఫిల్మ్ గామి కూడా పూర్తి చేశాడు.

మనం సినిమా

manamcinema

# హెబ్బా పటేల్ సన్డే మూడ్..



కుమారి 21ఎఫ్ ఫేంతో ఎంట్రీ ఇచ్చి కుర్రకారు తనకు ఫిదా అయ్యేలా చేసుకుంది హెబ్బా పటేల్ . ఈ ముంబై భామ గ్లామరస్ పాత్రలు చేస్తూనే.. మరోవైపు పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్లో అందరినీ మెప్పించేందుకు తెగ ప్రయత్నాలు చేస్తోంది. హెబ్బా పటేల్ఓదెల రైల్వే స్టేషన్లో తన యాక్టింగ్తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. సోషల్ మీడియాలో చురుకుగా కనిపించే ఈ భామ అప్పుడప్పుడు హాట్ హాట్ స్టిల్స్లో దర్శనమిస్తుంటుంది. తాజాగా హెబ్బా పటేల్ సన్డే మూడ్ అంటూ బ్లాక్ డ్రెస్లో దిగిన ఫొటోలను షేర్ చేయగా.. నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. హెబ్బాపటేల్ ప్రస్తుతం సతీశ్ పరంవేద డైరెక్షన్లో థ్రిల్లింగ్ లవ్ స్టోరీతో తెరకెక్కుతున్న సందేహం లో నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రాన్ని విష్ణు వర్షిని క్రియేషన్స్ బ్యాన్ప తెరకెక్కిస్తున్నారు. హెబ్బా పటేల్ మరోవైపు తెలిసినవాళ్లు, వల్లన్, ఆద్య సినిమాల్లో నటిస్తోంది. ఈ మూడు సినిమాలకు సంబంధించిన కొత్త అప్డేట్స్ రావాల్సి ఉంది. ఈ ఏడాది ఓయ్ ఫేం ఆనంద్ రంగా దర్శకత్వంలో క్రైం, కోర్టు రూం డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన వెబ్ సిరీస్ వ్యవస్థ మెరిసింది. ఈ సిరీస్కు మంచి స్పందన వచ్చింది.

# రామ్, సంజూ భాయ్తో పూరీ జగన్నాథ్



లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫుల్ ఎనర్జీతో ఎలాగైనా మళ్లీ ఫాంలోకి రావాలని చూస్తున్నాడు టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్. ఈ స్టార్ డైరెక్టర్ ప్రస్తుతం ఎనర్జిటిక్ హీరో రామ్తో డబుల్ ఇస్మార్ట్తో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ గురించి ఏదో ఒక ఫొటో రిలీజ్ చేస్తూ అప్డేట్ ఇస్తుంది పూరీ అండ్ ఛార్మీ టీం. తాజాగా బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్, రామ్, ఇతర టీం మెంబర్స్తో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ.. సరదా సాయంత్రం అని క్యాప్షన్ పెట్టాడు రామ్.

మున్నా భాయ్తో పూరీ, రామ్, ఛార్మీ ఫన్ టైం స్టిల్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ షురూ అయినట్టు తెలియజేస్తూ.. రామ్పై ఉస్తాద్ స్టైల్లో వ్యాన్లో వచ్చే సీన్ స్టిల్ షేర్ చేయగా నెట్టింట హల్చల్ చేస్తోంది. ఆ తర్వాత ఛార్మీ కౌర్ హీరో రామ్తో దిగిన సెల్ఫీని షేర్ చేసుకుంటూ.. మొదటి యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్ పూర్తయింది. ఇప్పుడిక మరో క్రేజీ షూట్ కోసం ఇండియా దాటే సమయం వచ్చేసింది.. అని ట్వీట్ చేసింది. ఈ లెక్కన పూరీ టీం ప్రస్తుతం విదేశాల్లో ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు నెటిజన్లు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.